ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
26-3-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 54 పేజీలు: 16 వెల: 6.50

ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం
5లో

ఢిల్లీ కాంగ్రెస్ ఆఫీసు ఖాళీ చేయాలని ఆదేశాలు

# 28న ప్రత్యేక అసెంబ్లీ




## రాజధాని అమరావతికి చట్టబద్ధత కోసం తీర్మానం

## పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లోనే ఆమోదించే అవకాశం

**విజయవాడ,మార్చి 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతికి చట్టబద్ధతతో చట్టభద్రత కలిగించే దిశలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించేందుకు ఈనెల 28న రాష్ట్ర అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అమరావతిని ఏపీ రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయనుంది. శనివారం ఇందుకోసం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ రోజున అసెంబ్లీలో ఈ విషయంపై చర్చించి తీర్మానం చేయనున్నారు. అనంతరం ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపించనున్నారు. తదుపరి కేంద్ర కేబినెట్ ముందుకు ఈ అంశం వెళ్లే అవకాశం ఉంది. కేంద్ర మంత్రిమండలి ఆమోదం పొందిన తరువాత, ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీ రాష్ట్ర విభజన చట్టంలోని 5(2)కి సవరణ చేసేందుకు కేంద్రం కొద్దిరోజుల కిందటే చర్యలు ప్రారంభించింది. దీనికి ఇప్పటికే న్యాయశాఖ ఆమోదముద్ర లభించింది. రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తర్వాత కేంద్ర మంత్రివర్గం ఆమోదించనుంది. ఆ తర్వాత పార్లమెంటులో ప్రవేశపెట్ట నున్నారు. అక్కడ ఆమోదం తర్వాత ఆంధ్రప్రదేశ్ నూతన >>2

# పర్యాటకాంధ్రగా అభివృద్ధి

## 2029 నాటికి రాష్ట్రంలో 50వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యం

## క్రియేటివ్ ఎకానమీ సృష్టికి చర్యలు

## బారువ నుంచి నెల్లూరు దాకా బీచ్‌ల అభివృద్ధి

## పర్యాటకశాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**విజయవాడ,మార్చి 25, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ పర్యాటక ఆకర్షణీయ ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల ఫుట్ ఫాల్‌కు అనుగుణంగా ఏపీలో హోటల్ గదులు, హోం స్టేలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి పర్యాటక శాఖకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని సీఎం సూచనలు జారీ చేశారు. అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోం స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. హోంస్టేలను అందుబాటు లోకి తీసుకువచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని వివరించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ సహా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలియజేసిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా ఏర్పాటు అయ్యేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలు, నగరాల్లో జాతీయ, అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు వచ్చేలా చూడాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి కూడా రాజమహేంద్రవరం సహా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోం స్టేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హోం స్టేల నిర్వహణకు సంబంధించి రేటింగ్ కూడా పెట్టాలని దిశానిర్దేశం చేశారు. అరకు, చింతపల్లి, ముంచింగిపుట్టు, గాంధీవనం, మారేడుమిల్లి తదితర ప్రాంతాలతో పాటు కనీసం 10 15ప్రాంతాల్లో కారావాన్ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. కారావాన్లను పార్కింగ్ చేసుకుని కుటుంబంతో సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా ఆయా పార్కుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్స్ పీరియన్స్ కేంద్రాల వద్ద కూడా ఈ తరహా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తిరుపతి, విశాఖలలో అమ్యూజ్ మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచనలు జారీ చేశారు. అటవీ, దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజానికి ప్రోత్సాహం ఇచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం పేర్కొన్నారు. ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధికి చేపట్టిన ప్రాజెక్టులను 2026 మే నాటికి సిద్ధం చేయాలని అన్నారు. దీనికి సంబంధించి మరో రూ.663కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యా టకశాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన >>2



# ఇరాన్‌తో సంధికి 15 సూత్రాలు!

## యుద్ధం ముగింపు కోసం ఇరుపక్షాల షరతుల జాబితాలు

## దాడులు ఆపబోమన్న ఇజ్రాయెల్

## హార్ముజ్‌పై పెత్తనం తమకే ఉండాలన్న ఇరాన్

**టెహ్రాన్, వాషింగ్టన్, మార్చి 25:** ఇరాన్‌తో నెల రోజులుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా కీలక ముందడుగు వేసింది. యుద్ధాన్ని నిలిపివేసి, అణు కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు 15 సూత్రాలతో కూడిన ఒక విస్తృత ప్రణాళికను ఇరాన్‌కు పంపింది. మరోవైపు, ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్ సిద్ధంగా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ప్రతిపాదనలను పాకిస్థాన్, టర్కీ, ఈజిప్ట్ వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌కు చేరవేశారు. ఈ ప్రణాళిక ప్రకారం ఇరాన్ తన మూడు ప్రధాన అణు కేంద్రాలైన నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలను పూర్తిగా మూసివేయాలి. యురేనియం శుద్ధిని నిలిపివేసి, ఇప్పటివరకు శుద్ధి చేసిన అణు ఇంధనాన్ని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థకు అప్పగించాలి. బాలిస్టిక్ క్షిపణి తయారీ కార్యక్రమాన్ని కూడా నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేసింది. కాల్పుల విరమణ చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ అత్యంత కఠినమైన షరతులను అమెరికా ముందు ఉంచింది. గల్ఫ్‌లోని అమెరికా సైనిక స్థావరాలన్నింటినీ పూర్తిగా మూసివేస్తేనే చర్చలకు సిద్ధమని స్పష్టం చేసింది. నౌక రవాణా మార్గమైన హార్ముజ్ జలసంధిపై పూర్తి హక్కు కలిగి ఉండాలి. అలాగే, యుద్ధం వల్ల తమకు కలిగిన నష్టానికి పరిహారాన్ని కూడా ఇరాన్ కోరింది. దీంతోపాటు లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆపాలని కూడా ఇజ్రాయెల్ డిమాండ్ చేసింది. హార్ముజ్ జలసంధి నుంచి రవాణా చేసే నౌకలపై పన్ను వసూలు చేస్తారు. ఇరాన్‌లో ఇటీవల బలపడిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఈ చర్చల వైఖరిని నిర్దేశిస్తున్నట్లు ఈ నివేదిక పేర్కొంది. ఇరాన్ కేవలం సైనిక స్థావరాల మూసివేతతోనే సరిపెట్టలేదు. తమపై అమెరికా, ఇజ్రాయెల్ చేసిన దాడుల వల్ల జరిగిన నష్టానికి పూర్తి పరిహారం చెల్లించాలని కూడా డిమాండ్ చేస్తోంది. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు తెరవెనుక జరుగుతున్న చర్చల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బృందం కంటే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో చర్చలు జరపడానికే ఇరాన్ ఎక్కువ ఆసక్తి చూపుతోంది. ట్రంప్ ప్రధాన సలహాదారులు, అల్లుడు అయిన జేర్డ్ కుష్నర్‌తో పాటు స్టీవ్ విట్‌కాఫ్‌లను పక్కనపెట్టి వాన్స్‌తో సంప్రదింపులకు టెహ్రాన్ మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. కుష్నర్‌కు ఇజ్రాయెల్‌తో సన్నిహిత సంబంధాలున్నందున న్యాయం జరగదని ఇరాన్‌భావిస్తోంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నడుమ ఇరాన్, అమెరికాకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్‌ఇజ్రాయెల్ ఘర్షణలో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని ఇరాన్ సైనిక >>2



# అక్రమ ఇసుకపై కఠిన చర్యలు

## -సుప్రీం కోర్టు

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక అక్రమ తవ్వకాలపై ఏపీ హైకోర్టు ముందు పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణను వేగంగా పూర్తిచేసేందుకు రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ దిశగా తీసుకున్న చర్యలను తెలుపుతూ తదుపరి విచారణ లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులిచ్చింది. గతంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాల విషయంలో ఎన్జీటీ విధించిన రూ.18కోట్ల జరిమానాను సవాలు చూస్తూ జైప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ దాఖలు చేసిన అప్పీళ్లపై విచారణ సందర్భంగా దర్మాసనం ఈ మేరకు పేర్కొంది. ఇసుక అక్రమ తవ్వకందారులపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలంటూ గత విచారణ సందర్భంగా >>2




బుధవారం విశాఖలో గవర్నర్ నజీర్‌కు పుష్ప గుచ్ఛం అందజేస్తున్న ఆంధ్రవిశ్వవిద్యాలయం విసి రాజశేఖర్

# వందేళ్ల వైభవం

## అసాధారణ ప్రగతికి నిదర్శనం

## ఆంధ్ర విశ్వవిద్యాలయం: గవర్నర్ నజీర్

## పలువురు ప్రముఖులకు డాక్టరేట్ ప్రదానం

**విశాఖపట్నం, మార్చి 25 ప్రభాతవార్త:** వందేళ్ల వైభవానికి,నిరుపమాన ప్రగతికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రత్యేక నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కొనియాడారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కన్వెన్షన్ సెంటర్లో బుధవారం నిర్వహించిన 91వ, 92వ స్నాతకోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విశ్వవిద్యాలయ వందేళ్ల ప్రస్థానాన్ని ప్రశంసిస్తూ ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. శతాబ్ద కాలంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా, పరిశోధన, ఆవిష్కరణ రంగాల్లో సాధించిన ప్రగతి దేశానికి గర్వ కారణమని పేర్కొన్నారు. >>2



ఉగ్రలింకులు

# ఓ మహిళ సహా ఇద్దరు అరెస్ట్

## అదుపులో మరో తొమ్మిది మంది

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఉగ్ర లింక్ కేసులో మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసారు టెర్రర్ లింక్ కేసులో హైదరాబాద్‌కు చెందిన సైదా బేగం, బెంగళూరుకు చెందిన అబ్దుల్ సలాంను అరెస్టు చేసిన పోలీసులు. హైదరాబాద్ చంచల్‌గూడలోని సయీదా బేగం నివాసంలో ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం సయీదా బేగంకు పోలీసులు 41ఏ నోటీసులు ఇచ్చి, అదుపులోకి తీసుకున్నారు. సయీదా బేగంను విజయవాడకు తరలించారు. టెర్రర్ లింక్ కేసులో హైదరాబాద్ మహిళను విజయవాడ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ పోలీసులకు సమాచారమిచ్చి నిందితురాలిని విజయవాడకు తీసుకువచ్చారు. రహస్య ప్రాంతంలో ఆమెను ప్రశ్నిస్తున్నారు. విచారణ పూర్తయ్యాక సయిదాను విజయవాడ కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది. మహారాష్ట్రంలోని షోలాపూర్‌కు చెందిన సయిదా బేగం చాలా ఏళ్లుగా హైదరాబాద్‌లో ఉంటోంది. గతంలో అనుమానంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ అధికారులు ఓసారి ఆమెను విచారణ చేశారు. అయినా ఏమాత్రం భయం లేకుండా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ >>2



వడగాల్పుల సన్నద్ధతపై సమీక్షిస్తున్న జి.జయలక్ష్మి

# వచ్చే మూడు నెలలు వడగాడ్పులే..

## మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు: ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** రానున్నమూడు నెలలు అధిక ఉష్ణోగ్రత, వడగాల్పుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వడగాల్పుల నుండి ఉపశమనం పొందేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.జయలక్ష్మి సూచించారు. రోజు రోజుకూ పెరు గుతున్న ఉష్ణోగ్రతలు, రానున్న రోజుల్లో సంభవించే వడగాల్పుల సన్నద్ధతపై ఆర్టీజిఎస్ నుండి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా స్పెషల్ సిఎస్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో 40 నుండి 42 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకూ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నందున ఎండ తీవ్రత, వడగాల్పుల నుండి కాపాడుకునేందుకు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేలా ప్రజల్లో తగిన అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సహా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఉపాధి కూలీలు ఉదయం 11 లోపు పనిముగించాలని, పనిచేసే చోట్ల తాగునీరు, మజ్జిగ, టెంట్లు,ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. అదే విధంగా ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షలు జరుగున్నందున ఆయా పరీక్షా కేంద్రాల వద్ద తగిన మంచినీరు,ఇతర సౌకర్యాలను కల్పించాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని ట్రాన్సుకోఅధికారులను జయలక్ష్మి ఆదేశించారు. ఆర్ డబ్ల్యూఎస్, మున్సిపల్ అడ్మి నిస్ట్రేషన్, జలవనరుల శాఖ సమన్వయంతో ఎక్కడా మంచినీటి సమస్య >>2

# చంద్రబాబువి క్రెడిట్ చోరీ రాజకీయాలు

## మాజీ సీఎం జగన్



**విజయవాడ,మార్చి 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు బిల్డప్, క్రెడిట్ చోరీ రాజకీయాలు చేస్తున్నారని వైసిపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు, రెండేళ్ళ కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేద న్నారు. తమ పార్టీ చేపట్టిన అభివృద్దిని తాను చేసినట్లు ప్రచారం చేసుకోవడం తప్ప అన్నారు. వైసీపీ అధినేత జగన్ ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గపార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై, ముఖ్యంగా సీఎం చంద్రబాబుపై ఆయన నిప్పులు చెరిగారు. పాలనలో అంతా తనదే అన్నట్టుగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, ప్రతి చిన్న విషయంలో క్రెడిట్ చోరీచేస్తున్నారని మండిపడ్డారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ మన హయాంలోనే రాష్ట్రానికి వచ్చిందని, కానీ ఇప్పుడు తనవల్లే వచ్చినట్టుగా చంద్రబాబు బిల్డప్ ఇస్తున్నారని జగన్ ఎద్దేవా చేశారు. 2022లో దావోస్ పర్యటనలో ఆదిత్య మిట్టల్‌తో చర్చలు జరిపినట్టు పేర్కొన్నారు. అప్పుడే స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై సూత్రప్రాయ అంగీకారం వచ్చిందన్నారు. అప్పుడే గ్రీన్‌కోలో రూ.4800 కోట్ల మిట్టల్ పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఎస్సార్ కొనుగోలు, విస్తరణ అప్పుడే జరిగిందన్నారు. ఆ తర్వాతే స్టీల్ >>2

# ఆలయాల పవిత్రతను రక్షిస్తాం

## రామతీర్థం గిరి ప్రదక్షిణ రహదారిని వర్చువల్‌గా ప్రారంభించిన డిసిఎం పవన్

## రూ.40 కోట్లతో 22 ప్రధాన ఆలయాల అభివృద్ధి



**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), మార్చి 25 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆలయాల పవిత్రతను సంరక్షించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రామతీర్థం నీలాచలం చుట్టూ గిరిప్రదక్షిణ కోసం రూ.3.40కోట్ల ఉపాధిహామీ నిధులతో కొత్తగా నిర్మించిన గిరి ప్రదక్షిణ బిటి రహదారిని పవన్ కల్యాణ్ బుధవారం అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో చాలా ఆలయాల పునర్జీవనానికి కృషి చేస్తున్నామని చెప్పారు. పంచాయితీరాజ్, సాస్కి నిధులు సుమారు రూ.40కోట్లతో 22 ప్రధాన ఆలయాల వద్ద అభివృద్ధి పనులను మంజూరు చేశామన్నారు. రామతీర్థం గిరి ప్రదర్శనకు వచ్చే భక్తుల ఇబ్బందులు తొలగించడానికి రూ.3.40 కోట్లతో ఈ రహదారిని మంజూరు చేశామని తెలిపారు. ఈ రూపంలో రామునికి సేవ చేసుకొనే భాగ్యం కలిగిందని పేర్కొన్నారు. మన సంస్కృతిని పరిరక్షించేందుకు, సంప్రదాయాలను కాపాడేం దుకు, ఆలయాల పవిత్రతను రక్షించేందుకు కృషి చేయడం జరుగుతోందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వర్చువల్‌గా పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఇటీవల కాలంలో గుడికి వెళ్లే భక్తుల సంఖ్య పెరుగుతోందని, దానికి తగ్గట్టుగా సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ధర్మాన్ని రక్షిస్తే, అదే తమను రక్షిస్తుందని తాము నమ్ముతున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రాంనారాయణరెడ్డి మాట్లాడుతూ, సంక్షేమం, అభివృద్ధితోపాటు, ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌గా రూపొందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో, ఇప్పటికే శ్రీకాళహస్తి ఆలయం వద్ద గిరిప్రదర్శన కోసం రహదారిని నిర్మించడం జరిగిందని, ఇప్పుడు రామతీర్థం వద్ద ప్రారంభించామని, కోటప్పకొండ వద్ద రహదారి నిర్మాణం త్వరలో పూర్తి కానుందని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర వ్యాప్తంగా పలుప్రతిపాదనలు వచ్చాయని, దీనిపై త్వరలో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వ హించి, నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ధూపదీప నైవేద్య పథకం, >>2





ధూళిపాళ్ల నరేంద్ర కుమార్తె వివాహానికి హాజరైన తెలుగు సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి. చిత్రంలో మంత్రి లోకేష్, పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్ర

# నరేంద్ర కుమార్తె వివాహానికి హాజరైన తెలుగు సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి

**విజయవాడ,మార్చి 25,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ సీనియర్ నాయకులు, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. గుంటూరులోని శ్రీ కన్వెన్షన్‌లో జరిగిన వివాహా కార్యక్రమానికి హాజరై వధూవరులు నాగసాయి వైదీప్తి, కెవిన్ రామ్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త జంటను ముఖ్యమంత్రి ఆశీర్వదించారు. కాగా ఏపీ ఐటీ, విద్యాశాఖమంత్రి నారా లోకేశ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ వేడుకలో ఇరు రాష్ట్రాల నేతలు పక్కపక్కనే కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుటుంబసభ్యులతో కలిసి వివాహానికి హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి నారా లోకేశ్ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు నేతలు కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. పుష్పగుచ్ఛం అందించి, వైవాహిక జీవితం ఆనందంగాసాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు టీడీపీకి చెం దిన ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంప తులకు శుభాకాంక్షలు తెలిపారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

# ఇండియన్ కలినీర ఇనిస్టిట్యూట్‌తో ఏపి పర్యాటకశాఖ ఎంఒయు

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను కలినరీ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏపీ పర్యాటక శాఖ తిరుపతిలోని ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్‌తో అవగాహనా ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ కీలకమైన ఎంఓయూ కుదిరింది. ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు-ఏపీ పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్‌లు సీఎం సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. తెలుగు రుచులను, వంటకాలను ప్రపంచానికి పరిచయం చేయటంతో పాటు ప్రాంతీయ ఆహార సంస్కృతిని చాటి చెప్పేలా ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ సహకారం అందించనుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ను కలినరీ టూరిజానికి ఓ కీలకమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు వీలుగా ఈ ఎంఓయూ తోడ్పడనుంది. ప్రత్యేకించి కలినరీ విభాగంలో నైపుణ్యాభివృద్ధి కల్పన, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ఏపీ టూరిజం అథారిటీ నిర్వహించే ఫుడ్ ఫెస్టివల్స్, టూరిజం ఈవెంట్లను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తెలుగు వంటకాల రుచులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలియజేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో పర్యాటక శాఖమంత్రి కందులదుర్గేష్, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, ఏపీ హోటల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యాటకాంధ్రగా అభివృద్ధి

>> కార్యాచరణ చేపట్టాలన్నారు. గోదావరి పుష్కరఘాట్‌ను ఆగస్టు నాటికి, హావ్ లాక్ బ్రిడ్జి పైకి పర్యాటకులను అనుమతించేలా ఈ ఏడాది డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.

**పర్యాటక ప్రోత్సాహానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ:** రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఓ బోర్డు లేదా కమిటీ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. పర్యాటకశాఖ, అటవీ, దేవాదాయ, పోలీసు, మెరైన్ ఇలా వేర్వేరు శాఖల సమన్వయం కోసం సీఎస్ అధ్యక్షతన దీనిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హౌస్ బూట్లు, హెలీ టూరిజంతో పాటు ఉడాన్ పథకం కింద సీ ప్లేన్‌లను కూడా ప్రోత్సహించాలని అన్నారు. విశాఖ, విజయవాడ, శ్రీశైలం, గండికోట, కంభం చెరువు లాంటి చోట్ల వాటర్ ఏరో డ్రోమ్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని సూచించారు. సముద్ర విహారాన్ని ప్రోత్సహించేలా విశాఖ, నెల్లూరులోని కృష్ణపట్నం పోర్టుల నుంచి క్రూజ్ నౌకలను కూడా నిర్వహించేలా చూడాలన్నారు. తెలంగాణా లాంటి ల్యాండ్ లాక్డ్ రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు దీనికి పెద్ద ఎత్తున ఆకర్షితులు అవుతారన్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే టెంట్ సిటీలను కేటగిరీలుగా విభజించి ప్రోత్సహిస్తే అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు. కనీసం వెయ్యి టెంట్ సిటీలను గోదావరి పుష్కరాల నాటికి అందుబాటులోకి తేవాలని సీఎం సూచనలు జారీ చేశారు. క్రియేటివ్ ఎకనామినీ ప్రోత్సహించేందుకు కంటెంట్ క్రియేషన్ పెద్ద ఎత్తున జరగాలన్నారు. క్రియేటివ్ ఎకానమీని సృష్టించేలా అమరావతి క్రియేటివ్ సిటీగా ఎదగాలన్నారు. బాలివుడ్ స్టార్ సంజయ్ దత్ కూడా క్రియేటివ్ ఎకనామీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఐకానిక్ డెస్టినేషన్ స్కీమ్ కింద విశాఖ, తిరుపతి నగరాలను అభివృద్ధి చేయాలని.. ప్రతీ ఐకానిక్ డెస్టినేషన్ కు రూ.500 కోట్ల వరకూ వెచ్చించేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

గత ఏడాదిలో పర్యాటక ప్రాంతాలకు 30.92 కోట్ల మంది పర్యాటకుల ఫుట్ ఫాల్ నమోదైందని ఈ ఏడాదిలో 9 నెలల కాలానికి గానూ 21 శాతం మేర వృద్ధి కనిపించిందని ఇది మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన ఆలయాలను అనుసంధానించి టెంపుల్ టూరిజం కూడా ఇంటిగ్రేట్ చేయాలని సీఎం సూచించారు.

సూర్యలంక బీచ్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ప్లాన్ చేపట్టాలన్నారు. వీటితో పాటు తిరుపతిలో ఉన్న చెరువులు, అమరావతి ప్రాంతంలోని కాలువలు, విశాఖ సహా వేర్వేరు ప్రాంతాలను సుందరీకరణ చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు.

# పవిత్రతను రక్షిస్తాం

>> కామన్ గుడ్ ఫండ్, శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆలయాల అభివృద్ధికి, నిర్మాణానికి కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఢిల్లీ నుంచి వర్చువల్ గా మాట్లాడుతూ, ప్రతీ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5వేల ఆలయాల్లో భజన మండళ్ల నిర్మాణానికి దేవాదాయశాఖ ద్వారా నిధులు మంజూరయ్యాయని చెప్పారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని, దైవభక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

**ఆలయాల అభివృద్ధి లక్ష్యం:** నెల్లిమర్ల ఎంఎల్‌ఏ లోకం నాగమాధవి మాట్లాడుతూ, సనాతన ధర్మాన్ని పరిరక్షిందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. రామతీర్థం అభివృద్ధికి మొదటి దశలో రూ.3.7 కోట్లతో చేపట్టిన ప్రతిపాదనలకు ఆమోదం లభించిందని తెలిపారు. కోనాడ వేణుగోపాల స్వామి ఆలయ పునరుద్దరణకు రూ.కోటి,25 లక్షలతో ప్రతిపాదించామన్నారు. ఆలయాల అభి వృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రులకు, ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. విజయనగరం ఎంఎల్‌ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రామతీర్థంలో జరిగిన దుర్ఘటనలను గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధికి విశేషంగా కృషి చేయడం జరుగుతోందని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. జిల్లా కలెక్టర్ రాంసుందరరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్‌వర్మ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు లోకం ప్రసాద్, కూటమి పార్టీల నాయకులు చనమల్లు వెంకటరమణ, పతివాడ రాజేష్, కంది చంద్రశేఖర రావు, బంటుపల్లి వాసుదేవరావు,కరుమజ్జి గోవిందరావు, కాకర్లపూడి శ్రీనివాసరాజు, బాసి దుర్గ, ఎం ఎం నాయుడు, పతివాడ గోవిందరావు,జన ప్రసాద్, నల్లి శేఖర్, తుమ్మ వెంకటరమణ, ఎల్లంకి శ్రీహరి, నవుగట్ల పైడిరాజు, రామతీర్థం సేవా పరిషత్ వ్యవస్థాపకుడు జ్యోతి ప్రసాద్, దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు, జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, డ్వామా పిడి శారదాదేవి, ఆర్‌డిఓ వెంటేశ్వర్రావు, దేవస్థానం అర్చకులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుకపై కఠిన చర్యలు

>> సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు అఫిడవిట్ దాఖలుచేసిన రాష్ట్రప్రభుత్వం అందులో తాజా పరిస్థితులను వివరించింది. 2018లో రాష్ట్రప్రభుత్వం జీఎస్ఆర్ స్టోన్‌క్రషర్స్‌కు డిమాండ్ నోటీసు జారీచేసింది. దాని సవాలు చేస్తూ సదరు సంస్థ హైకోర్టును ఆశ్రయించగా, ఆ నోటీసును కొట్టేస్తూ ఏకసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చింది. దానిపై రాష్ట్రప్రభుత్వం డివిజన్ బెంచ్ ముందు సవాలు చేయగా ఆ ధర్మాసనం విచారణ పూర్తిచేసిన 2025 జనవరి 1న తీర్పు వాయిదా వేసింది. ఇప్పటికీ అది పెండింగ్‌లోనే ఉంది. ఈ మధ్యలో ఏకసభ్య ధర్మాసనం తీర్పు నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం జారీచేసిన డిమాండ్ నోటీసులను సవాలు చేస్తూ జైప్రకాష్ పవన్ వెంచర్స్ లిమిటెడ్ 51, ప్రతిమ ఇన్‌ఫ్రా19, జీసీకేసీ 7 కలిపి మొత్తం 77 రిట్ పిటిషన్లను ఏపీహైకోర్టు ముందు దాఖలు చేశాయి. ఇందులో రాష్ట్రప్రభుత్వం జారీచేసిన డిమాండ్ నోటీసులు మొత్తంవిలువ రూ.1900కోట్లు, వాటిపై విచారించిన ఏకసభ్య ధర్మాసనం ఆ డిమాండ్ నోటీసులపై స్టే ఇస్తూ పోతోంది. అస లైన కేసు డివిజన్ బెంచ్ ముందు పెండింగ్‌లో ఉందన్న కారణంతో ఏకసభ్య ధర్మాసనం తన ముందున్న 77 పిటిషన్లపై విచారణను వాయిదా వేస్తోంది. అని రాష్ట్రప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. అందుకు జస్టిస్ సంజయ్ కరోల్ స్పందిస్తూ ఆ కేసుల పరిష్కారానికి మీ పరిధిలో వీలైన చర్యలన్నీ తీసుకోవాలని సూచించారు. ఎన్జీటీ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున హైకోర్టు తనముందున్న కేసులపై త్వరగా విచారణ ముగించాల్సిందిగా కోరాలని నిర్దేశించారు. తదుపరి విచారణను ఏప్రిల్ 15కివాయిదా వేశారు.

# వచ్చే మూడు నెలలు వడగాడ్పులే..

>> తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ఎండల వల్ల పశువులకు ముప్పు కలగకుండా గ్రామాల్లోని నీటి తొట్టెలను ట్యాంకర్లతో నిరంతరం నింపాలని, పశు గ్రాసం విషయంలో రైతులకు తగిన సూచనలు ఇవ్వాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. వైద్య, ఆరోగ్య, విద్య, పంచాయితీరాజ్. గ్రామీణాభివృద్ధి,రక్షిత మంచినీటి సరఫరా, కార్మిక, వ్యవసాయ, విద్యుత్, స్వర్ణ గ్రామవార్డు సచివాలయాల, నీటిపారుదల, ఫిషరీస్ తదితర విభాగాలు యాక్షన్ ప్లాన్ ప్రకారం అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను తీసుకుని ప్రజలను పూర్తి అప్రమత్తం చేయాలని ఆదేశించారు.వడగాల్పుల కార్యాచరణ ప్రణాళికను(హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్26) ప్రకారం తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర విపత్తుల సంస్థ, ఆర్టిజిఎస్, వివిధ శాఖలను సమన్వయం చేసుకోవడానికి స్టేట్, జిల్లా, డివిజన్ స్థాయిలో నోడల అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. ఎండతీవ్రత జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిద ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ఏపి ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యేది ముందుగానే ప్రజలకు సంక్షిప్త సందేశాలు జారీ చేయడం ద్వారా అప్రమత్తం చేయాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులను స్పెషల్ సిఎస్ ఆదేశించారు. ప్రజలు ఎండ తీవ్రత సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని స్టేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 నెంబర్లు సంప్రదించాలన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సంపత్ కుమార్, ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ వెంకట దీపక్, వివిధ శాఖల ఉన్నతాధికారులు అధికారులు

# వందేళ్ల వైభవం

>> 'ఒక విద్యాసంస్థగా ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం, నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన జ్ఞానపీఠంగా అవతరించడం విశేషం" అని ఉద్ఘాటించారు. గత వందేళ్లలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వేలాది మంది విద్యార్థులను సమాజానికి అందించి, వారు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించడం ఈ సంస్థ గొప్పతనానికి నిదర్శనమన్నారు. విజ్ఞానం, విలువలు, సేవా దృక్పథం కలిగిన పౌరులను తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషించిందన్నారు. విశ్వవిద్యాలయం స్థాపనలో ప్రముఖులైన సర్ సి.ఆర్. రెడ్డి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ వి.ఎస్. కృష్ణ వంటి మహనీయుల దూరదృష్టి, సేవలను ఈ సందర్భంగా గవర్నర్ స్మరించుకున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్, గణాంక శాస్త్రవేత్త సి.ఆర్. రావు వంటి గొప్ప వ్యక్తులు ఈ విశ్వవిద్యాలయానికి చెందినవారిగా నిలవడం గర్వకారణమని అన్నారు. ప్రస్తుతం ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాక్ ఏ++ హోదాతో పాటు ఐఎస్వో గుర్తింపుతో విద్యా ప్రమాణాలను నిలబెట్టుకుంటూ, పరిశోధన, స్టార్టప్‌లు, పేటెంట్ నమోదు, క్రీడలు, సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉందని గవర్నర్ గుర్తు చేశారు.డిగ్రీ సాధన ముగింపు కాదు.. కొత్త ప్రయాణానికి ఆరంభంవిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డిగ్రీ సాధన ఒక ముగింపు కాదు, కొత్త ప్రయాణానికి ఆరంభమని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, కష్టపడే తత్వం, నైతిక విలువలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని సూచించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో రాజకీయాలకు దూరంగా ఉండి విద్య, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. చివరిగా, పట్టాలు, పతకాలు అందుకున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారు సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.పూర్ణచంద్రరావు సగ్గుర్తి, తల్లావజ్జల పతంజలి శాస్త్రిలకు డాక్టరేట్ అవార్డుల ప్రదానంకార్యక్రమంలో భాగంగా ఏయూ పూర్వ విద్యార్థి, బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు సగ్గుర్తికి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత తల్లావజ్జల పతంజలి శాస్త్రిలకు గవర్నర్ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. వీరితో పాటు జియో, సివిల్ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ప్రొ. పి. జగదీశ్వరరావు, ప్రొ. సి.ఎన్.వి. సత్యనారాయణ రెడ్డిలకు బెస్ట్ రీసెర్చ్ అవార్డులు అందజేశారు. ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ విభాగం నుంచి ఎనిమిది మంది, ఫ్యాకల్టీ ఆఫ్ లా నుంచి ఇద్దరు, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్, ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ సైన్స్ నుంచి ఏడుగురు మొత్తం 17 మంది రీసెర్చ్ మెడల్స్ అందుకున్నారు. ఇదే క్రమంలో 13 మంది రీసెర్చ్ ప్రైజ్‌లు, ఏడుగురు ఎం.ఫిల్ డిగ్రీలను, 441 మంది పీహెచ్డీ డిగ్రీలను తీసుకున్నారు. యూజీ పీజీ మెడల్స్ 174, యూజీ పీజీ ప్రైజులు 437, మెత్తం యూజీ పీజీ ప్రైజులు, మెడల్స్ 148 మంది అతిథుల చేతుల మీదుగా స్వీకరించారు.ప్రపంచ ఆర్థిక రంగంలో భారత్‌కు అపార అవకాశాలు: డాక్టర్ పూర్ణ చంద్రరావు సగ్గుర్తిప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ వేగంగా ఎదుగుతూ కీలక స్థానాన్ని సంపాదించుకుంటోందని, రాబోయే సంవత్సరాల్లో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించే అవకాశాలు ఉన్నాయని బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ ఛైర్మన్, ఆంధ్ర విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి డాక్టర్ పూర్ణ చంద్రరావు సగ్గుర్తి పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత గ్లోబల్ ఆర్థిక పరిస్థితుల్లో భారత్ 7.5 శాతం వృద్ధి రేటుతో ముందుకు సాగుతూ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భారత యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రగామి సంస్థగా నిలుస్తోందని, ఆస్తుల పరంగా అమెరికాలో రెండో స్థానంలో ఉండటంతో పాటు మార్కెట్ విలువ పరంగా కూడా ప్రముఖ స్థానాన్ని సంపాదించిందన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ) సాధనలో గర్వించదగ్గ స్థాయికి చేరుకోవాలని, విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలు ఎల్లప్పుడూ ఉన్నత శిఖరాల్లో నిలవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకుల పతి జి.పి. రాజశేఖర్ ఆకాంక్షించారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# 28న ప్రత్యేక అసెంబ్లీ

>> రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ రాజపత్రం విడుదల చేస్తారు. విభజన తర్వాత ఏపీ రాజధానిగా అమరావతిని తెలుగుదేశం ప్రభుత్వం ఎంపిక చేసింది. 29 గ్రామాల రైతులు ముందుకొచ్చి 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. సింగపూర్ ప్రభుత్వ సహకారంతో మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అక్కడ అసెంబ్లీ, సచివాలయ భవనాలు నిర్మించి పాలన ప్రారంభించారు. పెద్దఎత్తున రహదారులు, భవనాల నిర్మాణం మొదలైంది. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడంతో అమరావతి పనులు నిలిచిపోయాయి. నాటి సీఎం జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో అమరావతికి మళ్లీ వెలుగు లొచ్చాయి. రూ.వేల కోట్లతో పనులు ప్రారంభించారు. అమరావతికి భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురుకాకుండా విభజన చట్టంలో సవరణ చేసేలా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేస్తూ పార్లమెంటు ద్వారా విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్నికోరారు. ఆ దిశగా ప్రస్తుతం అడుగులు పడుతున్నాయి. పార్ట్2 కింద 5(1) నిర్ణయించిన తేదీ నుంచి పదేళ్లకు మించకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణరాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది.పార్ట్2 కింద 5(2)కింద సబ్ సెక్షన్ 5(1)లో పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది.ఈ క్రమంలో అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టంలో సవరణ చేస్తారు.దీనికిఅనుసరణ పార్లమెంట్‌లోను సవరణ బిల్లు ఆమోదానికి ప్రవేశపెడతారు. ఆమోదం అనంతరంపార్ట్ 25(2) సబ్‌సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది అనేచోట'అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌కి నూతనరాజధాని ఏర్పాటైందని' పేర్కొంటారు.

# క్రెడిట్ చోరీ రాజకీయాలు

>> ప్లాంట్ ఏర్పాటుకు మూడు ప్రదేశాలు చూపించామని, ఎన్నికలకు ముందే నక్కపల్లిని ఎంపిక చేశామన్నారు.గూగుల్ విషయం లోనూ ఇదే జరిగిందని, మాటలు కోటలు దాటుతున్నా చేతల్లో ఏమీ లేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో పార్టీని సరికొత్తగా తీర్చిదిద్దుతామని, 'జగన్ 2.0'లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. నేతలెవరూ చంద్రబాబును చూసి భయపడాల్సిన అవసరంలేదని, ఆ రోజులు పోయాయని ధైర్యం చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజన జరగబోతుండటం పార్టీకి మంచి పరిణామమని జగన్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని, గతంలో తాము పదవులు, కాంట్రాక్టుల్లో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పుడు చట్టసభల్లో కూడా మన మహిళలకు మరిన్ని అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా, మట్టి, లాటరైట్ దేనిని వదిలిపెట్టడంలేదని, అంతా దోపిడీ అని టార్గెట్ చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అన్నారు. పిల్లలు చదువులకు దూరమవుతున్నారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం నాశనంఅయ్యాయని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి ఓటమి తప్పదని జగన్ వెల్లడించారు. గట్టిగా పనిచేసే వారికి, పటిమఉన్న వారికి ప్రోత్సాహం లభిస్తుందన్నారు.

# 15 సూత్రాలు!

>> దళాల ముఖ్య ప్రతినిధి ఆరోపించారు. ఓటమిని ఒకదౌత్యపరమైన ముందడుగ్గా చిత్రీకరించే ప్రయత్నాలను మానుకోవాలని ట్రంప్ కు హితవు పలికారు. ఇరాన్‌కూడా కొంత సడలింపుధోరణిలోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఐదేళ్లపాటు బాలిస్టిక్ మిస్సైళ్ల తయారీని నిలిపివేస్తామ, యురేనియం నిల్వల్ని కూడా తగ్గించుకునేందుకు అంగీకరించిందన్న వార్తలు వెలువడ్డాయి. ఇరాన్‌లోని అణ్వాయుధాలు, యురేనియంపై అంతర్జాతీయ సంస్థల తనిఖీకి కూడా అంగీకరించింది. ఇరాన్ సమీపంలోని దేశాల్లో ఉండే హెజ్బొల్లా, హమాస్, ఇరాకి మిలీషియాస్ వంటి తీవ్రవాద సంస్థలకు నిధులు అందించడం నిలిపివేస్తామనికూడా ఇరాన్ అంగీకరించినట్లు అమెరికాచెపుతోంది. ఈ అంశాలన్నింటిపై అధికారిక ప్రకటన రాలేదు.

## కర్నూలులో ఘోర ప్రమాదం

# ముగ్గురు మృతి, పలువురికి గాయాలు




**కర్నూలు అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త:** కర్నూలు పట్టణంలో చెన్నమ్మ సర్కిల్ సమీపంలో, ఎన్ హెచ్. 44 హైవే పై హంద్రీ బ్రిడ్జి వద్ద 24 రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారు. మొదట 112 కాల్ ద్వారా అందిన సమాచారం మేరకు కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నైట్ ఇన్‌చార్జ్ హెడ్ కానిస్టేబుల్ (1032) మరియు పోలీస్ కానిస్టేబుల్ (3073) సంఘటనా స్థలానికి చేరుకున్నారు .ప్రమాద 24వ తేదీ రాత్రి సుమారు 11:59 గంటల సమయంలో, హైదరాబాదు నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న జాతీయ రహదారి44 పై, చెన్నమ్మ సర్కిల్ దాటి హంద్రీ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వాహనం ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి కుమ్మరి శేఖర్ 28 సంవత్సరాలు అక్కడికక్కడే తలకు తీవ్ర గాయాలతో మృతి చెందాడు. తండ్రి మద్దిలేటి, బ్రాహ్మణదొడ్డి గ్రామం, సి. బెలగల్ మండలం, కర్నూలు ప్రస్తుతం శివప్ప నగర్ నివసిస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసులు ప్రమాద స్థలంలో ఆధారాలు సేకరిస్తూ, ఫోటోలు తీస్తుండగా, అకస్మాత్తుగా అదే దారిలో అతి వేగంగా వచ్చిన ఒక లారీ కే.ఏ. 16 5882 లారీ డ్రైవర్ అతివేగంగా వాహనాన్ని నడిపి అక్కడ ఉన్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రఫీక్‌ను, ఇతర వ్యక్తులను, అలాగే అక్కడ నిలిపిన 7 ద్విచక్ర వాహనాలను ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ కొంత దూరం వరకు వాహనాలను ఈడ్చుకెళ్లింది. ఈ రెండో ప్రమాదంలో షరీఫ్ నగర్ కు చెందిన బండారు కన్న 22, అలాగే చెరుకుల పాడుకు చెందిన మరో వ్యక్తి చాకలి అజిత్ కుమార్ 19 బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మరణించారు. ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రఫీక్ తో పాటు మరి కొంతమంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే కర్నూలు ట్రాఫిక్ సీఐ సంఘటనా స్థలానికి చేరుకుని, దెబ్బతిన్న 7 ద్విచక్ర వాహనాలు మరియు ప్రమాదానికి కారణమైన లారీని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం కర్నూలు నగరంలో తీవ్ర కలకలం రేపింది. అతివేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా జరిగిన ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఓ మహిళ సహా ఇద్దరు అరెస్ట్

>> యువకుల్ని టెర్రరిజం వైపు మళ్లిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. విజయవాడలోని వించిపేటలో రెండు రోజుల క్రితం అరెస్టయిన ముగ్గురు యువకులకు ఉగ్రవాద భావజాలం ఎక్కించడంలో సయిదా కీలకపాత్ర పోషించినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు.

సుమారు ఏడాదిగా వారితో ఆన్‌లైన్‌లో కమ్యూనికేట్ అవుతున్నట్లు తేల్చారు. సయిదా బేగం వెనుక ఓ విదేశీ హ్యాండ్లర్ ఉన్నట్లు పోలీసు విచారణలో తేలింది.

వీళ్లతో పాటు మొత్తం 12 మంది సభ్యుల గ్యాంగ్ ఆన్‌లైన్‌లో టచ్‌లో ఉన్నట్లు పోలీసులు అంచనాకు వచ్చారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి, 5 ప్రాంతాలకు పంపించారు. ఇప్పటికే ఈ కేసులో విజయవాడ ఉగ్ర లింకు కేసులో నిందితులు మహ్మద్ రెహ్మతుల్లా, మీర్జా సోహెల్, మహ్మద్ దానిష్‌లను విజయవాడ సీఎంఎం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఏప్రిల్ 6 వరకూ జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

దీంతో వారిని విజయవాడ కేంద్ర కారాగారానికి తరలించారు. విచారణ సందర్భంగా న్యాయవాదిని నియమించుకున్నారా? అని నిందితులను న్యాయమూర్తి ప్రశ్నించగా, తాము నియమించుకోలేమని తెలిపారు. ఈ విషయాన్ని రాత పూర్వకంగా కోర్టుకు ఇవ్వాలని న్యాయస్థానం పేర్కొంది. నిందితులకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు ఇవ్వడంతో వారిని రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి తరలించారు.

## వారం - వర్జ్యం

26-02-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, ఉత్తరాభాద్ర కార్తె
అష్టమి ఉ.11.51
ఆరుద్ర సా.4.21
వర్జ్యం : రా.3.54-తె.5.26
దు.ఉ.10.11-ఉ.11.00
2)మ.3.04-మ.3.53
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** వ్యాపార వృత్తి వ్యవహారములు క్షణము తీరిక లేకుండా చేస్తాయి. మిత్రుల కలయిక వలన ఆనందం కలుగుతుంది.

**వృషభం:** ప్రతి విషయమునకూ మీమీద ఆధారపడే స్వజనుల వలన స్వతంత్ర నిర్ణయములు చేయలేరు. వస్త్రలాభం.

**మిథునం:** ఆర్థిక విషయముల ఒత్తిడిని తగ్గించే విషయములలో ఇంటిలో వారి సలహాలు లభిస్తాయి. వాహనసౌఖ్యం.

**కర్కాటకం:** సెల్ఫ్ డ్రైవింగ్ పట్ల అప్రమత్తత అవసరం. గృహావసర ఖర్చులు మితిమీరి ఉంటాయి.

**సింహం:** ఆస్తి వివాదాలు పరిష్కారదిశగా ఉన్నట్లు అనిపిస్తాయి. వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** కళలు, వైద్య రంగాలలోని వారికి అనుకూలం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ధనలాభం.

**తుల:** అనుకున్న కార్యక్రమాలను నెరవేర్చగలుగుతారు. కుటుంబసభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**వృశ్చికం:** మీ శత్రు వర్గం మీపై చేస్తున్న దుష్ప్రచారం కొంత అశాంతికి గురిచేస్తుంది. ప్రయాణాలు.

**ధనుస్సు:** వత్తిడి పని భారంగా వలన శారీరకంగా, మానసికంగా అలసటకు గురి అవుతారు.

**మకరం:** కొంత ఆలస్యమైనా దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. ఆస్తి వివాదాలు పరిష్కారదిశలో ఉంటాయి.

**కుంభం:** మిమ్మలను దెబ్బతీయాలని మీ శత్రువర్గం చేసే ప్రయత్నాలు ప్రారంభం లోనే విఫలం అవుతాయి.

**మీనం:** భూములకు సంబంధించి, స్థిరాస్తులకు సంబంధించి కొన్ని నిర్ణయాలు అమలు చేస్తారు.వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

26-3pg7exHMNWJQE.qxd:26-3pg7exHMNWJQE.qxd 1/1/02 6:41 AM Page 1





# చౌకైన ఇంధన సరఫరాకై సహజ వాయువు విస్తరణ

- సమర్థవంతంగా అమలుచేసేందుకు అన్ని ఆయిల్ కంపెనీలు సహకరించాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో సహజ వాయువు పిఎన్‌జి/ సిఎన్‌జి వినియోగాన్ని వేగవంతంగా విస్తరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర విధానాలతో ముందుకు సాగుతోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ తెలిపారు. ఈ విస్తరణ కార్యక్రమం సకాలంలో సమర్థవంతంగా అమలు కావాలంటే అన్ని ఆయిల్ కంపెనీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పూర్తి సహకారం అందించాలన్నారు. సూక్ష్మ ప్రణాళికలు, సమన్వయ చర్యలు మరియు పారదర్శక విధానాల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు శుభ్రమైన, సురక్షితమైన, చౌకైన ఇంధనాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాన్ని గ్యాస్ అధారిత వ్యవస్థగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన అధ్యక్షతన స్టేట్ లెవల్ యుటిలిటీస్ కోఆర్డినేషన్ కమిటీ తొలి సమావేశం జరిగింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ఇంధన సరఫరా వ్యవస్థలో ఏర్పడుతున్న అంతరాయాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో నగర ఇంధన పంపిణీ వ్యవస్థపై ప్రభావాన్ని ఈ సమావేశంలో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సహజ వాయువు వినియోగాన్ని వేగవంతంగా విస్తరించేందుకు ఏపి సిజిడి రైట్ వే రూల్స్, 2026ను 23 మార్చి 2026 న రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చి అనుమతుల ప్రక్రియను పూర్తిగా సరళీకృతం చేసిందన్నారు. సింగిల్ విండో ఆన్‌లైన్ వ్యవస్థ, నిర్దిష్ట కాలపరిమితులు 24 గంటల్లో డీమ్డ్ అనుమతులు, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో సమన్వయ కమిటీలు వంటి చర్యలు ద్వారా గ్యాస్ మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయడం జరిగిందన్నారు.

# రాష్ట్రం కోసం విజన్‌తో పనిచేస్తున్న సిఎం చంద్రబాబు

- ఇచ్చిన మాటపై నిలడతారు
- యువతకు లక్ష్యం ఉండాలి
- దేశం, రాష్ట్రం కోసం ఆలోచించాలి: నారా భువనేశ్వరి

కుప్పం, మార్చి 25 ప్రభాతవార్త: రాష్ట్రం కోసం ఓ విజన్‌తో పనిచేస్తున్న వ్యక్తి సిఎం చంద్రబాబు అని సిఎం సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజి ంగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా బుధవారం కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో జరిగిన ఉద్యోగ మేళాను ప్రారంభించారు. అనంతరం గుడుపల్లె మండలం పెద్ద కోటమాకులపల్లి గ్రామంలో పర్యటించారు. ఈసందర్భ ంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ప్రజల మనిషి అన్నారు. ఏనాడు ఆయన కుటుంబం కోసం ఆలోచించరని పేర్కొన్నారు. తమకు ఉన్న ఇండస్ట్రీతో తాము సంతోషంగా ఉన్నామని పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు ఓట్ల కోసం ప్రజల్ని ఫూల్ చేయరని పేర్కొన్నారు. ఆయన ఇచ్చిన మాటపై నిలబడే వ్యక్తి అన్నారు. గతంలో వైఎస్‌ఆర్ ఉన్నపుడు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చారని మనం కూడా ఆ హామీ ఇస్తే గెలుస్తామని తాను సిఎం చంద్రబాబుతో చెప్పగా ఆయన అందుకు అంగీకరించలేదని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ప్రజలను తాను ఏది చేస్తానో అదే హామీ ఇస్తానని పేర్కొన్నారని అదీ సిఎం చంద్రబాబు నాయకత్వం అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో సిఎం చంద్రబాబుపై నిందలు మోపారని కోర్టులో నిందలు రుజువుకాలేదని కేసు కొట్టేశారని అది సిఎం చంద్రబాబు వ్యక్తిత్వం అన్నారు.

**యువతకు లక్ష్యం ఉండాలి.. కష్టపడాలి:** విద్యార్థులు, యువతకు ఒక లక్ష్యం అనేది ఉండాలని నారా భువనేశ్వరి సూచించారు. కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు. అలాగే తల్లిదం డ్రులను గౌరవించడంతో పాటు వారి పక్కన నిలబడాలన్నారు. దేశం, రాష్ట్రం గురించి ఆలోచించాలని హితబోధ చేశారు. ఐఎఎస్, ఐపిఎస్, వివిధ సంస్థలకు సిఇఒ, సిఒఒల స్థాయికి యువత ఎదగాలన్నారు. తాను కూడా బిఏ చదివి గృహిణిగా ఉండే సమయంలో సిఎం చంద్రబాబు తనను హెరిటేజ్ ఇడిని చేశారన్నారు. తాను స్వతహాగా ఏం చేయాలో ఆలోచి ంచి ముందడుగు వేశానని పేర్కొన్నారు. యువత కష్టపడాలన్నారు. మనం ఏ ంటి అని ఆలోచించి నిరుత్సాహ పడకుండా వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని యువతకు సూచించారు. తాను కూడా తల్లిగా మంత్రి నారా లోకేష్‌కు మంచి చెడులు చెప్పి పెంచానని చదివించి తీర్చిదిద్దానని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉద్యోగావకాశాలు వదులుకోరాదన్నారు. జీవితం అందమైందని భవిష్యత్తు గురించి ఆలోచించాలని విద్యార్థులకు సందేశాన్నిచ్చారు. సిఎం చంద్రబాబు రాష్ట్రానికి పెట్టు బడులు తీసుకువస్తున్నారని ఇరవై లక్షల ఉద్యోగాలు సైతం కల్పిస్తారన్నారు. యువత దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. కోటమాకు లపల్లి గ్రామంలో ప్రజలనుంచి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారంకు హామీ ఇచ్చారు. కార్యక్రమం లో ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, టిడిపి జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం పాల్గొన్నారు.



కుప్పం డిగ్రీ కాలేజ్‌లో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న భువనేశ్వరి

# తిరుపతిలో వంద శాతం చెత్త నిర్వహణ

- నగర కమిషనర్ మౌర్య

తిరుపతి, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: దేశంలోనే తిరుపతికి ప్రత్యేక స్థానం ఉందని, ఇక్కడకు వస్తున్న యాత్రికులు కూడా స్వచ్ఛతలో తిరుపతిని అభినందించేలా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో సేకరించిన అన్ని రకాల చెత్త నిర్వహణ వంద శాతం పక్కాగా చేయాలని ఆదేశించారు. తూకివాకం వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రెటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ను బుధవారం కమిషనర్ పరిశీలించారు. బయో మిథనైజేషన్ ప్లాంట్ నిర్వహణను పరిశీలించి మార్కెట్, హోటల్ వ్యర్థాలు ఏ మేరకు వస్తున్నాయి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బయో మిథనైజేషన్ ప్లాంట్ కు మార్కెట్, హోటల్స్ ఎంత సేకరిస్తున్నారు తదితర వివరాలు ప్రతిరోజు రికార్డు చేయాలని అధికారులకు సూచించారు. తడి, పొడి చెత్త ప్లాంట్ల నిర్వహణ మరింత మెరుగ్గా చేయాలని అన్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను తరలించి, నిర్వహణ చేసేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అన్ని ప్లాంట్లలో వందశాతం చెత్త నిర్వహణ జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. డాగ్ షెల్టర్ ను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట ట్రైనీ కలెక్టర్ రఘువంశీ, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యామ్ సుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, డిఇ రమణ, మస్తాన్, ప్లాంట్ల నిర్వాహకులు ఉన్నారు.






# వాట్సాప్ మన మిత్ర ద్వారా ఉచితంగా సీనియర్ సిటిజన్ కార్డులు

- సైబర్ నేరాల పట్ల వృద్ధులకు అవగావాన కల్పించాలి
- మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

సచివాలయం, మార్చి 25 ప్రభాతవార్త: మన మిత్ర వాట్సాప్ ద్వారా రాష్ట్రంలోని వయో వృద్దులకు ఉచితంగా సీనియర్ సిటిజన్ కార్డులు అందిస్తున్నామని వయో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. వెలగపూడి సచివాలయంలో మంత్రి అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కౌన్సిల్ 3వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వయోవృద్దుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతపై సమావేశంలో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనమిత్ర వాట్సాప్ ద్వారా ఉచితంగా సీనియర్ సిటిజన్ కార్డులు అందజేస్తున్నాం. అర్హులైన వారందరికి ఈ కార్డులు తీసుకునేలా అవగాహన కల్పించాలి. సైబర్ నేరాల పట్ల వృద్దులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి. వృద్ధాశ్రమాల్లో లైట్ వెయిట్ వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయాలి, ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు రాయితీ, సీట్ల కేటాయింపు పటిష్టంగా అమలు చేయాలి. వృద్ధులు, దివ్యాంగుల కోసం కలెక్టర్ కార్యాలయాల్లో లిఫ్ట్ సౌకర్యంతోపాటు వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నాం, వృద్ధులు, దివ్యాంగులకు దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్దమొత్తంలో ఫించన్లు ఇస్తున్నాం. 2036నాటికి రాష్ట్రంలో ప్రతి 5మందిలో ఒకరు వృద్ధుడు ఉంటారు. దీన్ని అధిగమించేందుకే సీఎం చంద్రబాబు పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీకీ శ్రీకారం చుడుతున్నారు. వృద్ధుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. కార్యక్రమంలో ఐఏఎస్ సూర్యకుమారి, డైరెక్టర్ రవి ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అరటి రైతులను ఆదుకోవాలి

- ధరల స్థిరీకరణ నిధిని కేటాయించాలి
- పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి డిమాండ్

కడప కార్పొరేషన్, మార్చి 25 ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా లేనివిధంగా రాయలసీమలో మాత్రమే నాణ్యతతో కూడిన అరటి పండ్లు పండుతున్నాయని, కానీ ఆరుగాలం కష్టపడి పండించిన రైతన్నలకు మద్దతు ధర లభించడం లేదని, అరటి రైతులు నష్టపోతున్నారని, అందుకే అరటి రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. కడప పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బుధవారం కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి కడప కలెక్టరేట్ వరకు అరటిపండ్ల లోడ్‌తో ఉన్న వాహనాన్ని స్వయంగా నడిపారు. అరటి రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గిట్టుబాటు ధర లేక అరటి రైతులు పడుతున్న ఆవేదన ప్రపంచానికి తెలియాలని, ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎండగట్టాలని, స్వయంగా నేనే అరటి గెలలతో కూడిన రవాణా వాహనాన్ని నడుపుకుంటూ కడప జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లానని వెల్లడించారు. తక్షణం అరటి రైతులను ఆదుకోవాలని, ప్రభుత్వమే అరటిపండ్లను కొని సంక్షేమ పాఠశాలలకు మిడ్ డే మీల్స్ పథకంలో మరింత పౌష్టిక ఆహారంగా బిడ్డలకు ఇవ్వాలని, అరటి గెలలను స్టోరేజి చేసుకునే విధంగా జిల్లాలో వెంటనే శీతల గిడ్డంగులను తెరవాలని కోరారు. కోల్డ్ స్టోరేజీ విషయంలో నేను ప్రశ్నించింది ప్రభుత్వాన్ని మాత్రమే.. నా వ్యాఖ్యలను వైసిపి సైతాన్ సైన్యం వక్రీకరించిందన్నారు.

# పోలవరం ప్రాజెక్టు పెండింగ్ డిజైన్లకు అనుమతులివ్వాలి

## కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకి మంత్రి నిమ్మల వినతి

రాజమహేంద్రవరం, మార్చి 25 ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి: పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన పెండింగ్ డిజైన్లకు వెంటనే అనుమతులు వచ్చేలా సహకరించాలని కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావును రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. పోలవరం ప్రాజెక్టు పనుల పరిశీలనకు వచ్చిన కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావును మర్యాదపూర్వకంగా కలసిన మంత్రి రామానాయుడు కేంద్ర ప్రభుత్వం సహకారంతో పోలవరం ప్రాజెక్టు పనులను శరవేగంగా చేస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణంతో పాటే సమాంతరంగా నిర్వాసితుల కోసం సహాయ, పునరావాస పనులు వేగవంతం చేశామని వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన పెండింగ్ డిజైన్లకు వెంటనే అనుమతులు వచ్చేలా సహకరించాలని కోరిన మంత్రి, పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువలు 17,500 క్యూసెక్కులకు పెంచిన సామర్థ్యాల రియంబర్స్ మెంట్‌కు సహకరించాలని అన్నారు. వృధాగా సముద్రంలో కలిసిపోతున్న గోదావరి వరద జలాలు వినియోగించుకునేలా, పోలవరం- నల్లమలసాగర్ ప్రాజెక్టుకు తక్షణమే సాంకేతికఆర్థిక అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఏటా సగటున 3వేల టిఎంసి నీరు బంగాళాఖాతంలో కలిసిపోతుందని తుఫానులు, ఆటుపోట్లు వంటి సముద్రపు కోత, నదుల కోతకు గురవుతున్న ప్రాంతాలకు రక్షణకు సాయం చేయాలన్నారు. గోదావరి, కృష్ణ, పెన్నా, వంశధార, నాగావళి వంటి నదుల ఏటి గట్ల పటిష్టతకు సహకరించాలన్న మంత్రి నిమ్మల, డెల్టా డ్రైన్స్‌తో పాటు, సముద్రంలో కలిసే చోట, ముఖద్వారాల వద్ద పూడిక తీయడం, వెడల్పు చేయడానికి నిధులు సాయం అందించాలని కోరారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున ఆర్ అండ్ ఆర్, భూ సేకరణ వంటి వాటికి కర్ణాటక ముందుకు వెళ్లకుండా సహకరించాలని అన్నారు. దీనిపై ఆర్‌ఆర్‌ఆర్, పిఎంకెఎస్వై ఫ్లడ్ మానేజ్మెంట్ పనులకు సహకరిస్తామని కేంద్ర జల శక్తి కార్యదర్శి వి.ఎల్. కాంతారావు పేర్కొన్నారు.



# ఎపి లాసెట్ పరీక్షల దరఖాస్తు గడువు ఖరారు

తిరుపతి, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎపి లా సెట్, పి. జి.ఎల్ సెట్-2026 పరీక్షల దరఖాస్తుల తేదీ, పరీక్ష షిఫ్ట్‌ల సమయాలను విశ్వవిద్యాలయం ప్రకటించింది. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో తిరుపతి పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం మే 4న నిర్వహిస్తున్న ఎపి లా సెట్, ఎపి పిజి లాసెట్ ప్రవేశ పరీక్షకు ఆలస్య రుసుముతో దరఖాస్తులు చేసుకొనేందుకు వెయ్యిరూపాయలు అపరాధరుసంలో ఈనెల 28వతేదీవరకు పొడిగించారు. 2వేల రూపాయలు అపరాధరుసుంతో ఈనెల 31 వరకు, రూ.4 వేలు అపరాధంతో ఏప్రిల్ 4 వరకు, రూ.10 వేలు అపరాధురుసుంతో ఏప్రిల్ 6 వరకు గడువు పొడిగించారు. అలాగే ప్రవేశ పరీక్షను రెండు షిఫ్ట్‌లుగా నిర్వహించనున్నామని, మొదటి షిఫ్ట్‌లో 3 సంవత్సరాల ఎల్ఎల్‌డి కోర్సు కోసం, ఉదయం 09:00 నుండి 10:30 వరకు, అలాగే 5 సంవత్సరాల ఎల్ఎల్ఎం, ఎల్ఎల్‌డి కోర్సుల కోసం రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 02:00 నుండి 03:30 వరకు జరుగుతాయని కన్వీనర్ ఆచార్య సీతాకుమారి తెలిపారు. అభ్యర్థులు తమకు కేటాయించిన సమయానికి ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావలెనని సూచించారు. మరిన్ని వివరాల కోసం హెచ్‌టిటిపిఎస్:// సిఇటిఎస్. ఎపిఎస్‌హెచ్ఇ. ఎపి, జిఒవి.ఇన్ వెబ్‌సైట్ చూడవచ్చని తెలిపారు.

# ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్ఎ పునరుద్ధరణ ప్రభుత్వ ఘనతే!

## సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

మడకశిర టౌన్, మార్చి 25 ప్రభాతవార్త: ఆర్డీటికి ఎఫ్‌సిఆర్ఎ అకౌంట్‌ను కేంద్ర ప్రభుత్వం రెన్యూవల్ చేసేవిధంగా ప్రత్యేక కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మడకశిర శాసనసభ్యులు, టిటిడి పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు ఆధ్వర్యంలో బుధవారం మడకశిర పట్టణంలో భారీ కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు. "థ్యాంక్యూ సిఎం చంద్రబాబు.. థ్యాంక్యూ నారా లోకేష్" అన్న అంటూ ప్లకార్డులు చేతబట్టి మడకశిర పుర వీధుల్లో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కేవలం 20నెలల వ్యవధిలోనే ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ సమస్యను పరిష్కరించారు. దాదాపు 2022 నుండి ఈ సమస్యతో ఆర్డీటీ ఇబ్బందిపడుతుంటే జగన్మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా ఈ సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టలేదు అని అన్నారు. కానీ నేడు మా ప్రభుత్వం సమస్యను పరిష్కరించిన తర్వాత క్రెడిట్ చోరీకి పాల్పడే ప్రయత్నాలు చేయడం నిజంగా సిగ్గుచేటు. జగన్మోహన్ రెడ్డికి ఎదుటి వారి ఆస్తులను, చివరకు కుటుంబ సభ్యుల ఆస్తులను దోచుకునే అలవాటు ఒక్కటే కాదు చివరకు క్రెడిట్ కూడా దోచుకునే అలవాటు ఉంది" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లకు ఆర్డీటీ సంస్థ తరపున, ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆర్టీటీకి ఎప్పుడూ ఇదేవిధంగా అండగా ఉండాలని కోరుతున్నాము అని ఎం.ఎస్.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహరాజా, మాజీ వైస్ చైర్మన్ ప్రభావతి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్, జిల్లా అధికార ప్రతినిధి నాగేంద్ర. మాజీ సర్పంచ్ చంద్రప్ప, ఐదు మండలాల కన్వీనర్లు, ఐదు మండలాల సింగల్ విండో అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓబులేసు, నాయకులు, మహిళలు. కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# జిఆర్‌పి సిఐ భార్య ఆత్మహత్య

ధర్మవరం రూరల్, మార్చి 25 ప్రభాతవార్త: నిండునూరేళ్ల జీవితాన్ని గడపాల్సిన భార్యా భర్తలు మధ్య రగిలిన గొడవ వల్ల క్షణికావేశంలో భార్య బలన్మరణం చేసుకొని తనువు చాలించింది. దీంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ధర్మవరం రైల్వే జిఆర్‌పి సిఐగా విధులు నిర్వహిస్తున్న అశోక్ కుమార్ భార్య చాముండేశ్వరి దేవి బుధవారం ఆత్మహత్య చేసుకుంది. టూ టౌన్ సిఐ రెడ్డప్ప వెల్లడించిన వివరాలు మేరకు రైల్వే జిఆర్‌పి సిఐగా విధులు నిర్వహిస్తున్న అశోక్‌కుమార్ శివరాం నగర్‌లో నివాసం ఉంటున్నారన్నారు. విధులు ముగించుకుని ఇంటికెళ్లిన అనంతరం భార్యాభర్తల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఇద్దరూ వేర్వేరు గదుల్లోకి వెళ్లిపోయారు. తీవ్ర మనస్థాపానికి గురై చాముండేశ్వరి బెడ్ రూమ్ లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. భర్త ఉదయం లేవగానే బెడ్ రూమ్‌లోకి వెళ్లి చూడగానే భార్య ఆత్మహత్య చేసుకున్నట్లు సంఘటనను చూసిన అశోక్ కుమార్ భార్య సమీప బంధువులకు సమాచారాన్ని తెలియజేశారు. వీరికి ఇరువురు సంతానం. కాగా కుమార్తె వర్షిత అనంతపురంలో డిగ్రీ చదువుతోంది. కుమారుడు పునీత్ రామ్ పుట్టపర్తిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యాభ్యాసం చేస్తున్నారు. మృతురాలను ధర్మవరం వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అనంతరం మృతురాలు అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సిఐ రెడ్డప్ప వెల్లడించారు.

# తిరుమల సమాచారం



## కపిలతీర్థంలో కోదండరాముడి చక్రస్నానం

తిరుమల, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరగా బుధవారం ఉదయం కపిలతీర్థంలోని పుష్కరిణిలో నిర్వహించిన చక్రస్నానం ఎంతో వైభవంగా జరిగింది. ఈ పవిత్ర వేడుకను దర్శించేందుకు విశేష సంఖ్యలో భక్తులు హాజరై పుణ్యస్నానాలు ఆచరించారు. రాత్రి నిర్వహించే ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. తొలుత ఉదయం 7.30 గంటలకు లక్ష్మణ సమేత సీతారాములు పల్లకిలో కపిలతీర్థానికి వేంచేశారు. అక్కడ ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేణుగోపాలస్వామివారి ఆలయ మండపంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ లక్ష్మణులతో పాటు చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, కొబ్బరి నీళ్ల, పసుపు, చందనంతో అభిషేకాలు స్వీకరించి భక్తులకు కటాక్షం ప్రసాదించారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. అక్కడ నుండి ఉదయం 11 గంటలకు స్వామివారు ఆళ్వార్ తీర్థం నుండి పి.ఆర్. తోటకు వేంచేశారు. సాయంత్రం అక్కడి నుండి బయలుదేరి తిరిగి కోదండరామాలయానికి చేరుకున్నారు. రాత్రి 8.30 నుండి 9.30 గంటల వరకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు భక్తి వైభవంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఎద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవారి దర్శనం చాలా సంతోషంగా ఉంది



తిరుమల, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: బాలల హక్కుల పరిరక్షణ సమితి ఛైర్మన్ జిఆర్ ఆనంద్ బుధవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. బాలల హక్కుల పరిరక్షణకు కృషి జరుగుతుందన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఆనందంగా ఉందని తెలిపారు. తోమాలసేవలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆంధ్రప్రదేశ్‌కు మరింత సహకారం



### కేంద్ర మంత్రి కుమారస్వామి

తిరుమల, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి కేంద్రం పూర్తిసహకారం అందిస్తుందని కేంద్ర పరిశ్రమల శాఖమంత్రి కుమారస్వామి తెలిపారు. ఇప్పటికే విశాఖలో ఉక్కు పరిశ్రమ ఉండగా తాజాగా అనకాపల్లిలో మరో ఉక్కు పరిశ్రమకు భూమిపూజ జరిగిందన్నారు. దీనివల్ల ఎంతోమందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు కృషితో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందన్నారు. బుధవారం ఉదయం తిరుమల ఆలయం వద్దకు చేరుకున్న కుమారస్వామికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.11 లక్షలు విరాళం



తిరుమల, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా అందిస్తున్న అన్నప్రసాదాలకు దాతలు విరాళాలందిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన కుమారి మొరబోయన చరిష్మా శుబ్షిత వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు బుధవారం 11,11,111 లక్షలు విరాళంగా అందించారు. దాత తిరుమలలో టిటిడి అదనపు ఇఒ చిరూమామిళ్ళ వెంకయ్య చౌదరికి విరాళం డిడిని అందజేశారు.

## 27 నుండి కోదండరామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు



తిరుమల, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి అనుబంధంగా ఉన్న తిరుపతి కోదండ రామస్వామి ఆలయంలో రేపటి నుండి 29 వరకు శ్రీ రామనవమి ఉత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. మార్చి 27న శ్రీ రామనవమి సందర్భంగా ఉదయం మూలవర్లకు అభిషేకం, ఉదయం 8 నుండి 9 గంటలకు శ్రీ సీత లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామ చంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ రామనవమి ఆస్థానం వైభవంగా జరుగనుంది. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనంపై శ్రీరాములవారు ఆలయ మాడ వీధుల్లో విహరిస్తారు.

**28న శ్రీ సీతారాముల కల్యాణం:** ఈనెల 28వ తేదీన ఉదయం సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు అభిషేకం చేస్తారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు టిటిడి పరిపాలనా భవనం నుండి ఏనుగు మీద ముత్యాల తలంబ్రాలను ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళతారు. సాయంత్రం 6 నుండి 9 గంటల వరకు శ్రీ సీతారామ కల్యాణం వేడుకగా జరుగనుంది. 1000 రూపాయలు చెల్లించి గృహస్తులు కల్యాణంలో పాల్గొనవచ్చు. వీరికి ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు.

**29న శ్రీరామ పట్టాభిషేకం:** ఈ నెల 29న ఉదయం 8 గంటలకు తిరుపతిలోని శ్రీ నరసింహతీర్థం నుండి ఆలయ మర్యాదలతో తీర్థం తీసుకొచ్చి స్వామివారికి చతుర్దశ కలశ స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు శ్రీరామ పట్టాభిషేకం చేపడతారు. ఆ తరువాత బంగారు తిరుచ్చిపై శ్రీ సీతారామలక్ష్మణులను, ప్రత్యేక తిరుచ్చిపై శ్రీ ఆంజనేయస్వామివారిని మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు.

**30 నుండి ఏప్రిల్ 1వరకు తెప్పోత్సవాలు:** కోదండరాముని తెప్పోత్సవాలు మార్చి 30 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు ప్రతిరోజు రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు శ్రీరామచంద్ర పుష్కరిణిలో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. మొదటిరోజు ఐదుచుట్లు, రెండో రోజు ఏడు చుట్లు, చివరిరోజు తొమ్మిది చుట్లు తెప్పలపై స్వామివారు విహరిస్తారు.

26-3Pg5exT.qxd:26-3Pg5exT.qxd 1/1/02 7:30 AM Page 1



# ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం



**32 సవరణలకూ గ్రీన్‌సిగ్నల్**

**సహకార డివిడెండ్ ఆదాయంపై మూడేళ్ల పన్ను మినహాయింపు: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

**ఏప్రిల్ 1 నుంచి 'కొత్త ఐటి చట్టం 2025' అమల్లోకి**

**న్యూఢిల్లీ, మార్చి 25:** లోక్‌సభ 32 ప్రభుత్వ సవరణలతో కూడిన ఆర్థిక బిల్లు 2026ను బుధవారం ఆమోదించింది.ఆర్థిక బిల్లు 2026 ఆమోదంతో, బడ్జెట్ ఆమోద ప్రక్రియలో తన వంతు బాధ్యతను లోక్‌సభ పూర్తి చేసింది. ఇక ఇప్పుడు ఎగువ సభ అయిన రాజ్యసభ ఈ బిల్లును పరిశీలిస్తుంది. రాజ్యసభ ఈ బిల్లును ఆమోదించిన తర్వాత, 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రక్రియ పూర్తిగా ముగుస్తుంది. దేశ ఆర్థిక విధానాలు, పన్నుల రూపకల్పనలో ఈ బిల్లు ఆమోదం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్ర బడ్జెట్ 202627 ప్రకారం, మొత్తం వ్యయం రూ.53.47లక్షల కోట్లుగా అంచనా వేయబడింది. ఇది మార్చి31తో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 7.7శాతం అధికం. రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన మొత్తం మూలధన వ్యయం రూ.12.2 లక్షల కోట్లుగా ఉంది. ఈ బడ్జెట్ ద్వారా స్థూల పన్ను ఆదాయ వసూళ్లు రూ.44.04 లక్షల కోట్లు గానూ, స్థూల రుణ సేకరణ రూ.17.2 లక్షల కోట్లుగానూ ఉండవచ్చని ప్రతిపాదించారు. 2027 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్య లోటు జిడిపిలో 4.3శాతంగా ఉంటుందని అంచనా వేశారు. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న 4.4శాతం కంటే తక్కువ. చిన్న సభ్యులకు ప్రయోజనం సమకూర్చడం, సహకార రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జాతీయ సహకార సమాఖ్యల డివిడెండ్ ఆదాయంపై మూడేళ్ల పన్ను మినహాయింపును ప్రభుత్వం ప్రకటించింది. లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లు చర్చ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఈ పన్ను మినహాయింపు చిన్న సహకార సభ్యుల ఆదాయాలను పెంచడానికి,ఈ రంగంలో మరింత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి సహాయపడు తుందని వివరించారు. దేశంలో ఉద్యోగాల కల్పన, ఆర్థిక వృద్ధికి తోడ్పడటంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ ఎంఇ), రైతులతోపాటు సహకార సంఘాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సమ్మిళిత అభి వృద్ధిఎంఎస్ఎంఇలు, రైతులు, సహకార సంఘా లను బలోపేతం చేయడం అత్య వసరమ న్నారు. ఈ రంగాలు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు, ము ఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు వెన్నెముకగా నిలుస్తాయి. ఇవి వివిధ పరిశ్రమలు, ప్రాంతాలలో ఉపాధికల్పనకు సహాయపడతాయి అని పేర్కొ న్నారు. ఫైనాన్స్ బిల్లులో డేటా సెం టర్ సేవలకు సంబంధించిన ఒక కొత్త నిబం ధనను కూడా ఆర్థిక మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. సేఫ్ హార్బర్ నిబంధన ప్రకారం, సంబంధిత విదేశీ సంస్థలకు ఇటువంటి సేవలను అందించే భారతీయ నివాస కంపెనీలకు ఖర్చులపై 15శాతం మార్జిన్‌ను అనుమతిస్తారు. "దీని వల్ల భారతదేశంలోని కార్యకలాపాలు నిజమైనవిగా, లాభదాయకంగా ఉండేలా చూడటంతోపాటు, నిజమైన వ్యాపారా కార్యకలాపాలు లేని డొల్ల సంస్థల ఏర్పాటును నిరుత్సాహపరుస్తుంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్థికవ్యవహారాలపై ఉన్న ఆందోళనలను ఉద్దేశించి మాట్లాడుతూ, కొన్ని సందర్భాలలో కేంద్రం సెస్సులు, సర్‌చార్జీల ద్వారా వసూలు చేసిన దానికంటే ఎక్కువగా ఖర్చుచేసిందని, ఇది నిధులు ప్రజా సంక్షేమం వైపు మళ్లించబడుతున్నాయని సూచిస్తోందన్నారు. సాంకేతిక లోపాలపై విధించే జరిమానాలను ఇకపై స్థిరరుసుములుగా మార్చను న్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 'ఈ చర్యవ్యాపారాలకు అనిశ్చితిని తగ్గించి, నిబంధనల పాటింపును సులభతరం చేస్తుందని భావిస్తు న్నాము" అని పేర్కొన్నారు. మరో చర్యగా, విమా నాశ్రయాల్లో వివాదాలను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయాణికుల అలవెన్సులను హేతుబద్ధీకరించింది. ఈ చర్యలు కీలక రంగాలను బలోపేతం చేయ డం, వ్యాపారం చేసే సౌలభ్యాన్ని మెరుగుపరచడం, ఆర్థిక వృద్ధి సమాజంలోని విస్తృత వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా చూడటం లక్ష్యంగా పెట్టుకున్నాయని ఆర్థిక మంత్రి వివరించారు.

**ఏప్రిల్ 1 నుంచి 'కొత్త ఐటీ చట్టం 2025' అమల్లోకి**

భారత్‌లో కొత్తఆదాయపు పన్ను చట్టం-2025ను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. దశాబ్దాల నాటి 1961 చట్టం స్థానంలో ఈ కొత్త చట్టం ఏప్రిల్ 1నుంచి అమల్లోకి రానుంది. అయితే, ఈ మార్పు కారణంగా ప్రస్తుత పన్ను రిటర్నుల ఫైలింగ్‌పై చెల్లింపుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఫైలింగ్ ప్రక్రియ మొత్తం ప్రస్తుతం అమల్లో ఉన్న 1961 చట్టం ప్రకారమే కొనసాగుతుందని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కొత్త చట్టం అమలుపై నిపుణులు కీలక వివరణ ఇచ్చారు.

## ఐఆర్‌సిటిసి పోర్టల్‌లో 3కోట్లు పైగా నకిలీ ఖాతాలు తొలగింపు



**ఈ యేడాదిలో 75వేలకు పైగా ప్రత్యేక రైళ్లు నడిపాం: లోక్‌సభలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌వెల్లడి**

**న్యూఢిల్లీ, మార్చి 25:** రైలు టిక్కెట్లను విక్రయించే దళారులతో వ్యవహరించే ప్రయత్నాల్లో భాగంగా ఐఆర్‌సిటిసి పోర్టల్ నుంచి మూడు కోట్లకు పైగా నకిలీ ఖాతాలను తొలగించామని, రైళ్లలో దాదాపు 78 శాతం సీట్లు నాన్-ఏసి కేటగిరీకి చెందినవేనని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతమైన, సరసమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నొక్కిచెబుతూ, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 75,000కు పైగా ప్రత్యేక రైళ్లను నడిపినట్లు కూడా మంత్రి తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సుదూర రైళ్లలో రద్దీకి సంబంధించిన అనుబంధ ప్రశ్నలకు వైష్ణవ్ సమాధానమిచ్చారు. రైలు టిక్కెట్లను దళారులు అమ్ముతున్న సమస్యను అరికట్టడానికి చర్యలు తీసుకున్నామని, ఐఆర్‌సిటిసి పోర్టల్ నుంచి మూడు కోట్లకు పైగా నకిలీ ఖాతాలను తొలగించామని ఆయన తెలిపారు. నిజమైన ప్రయాణికులకు రైలు టిక్కెట్లు అందుతున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. రైళ్లలోని కోచ్‌లలో సుమారు 70 శాతం జనరల్, స్లీపర్ కోచ్‌లు కాగా, 78 శాతం సీట్లు నాన్‌ఏసీ కేటగిరీకి చెందినవి.రద్దీఎక్కువగా ఉండే సీజన్లలో మరిన్ని రైళ్లను నడపడం గురించి ఆయన మాట్లాడుతూ, యుపిఏ ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఎక్కువ సంఖ్యలో ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టిందని చెప్పారు. రైల్వే భద్రతపై దృష్టి పెట్టడం వల్ల తత్ఫలితంగా జరిగే ప్రమాదాలు 90 శాతం తగ్గాయని కూడా మంత్రి తెలిపారు. అంతకుముందు, ఈ నెలలో కన్ను మూసిన మాజీ సభ్యులు విష్ణు మోడీ, దత్తా మేఘేలకు కూడా సభనివాళి అర్పించింది. దివంగత ఆత్మలకు గౌరవ సూచకంగా, సభ్యులు, స్పీకర్ ఓం బిర్లా కూడా కొద్దిసేపు మౌనం పాటించారు.




## గ్యాస్ సంక్షోభంపై విపక్ష ఎంపీల నిరసన

**న్యూఢిల్లీ, మార్చి 25:** పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో పెరుగుతున్న ప్రపంచ ఆందోళనలు, ఎల్‌పిజి సరఫరా కొరతపై ప్రతిపక్ష ఎంపీలు బుధవారం పార్లమెంట్ హౌస్ ప్రాంగణంలో నిరసన చేపట్టారు. కాంగ్రెస్ అధినేత మల్లికార్జున్ ఖర్గే, ఎన్‌సిపి (ఎస్‌పి)కి చెందిన సుప్రియా సూలే, ఎస్‌పికి చెందిన ధర్మేంద్ర యాదవ్, సిపిఐ ఎంఎల్‌కు చెందిన సుదామా ప్రసాద్, డిఎంకెకు చెందిన టి.సుమతి, జెఎంఎంకు చెందిన మహువా మాజీతో సహా సీనియర్ ఎంపీలు తమ నిరసనను తెలియజేయడానికి మకర ద్వారం వద్ద ఆందోళన చేపట్టారు. "ఖాళీ సిలిండర్లు, వట్టి వాగ్దానాలు" అని రాసి ఉన్న ఒక పెద్ద బ్యానర్‌ను పట్టుకుని, తగినంత గ్యాస్ సిలిండర్‌లు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ ఎంపీలు నినాదాలు చేశారు. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఎల్‌పిజి కొరతఏర్పడిన విషయం తెలిసిందే. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలతో ఇంధన సరఫరా గతిశీలతను ప్రభావితంచేశాయి.దీంతోఎల్‌పిజి, సిఎన్‌జి, పైపుల ద్వారా సరఫరా చేసే వంటగ్యాస్ కోసం దేశీయంగా ఉత్పత్తి అయ్యే సహజ వాయువు వినియోగానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి, ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది.

## రోడ్డుప్రమాదంలో నటి మోడల్ హర్షల్ కాలియా దుర్మరణం

**జైపూర్, మార్చి 25:** ప్రముఖ నటి, మోడల్ హర్షిల్ కాలియా (30) ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడటంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆమె తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. సోమవారం రాత్రి 11:30 గంటల సమయంలో జైపూర్‌లోని షిప్రా పత్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. పని ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా, ఆమె నడుపుతున్న కారు ఒక మలుపు వద్ద అదుపుతప్పి డివైడర్‌పైకి ఎక్కి బోల్తా పడింది. ఈ దృశ్యాలు సమీపంలోని సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, కారును సరిచేసి హర్షిల్‌ను బయటకు తీశారు. వెంటనే ఆమెను సమీపంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె తలకు తీవ్ర గాయాలవడంతో చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు ప్రకటించారు.

## కాంగ్రెస్ ఆఫీసు ఖాళీ చేయాలని నోటీసులు



**న్యూఢిల్లీ, మార్చి 25:** ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి చిరునామాగా ఉన్న రాజధానిలోని అక్బర్ రోడ్ కార్యాలయం ఖాళీచేయాలని ఢిల్లీ ఎస్టేట్స్ శాఖ నోటీసులు ఇచ్చింది. ఈనెల 28లోగా ఆ భవనాన్ని ఖాళీ చేయాలని స్పష్టం చేసింది. 1978 నుంచి అంటే గత 48 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యకలాపాలకు 24, అక్బర్ రోడ్ భవనం కేంద్రంగా ఉంది. ఈ కార్యాలయంతో పాటు, 5 రైసినా రోడ్‌లో ఉన్న ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆఫీస్‌ను కూడా ఖాళీ చేయాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఢిల్లీలోని కోట్లా మార్గ్‌లో ఇందిరా భవన్ పేరుతో కొత్త జాతీయ కార్యాలయాన్ని నిర్మించుకుంది. గత ఏడాదే సోనియా గాంధీ దీనిని ప్రారంభించారు. నిబంధనల ప్రకారం, రాజకీయ పార్టీకి సొంత భవనం సమకూరిన తర్వాత ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయాల్సి ఉంటుంది. అయితే అక్బర్ రోడ్‌తో ఉన్న చారిత్రక అనుబంధం వల్ల పార్టీ కార్యకలాపాలు ఇంకా అక్కడి నుంచే కొనసాగుతున్నాయి. తాజా ప్రభుత్వ నోటీసులపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆరోపిస్తోంది. భవనాన్ని బలవంతంగా ఖాళీ చేయించకుండా నిరోధించేందుకు, మరికొంత సమయం పొందేందుకు న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తోంది. ఈ విషయంలో కోర్టును ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు అంటున్నాయి.

## ఈశాన్య సరిహద్దుల్లో 'బోర్డర్ బ్రూ కేఫ్'




**ఇటానగర్, మార్చి 25:** భారత సైన్యం అరుణాచల్ ప్రదేశ్‌లోని మారుమూల సరిహద్దు ప్రాంతంలో ఆపరేషన్ సద్భావనలో భాగంగా తవాంగ్ జిల్లా జెమితాంగ్ గ్రామంలో బోర్డర్ బ్రూ కేఫ్ పేరిట ఓ కాఫీ షాప్ ను ప్రారంభించింది. స్థానిక గిరిజన సమాజ అభివృద్ధి, పర్యాటకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు రక్షణ శాఖ అధికారులు తెలిపారు. ఈ కేఫ్ ద్వారా స్థానిక మోన్పా గిరిజన తెగ వారికి సాధికారత కల్పించడం, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు సృష్టించడం ముఖ్య ఉద్దేశం. ఈ కేఫ్ నిర్మాణంలోనే ఒక ప్రత్యేకత ఉంది. జెమితాంగ్ లోయ గుండా ప్రవహించే న్యామ్జంగ్ చు నదిపై, వాడకంలో లేని పాత బ్రైలీ వంతెన మీద దీనిని నిర్మించారు. ఒక వారసత్వ కట్టడాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా మార్చి వినియోగించడం ఈశాన్య రాష్ట్రాల్లోనే ఇది మొదటిసారని రక్షణ శాఖ ప్రతినిధి లెఫ్టినెంట్ కల్నల్ మహేంద్ర రావత్ తెలిపారు. ఈ కేఫ్ ఈ సుందరమైన సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకులకు ఒక ఐకానిక్ గమ్యస్థానంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.తద్వారా స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయవచ్చని వివరించారు. భారత సైన్యం కేవలం 31 రోజుల రికార్డు సమయంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం విశేషం. ఇది సైన్యం యొక్క అద్భుతమైన ప్రణాళిక, సమన్వయం, కార్యనిర్వహణను ప్రతిబింబిస్తుంది. ఆపరేషన్ సద్భావన యొక్క ముఖ్య ఉద్దేశమైన పౌరసైనిక సంబంధాలను బలోపేతం చేయడానికి, సరిహద్దు కమ్యూనిటీల సామాజికఆర్థికాభివృద్ధికి దోహదపడటానికి ఈ చొరవ ఎంతగానో ఉపయోగపడుతుంది.



## అజిత్‌పవార్ విమాన ప్రమాదం ఓ కుట్ర

**బెంగళూరులో జీరో ఎఫ్ఐఆర్‌కు ఫిర్యాదు చేసిన రోహిత్ పవార్**

**బెంగళూరు, మార్చి 25:** మమహారాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాద మృతి కేసు కీలక మలుపు తీసుకుంది. ఇది ప్రమాదం కాదని, ఓ పెద్ద క్రిమినల్ కుట్ర అని ఆరోపిస్తూ ఆయన మేనల్లుడు, ఎన్సీపీ(ఎస్పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్ బెంగళూరులో జీరో ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. మహారాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేయడంలో విఫలమవడంతోనే తాను ఇక్కడ ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. జనవరి 28న బారామతి సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్‌తో సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై విచారణ జరపాలని కోరుతూ ఫిబ్రవరిలో మహారాష్ట్రలోని పలు పోలీస్ స్టేషన్లను ఆశ్రయించినా ఫలితం లేకపోయిందని రోహిత్ పవార్ తెలిపారు. పోలీసులు కేవలం ప్రమాద మృతి నివేదిక మాత్రమే పరిశీలిస్తున్నారని చెప్పడంతో, ఆయన బెంగళూరులోని హై గ్రౌండ్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రమాదానికి గురైన విమానాన్ని నడిపిన వీఎస్ఆర్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై రోహిత్ పవార్ తన ఫిర్యాదులో తీవ్ర ఆరోపణలుచేశారు. ఆ విమానం ప్రయాణానికి ఏమాత్రం యోగ్యం కాదని, దాని నిర్వహణ రికార్డులను తారుమారు చేశారని పేర్కొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు మెయిల్ ద్వారా బెదరింపులు

**16 కిలోల ఆర్డీఎక్స్ ఐఇడిలు అమర్చాం..**

**న్యూఢిల్లీ, మార్చి 25:** ఢిల్లీఅసెంబ్లీకి మరోసారి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. ఢిల్లీ అసెంబ్లీలో 16 కిలోల ఆర్డీఎక్స్ ఐఈడీలు అమర్చామని, వాటిని మధ్యాహ్నం 01.40 గంటలకు పేల్చేస్తామని ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు బుధవారం మెయిల్ వచ్చింది. ఈ విషయాన్ని పోలీసులకు, ఉన్నతాధికారులకు స్పీకర్ ఓఎస్డీ తెలిపారు. అతడి ఫిర్యాదుతో పోలీసులు, భద్రతా సిబ్బంది అప్రమత్తమ య్యారు. ఢిల్లీ పోలీసులు, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, డిస్పోజబుల్ టీమ్స్ సహా భద్రతా సిబ్బంది అసెంబ్లీ ప్రాంగణం చేరుకుని గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ప్రాంగణమంతా తనిఖీలు చేశారు. ప్రతి మూలలో, మొక్కలు, చిన్న కుండలు సహా ప్రతి చోటా వెతుకుతున్నారు. అసెంబ్లీకి వచ్చే ప్రజా ప్రతినిధులు, మీడియా, సందర్శకుల రక్షణ కోసం తగిన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. 16 కిలోల ఆర్డీఎక్స్ ఉందని పేర్కొన్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉన్నారు. అయితే, ఢిల్లీ అసెంబ్లీకి బాంబు బెదిరింపు రావడం ఇదే మొదటిసారి కాదు. మంగళవారం కూడా ఇదే తరహా బెదిరింపు మెయిల్ వచ్చింది. అది కూడా ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకే. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా సహా ప్రముఖుల్ని చంపుతామని బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో ముందురోజు కూడా తనిఖీలు చేసి, గట్టి భద్రత ఏర్పాటు చేశారు. వరుస బెదిరింపుల నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. బెదిరింపు మెయిల్స్ వస్తున్నప్పటికీ సమావేశాలు మాత్రం నిరంతరాయంగా కొనసాగుతుండటం విశేషం.

## వందేమాతరం గీతాలాపన తప్పని సరికాదు: పిటిషన్ తిరస్కరించిన సుప్రీం

**న్యూఢిల్లీ, మార్చి 25:** ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గేయం వందేమాతరం పాడాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆ సర్క్యులర్ కేవలం సలహా పూర్వకమైనదే తప్ప, తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. అందులో ఎలాంటి శిక్షార్హమైన చర్యలు పేర్కొననందున, ఈ పిటిషన్‌పై విచారణ తొందరపాటు అవుతుందని అభిప్రాయపడింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ ఏడాది జనవరి 28న కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ కేవలం సలహా మాత్రమేనని, దాన్ని పాటించకపోతే శిక్షలు ఉంటాయని ఎక్కడా చెప్పలేదని ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ శిక్షార్హమైన చర్యలు తీసుకుంటే లేదా దీన్ని తప్పనిసరి చేస్తే అప్పుడు విచారిస్తాం. ప్రస్తుతానికి ఇందులో అలాంటివేమీ లేవు అని కోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే, సర్క్యులర్‌లో శిక్షలు లేకపోయినా ఇది పరోక్ష ఒత్తిడికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వందేమాతరం పాడటానికి లేదా గౌరవ సూచకంగా నిలబడటానికి నిరాకరించే వారు సామాజిక వివక్షను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆయన వాదించారు. దేశభక్తిని బలవంతంగా రుద్దలేరు. వ్యక్తిగత అంతరాత్మను కాపాడాల్సిన బాధ్యత రాజ్యాంగంపై ఉందని ఆయన నివేదించారు. పిటిషనర్ వ్యక్తం చేస్తున్న ఆందోళనలు ప్రస్తుతానికి ఊహాజనితమేనని ధర్మాసనం అభిప్రాయపడింది.

## హోంల్యాండ్ సెక్యూరిటీ కొత్తకార్యదర్శిగా మార్క్‌వేన్ ముల్లిన్



**వాషింగ్టన్, మార్చి 25:** అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) కొత్త కార్యదర్శిగా సెనేటర్ మార్క్‌వేన్ ముల్లిన్‌తో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయించారు. ముల్లిన్‌ను గొప్ప అమెరికా దేశభక్తుడని అభివర్ణించిన ట్రంప్ అక్రమ వలసలు, సరిహద్దు భద్రతపై మరింత కఠినమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ నియామకంపై తనకు పూర్తి విశ్వాసం ఉందని ట్రంప్ అన్నారు. వైట్‌హౌస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ సరి హద్దు భద్రత, వలసదారుల నేరాలను అరికట్టడంలో ముల్లిన్ తన ప్రభుత్వానికి కీలక భాగస్వామిగా ఉన్నారని కొనియాడారు. ఒక్లహోమా నుంచి 13 ఏళ్లుగా కాంగ్రెస్‌కు ప్రాతి నిధ్యం వహిస్తున్న ముల్లిన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది.

## చైనాతో అమెరికా పోటీ

**వాషింగ్టన్, మార్చి 25:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సెమీకండక్టర్లు, బయోటెక్నాలజీ రంగాల్లో చైనాతో వ్యూహాత్మక పోటీని ట్రంప్ యంత్రాంగం మరింత తీవ్రతరం చేసింది. ఇది కేవలం సాంకేతిక పోటీ మాత్రమే కాదని, ప్రపంచ శక్తిగా నిలదొక్కుకోవడం, ఆర్థిక భద్రతను కాపాడుకోవడం కోసం చేస్తున్న నైతిక పోరాటమని అమెరికాకు చెందిన ఉన్నత స్థాయి చట్టసభ సభ్యులు స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో జరిగిన హిల్ అండ్ వ్యాలీ ఫోరమ్ సమావేశంలో అమెరికా చట్టసభల ప్రతినిధులు ఈ వ్యాఖ్యలు చేశారు. సెనేటర్ జిమ్ బ్యాంక్స్ మాట్లాడుతూ ఏఐ రంగంలో పోటీని రెండో ప్రచ్ఛన్న యుద్ధంగా అభివర్ణించారు. మనం చైనాను గెలవనివ్వకూడదన్నారు. అమెరికా నాయకత్వాన్ని నిలబెట్టుకోవడం చాలా ముఖ్యమని హౌస్ సెలెక్ట్ కమిటీ చైర్మన్ జాన్ మూలెనార్, సెనేటర్ టాడ్ యంగ్ పేర్కొన్నారు.

## రష్యా నుంచి 60 మిలియన్ బ్యారళ్ల చమురు

**న్యూఢిల్లీ, మార్చి 25:** భారత చమురు సంస్థలు రష్యా నుంచి సుమారు 60 మిలియన్ బ్యారెళ్ల చమురును కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో మన దేశంలో ఇంధన సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రష్యా నుంచి చమరును కొనుగోలు చేస్తోంది. ఇది వచ్చే నెలలో డెలివరీ కానున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర కంటే బ్యారెల్‌కు 5 నుంచి 15 డాలర్లు అధికంగా చెల్లించి భారత రిఫైనరీలు ఈ చమురును బుక్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మొత్తం ఫిబ్రవరిలో చేసిన చమురు కొనుగోళ్ల కంటే రెట్టింపు అని వెల్లడించింది.

## ద్రవ్యోల్బణంలో బంగ్లాదేశ్ 'రెడ్' కేటగిరీ

**ఢాకా, మార్చి 25:** పొరుగు దేశం బంగ్లాదేశ్‌ను తీవ్రమైన ఆహార ద్రవ్యోల్బణం పట్టి పీడిస్తోంది. మూడేళ్లుగా ఆ దేశం, ఆహార ద్రవ్యోల్బణ ప్రమాదం అధికంగా ఉన్న దేశాల రెడ్ కేటగిరీ నుంచి బయటపడలేకపోతోంది. ప్రభుత్వం మధ్యంతరంగా కొన్ని చర్యలు తీసుకోవడంతో మొత్తం ద్రవ్యోల్బణం కాస్త తగ్గినా, గత ఐదు నెలలుగా ఆహార వస్తువుల ధరలు మళ్లీ పెరగడం ఆందోళన కలిగిస్తోందని బంగ్లాదేశ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదికలో కూడా బంగ్లాదేశ్ రెడ్ కేటగిరీలోనే ఉంది.

# మంటల్లో పశ్చిమాసియా

## శాంతిచర్చలతో ఎలాంటి సంబంధంలేదు: ఇజ్రాయెల్

**టెల్ అవీవ్, మార్చి 25:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు అమెరికా చేస్తున్న శాంతి ప్రయత్నాలకు ఇజ్రాయెల్ గట్టి షాకిచ్చింది. ఇరాన్‌తో అమెరికా జరుపుతున్న చర్చలతో తమకు ఎలాంటి సంబంధం లేదని, ఆ దేశంపై తమ సైనిక దాడులు కొనసాగిస్తామని స్పష్టం చేసింది. తమ దేశ భద్రతకు ఇరాన్, దాని అనుబంధ సంస్థల నుంచి ముప్పు పొంచి ఉన్నంత కాలం ఈ వైఖరి మారదని తేల్చి చెప్పింది. ఇటీవల ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన మొజ్తబా ఖమేనీ శాంతి దిశగా మొగ్గు చూపుతున్నారనే వార్తలు వస్తున్న తరుణంలో ఇజ్రాయెల్ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఇజ్రాయెల్ తాజా నిర్ణయంతో పశ్చిమాసియాలో శాంతి ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కాల్పుల విరమణ చర్చలకు ఇరాన్ షరతులు



**టెహ్రాన్, మార్చి 25:** కాల్పుల విరమణ చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ అత్యంత కఠినమైన షరతులను అమెరికా ముందు ఉంచింది. గల్ఫ్‌లోని అమెరికా సైనిక స్థావరాలన్నింటినీ పూర్తిగా మూసి వేస్తేనే చర్చలకు సిద్ధమని స్పష్టం చేసింది. ఇరాన్‌లో ఇటీవల బలపడిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఈ చర్చల వైఖరిని నిర్దేశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ కేవలం సైనిక స్థావరాల మూసివేతతోనే సరిపెట్టలేదు. తమపై అమెరికా, ఇజ్రాయెల్ చేసిన దాడుల వల్ల జరిగిన నష్టానికి పూర్తి పరిహారం చెల్లించాలని కూడా డిమాండ్ చేస్తోంది. వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య ప్రస్తుతం ప్రత్యక్ష చర్చలు జరగడం లేదు. పశ్చిమాసియాలోని మధ్యవర్తుల ద్వారా ఇరు దేశాలు పరోక్షంగా తమ సందేశాలను ఇచ్చిపుచ్చు కుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ తన డిమాండ్ల జాబితాను పంపింది. ఇరాన్ పెడుతున్న ఈ షరతులు హాస్యాస్పదంగా, అవాస్తవికంగా ఉన్నాయని అమెరికా అధికారులు కొట్టిపారేసినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. ఇరాన్ ఇంత కఠిన వైఖరితో ఉండటంతో ఇరు దేశాల మధ్య సయోధ్య కుదరడం గతంలో కంటే మరింత కష్టతరం కావచ్చని అరబ్, అమెరికా అధికారులు అభిప్రాయ పడుతున్నారు. ఇరాన్ డిమాండ్లతో చర్చలకు దిగుతుండటంతో దౌత్యపరమైన మార్గాలు మరింత సంక్లిష్టంగా మారాయి.

## వైఫల్యాలు కప్పిపుచ్చుకుంటున్న అమెరికా

**ఇరాన్ సైనికదళాల చీఫ్ ఎద్దేవా**

**టెహ్రాన్; మార్చి 25:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నడుమ ఇరాన్, అమెరికాకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్‌ఇజ్రాయెల్ ఘర్షణలో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని ఇరాన్ సైనిక దళాల చీఫ్ ఆరోపించారు. ఓటమిని ఒక దౌత్యపరమైన ముందడుగుగా చిత్రీకరించే ప్రయత్నాలను మానుకోవాలని ట్రంప్ కు హితవు పలికారు. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను నిలువరించడంలో అమెరికా విఫలమైందని, ఆ నిస్సహాయతను ఇప్పుడు ప్రపంచం ముందు ఒక విజయంగా ప్రచారం చేసుకోవాలని చూస్తోందని ఆయన విమర్శించారు. తమ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడానికి ఎలాంటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని, శత్రువుల ఎత్తుగడలను తిప్పికొట్టే పూర్తి సైనిక సామర్థ్యం తమకు ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడానికి అమెరికా జోక్యమే కారణమని ఇరాన్ ఆరోపించింది. ఇజ్రాయెల్‌కు అందిస్తున్న సైనిక సహకారాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేసింది. ఒకవైపు శాంతి చర్చల గురించి మాట్లాడుతూ, మరోవైపు క్షేత్రస్థాయిలో ఇజ్రాయెల్‌ను ప్రోత్సహించే ద్వంద్వ వైఖరిని అమెరికా వీడాలని సూచించింది. ఈ అబద్ధపు ప్రచారాలు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇరాన్ సైనిక ప్రతినిధి హెచ్చరించారు.

## జెడీవాన్స్ బృందంతో చర్చలకే ఇరాన్ ఆసక్తి

**టెహ్రాన్; మార్చి 25:** అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు తెరవెనుక జరుగుతున్న చర్చల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బృందం కంటే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో చర్చలు జరపడానికే ఇరాన్ ఎక్కువ ఆసక్తి చూపుతోంది. ట్రంప్ ప్రధాన సలహాదారులు, అల్లుడు అయిన జేర్డ్ కుష్నర్‌తో పాటు స్టీవ్ విట్‌కాఫ్‌లను పక్కనపెట్టి వాన్స్‌తో సంప్రదింపులకు టెహ్రాన్ మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. జారెడ్ కుష్నర్ పట్ల ఇరాన్‌కు తీవ్ర అపనమ్మకం ఉండటమే ఇందుకు ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. ఇజ్రాయెల్‌తో కుష్నర్‌కు ఉన్న సన్నిహిత సంబంధాల వల్ల, ఆయన చర్చల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించరని ఇరాన్ భావిస్తోంది.

VMRDA
VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
"e" - Procurement Tender Notice
VMRDA Visakhapatnam is inviting tenders on "e" Procurement Platform for 9 No. of works with a total ECV of Rs.305.33 Lakhs with last date on 30.03.2026, 04.04.2026, 07.04.2026 & 10.04.2026 for further details is logon to www.apeprocurement.gov.in
Sd/- Metropolitan Commissioner,VMRDA

26-3Pg6exHMNWJQE.qxd:26-3Pg6exHMNWJQE.qxd 1/1/02 6:35 AM Page 1



# సరకు రవాణా లోడింగ్‌లో ఎస్‌సిఆర్ నం.1

● ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 144.244 మిలియన్ టన్నుల సరుకు రవాణా ● అధికారులను ప్రశంసించిన దక్షిణ మధ్య రైల్వే జిఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ



విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో 144.244 మిలియన్ టన్నుల (ఎమ్.టిలు) సరుకు రవాణా సాధించడం ద్వారా అత్యుత్తమ పనితీరును నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఒక వారం ముందుగానే ఈ మైలురాయిని చేరుకోగలిగింది. ఇది సరుకు రవాణా విభాగంలో దక్షిణ మధ్య రైల్వే ప్రదర్శించిన నిరంతర కృషిని, నిర్వహణ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ అత్యుత్తమ పనితీరు 2024-25 ఆర్థిక సంవత్సరంలో నమోదైన అత్యుత్తమ లోడింగ్ అయిన 144.14 మిలియన్ టన్నులను అధిగమించింది. దక్షిణ మధ్య రైల్వే ముఖ్యంగా తన పరిధిలోని సింగరేణి బొగ్గు గనులు మరియు సిమెంట్ కర్మాగారాల నుండి బొగ్గు, సిమెంట్ రవాణా రంగంలో పటిష్ఠంగా ఉంది. దీనికితోడు జోన్లలోని ప్రస్తుత సరుకు రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూనే, సరుకు రవాణా విభాగంలో కొత్త సరుకుల రవాణాను చేర్చడం ద్వారా నూతన ఒరవడులకు శ్రీకారం చుట్టింది. రవాణా వ్యవస్థలో ప్రధాన వస్తువు అయిన బొగ్గు 66.878 మిలియన్ టన్నులు, సిమెంట్ 37.572 మిలియన్ టన్నులు, ఇనుప ఖనిజం 8.620 మిలియన్ టన్నులు, ఎరువులు 8.038 మిలియన్ టన్నులు, ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు 4.810 మిలియన్ టన్నులు, ఆహార ధాన్యాలు 6.225 మిలియన్ టన్నులు, కంటైనర్లు 2.561 మిలియన్ టన్నులు, పెట్రోలియం ఉత్పత్తులు (పెట్రోలియం ఆయిల్) 1.223 మిలియన్ టన్నులు, ఇతర వస్తువులు 8.349 మిలియన్ టన్నులు, మొత్తంగా 144.244 మిలియన్ టన్నులు దక్షిణ మధ్య రైల్వే మొత్తం సరుకు రవాణా జరుగుతుంది. దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది అసాధారణ సమిష్టి కృషి, అన్ని విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా రికార్డు స్థాయి పనితీరు సాధ్యమైంది. సరుకు రవాణా వినియోగదారులను ఆకర్షించడానికి మౌలిక సదుపాయాల మెరుగుదల, టెర్మినల్స్‌లో పని వాతావరణం, గూడ్స్ షెడ్ల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేకదృష్టి సారించబడింది. అదనంగా, వినియోగదారుల అవసరాలను సమాయనుసారం పరిష్కరించేందుకు అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. సాంప్రదాయ సరుకులతో పాటు ఇతర సరుకులను కూడా గుర్తించి, పోర్ట్ లోడింగ్‌పై దృష్టి సారించడంలో జోన్ చేసిన నిరంతర ప్రయత్నాలు రికార్డు స్థాయి సరుకు రవాణాను సాధించడానికి దోహదపడ్డాయి. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సరకు రవాణా రంగంలో స్థిరస్థాయిగా నిలిచిపోయే మైలురాయిని సాధించడంలో ఆపరేషన్స్, కమర్షియల్ బృందాల అంకితభావాన్ని ప్రశంసించారు. ఇంజనీరింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సిగ్నల్స్ టెలికమ్యూనికేషన్ వంటి విభాగాల సమర్థవంతమైన సమన్వయం రికార్డు స్థాయి సరుకు రవాణా లోడింగ్ సాధనలో కీలక పాత్ర పోషించిందని ఆయన అభినందించారు. అధికారులు, సిబ్బంది చూపిన నిబద్ధత, సమిష్టి కృషి, సమన్వయపూర్వక దృక్పథాన్ని ఆయన ప్రత్యేకంగా గుర్తించారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ, సరుకు రవాణా విభాగంలో మరింత వృద్ధి సాధించేందుకు కృషి చేయాలని ఆయన బృందాన్ని ప్రోత్సహించారు.




## ఉపాధి హామీపై సిపిఐ పోరుబాట

- ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో పాదయాత్రకు సన్నాహాలు

అనంతపురం, మార్చి 25 ప్రభాతవార్త బ్యూరో: కూలీలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో చేపట్టిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎన్డీఏ ప్రభుత్వం మార్పులు చేసి కూలీలకు ఉపాధి దూరం చేసే చర్యలు చేపట్టిందని నిరసిస్తూ సిపిఐ పాదయాత్రకు సన్నాహాలు చేస్తోంది. ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో మూడు రోజులు పాటు పాదయాత్ర నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని సిపిఐ భావిస్తోంది. సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని సిపిఐ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలతో పాదయాత్ర విజయవంతం గురించి చర్చించారు. పాదయాత్రను అనంతపురం శివారులోని సమత గ్రామం నుంచి బత్తలపల్లి మీదుగా నార్పల మండలం బండ్లపల్లి వరకు పాదయాత్ర చేపట్టాలని, రెండు జిల్లాలను భాగస్వాములు చేయాలని సిపిఐ నేతలు నిర్ణయానికి వచ్చారు. పాదయాత్ర ప్రారంభానికి, ముగింపుకు సిపిఐ అగ్రనేతలను ఆహ్వానించాలని తీర్మానించారు. ముగింపు రోజు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా తదితరులను ఆహ్వానించనున్నారు. సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ భారతదేశంలో పేదరిక నిర్మూలనకు, వలసల నివారణకు వెన్నెముకగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విధానాలు, నిధుల కేటాయింపులో మార్పుల వల్ల కూలీలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్రాల మధ్య నిధుల పంపిణీ నిష్పత్తిలో వచ్చిన మార్పులు క్షేత్రస్థాయిలో కూలీలకు శాపంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ప్రధాన ఉద్దేశం గ్రామాల నుంచి పట్టణాలకు వలసలను ఆపడం. కానీ, కొత్త విధానంలో నిధుల కొరత వల్ల పని దొరకని పరిస్థితి ఏర్పడితే, కూలీలు మళ్లీ జీవనోపాధి కోసం నగరాలకు వలస వెళ్లక తప్పదని ఇది గ్రామీణ కుటుంబాలు చిన్నాభిన్నానికి దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలక ముందే ప్రభుత్వం ఈ నిధుల నిష్పత్తిని పునఃసమీక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీశ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, అనంతపురం జిల్లా సిపిఐ కార్యదర్శి పి నారాయణ స్వామి, సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి ఎం.వేమయ్య, అనంతపురం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, రాజారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఏ కాటమయ్య, జిల్లా సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీరాములు, కేశవరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో డయాగ్రిడ్ టెక్నాలజీతో అద్భుత నిర్మాణాలుగా ఐకానిక్ టవర్లు


- మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి



విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని అమరావతిలో రాష్ట్ర స్థాయి అధికారులందరూ ఒకే చోట కొలువుదీరేలా నిర్మిస్తున్న ఐదు ఐకానిక్ టవర్ల పనులు వేగవంతమ వుతున్నాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. బుధవారం హెచ్‌ఓడి టవర్-3 వద్ద కార్నర్ నోడ్ అమర్చే పనులను మంత్రి నారాయణ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యాధునిక డయాగ్రిడ్ సాంకేతికతతో ఈ భవనాలను నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అమరావతి నిర్మాణానికి ప్రజలు చెల్లించే పన్నుల నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడం లేదని మంత్రి స్పష్టం చేశారు. సిఎం చంద్రబాబు రూపొందించిన ప్రత్యేక ఫైనాన్స్ మోడల్ ద్వారానే ఈ నిధులు సమకూరుతున్నాయని, అమరావతి ఒక 'సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ' అని ఆయన గుర్తు చేశారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల సుమారు 4 నెలల పాటు పనులకు అంతరాయం కలిగిందని, ఇప్పుడు పనుల వేగాన్ని పెంచామని తెలిపారు. ఐకానిక్ భవనాలతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారుల నివాస సముదాయాల పనులు కూడా తుది దశకు చేరుకున్నాయని వివరించారు. రాయపూడి వద్ద జరిగిన అగ్నిప్రమాదంపై సిఎం ఇప్పటికే సమీక్షి ంచారని, ఒకవేళ ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఈ ప్రమాదానికి పాల్పడి ఉంటే వారిపై కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రస్తుతం దీనిపై పూర్తిస్థాయి విచారణ జరుగుతోందని చెప్పారు. ఈ టవర్ల నిర్మాణంలో వాడుతున్న డయాగ్రిడ్ టెక్నాలజీ వల్ల భవనానికి లోపల పిల్లర్లు ఉండాల్సిన అవసరం తక్కువగా ఉంటుంది. దీనివల్ల లోపల స్థలం ఎక్కువగా లభిస్తుంది. ఉక్కును త్రిభుజాకారపు గ్రిడ్లుగా అమర్చడం వల్ల భవనానికి అద్భుతమైన పటుత్వంతో పాటు ఒక ఆధునిక లుక్ వస్తుందని మంత్రి వివరించారు.

## ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యం

● ఆగిరిపల్లిలో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం: మంత్రి కొలుసు పార్థసారథి



ఆగిరిపల్లి, మార్చి 25 ప్రభాతవార్త: నూజివీడు నియోజవర్గంలో సుమారు రూ.25 కోట్లతో అభివృద్ధి పనులను నూతనంగా చేపట్టినట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆగిరిపల్లిలో గురువారం పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న మంత్రి అనంతరం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివిధంగా నియోజవర్గంలో సుమారు.రూ.250 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గతంలో ఆర్థిక విధ్వంసం చేసిన గత ముఖ్యమంత్రి అభివృద్ధి పనులను చేపట్టలేదని ఒక్క తట్టమట్టి కూడా వేయలేదని రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ వచ్చిన 20నెలల్లోనే నూజివీడు నియోజకవర్గంలో సుమారు రూ.250 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రైతుకు అన్నదాత సుఖీభవ రూ.20 వేల ఆర్థిక సహాయం అందించమన్నారు. రైతులకు ఐదు సూత్రాల పథకంతో ప్రతి ఒక్క రైతుకు నీరందించాలనే దృఢ సంకల్పంతో అన్నదాత సుఖీభవ కింద రైతుకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, కృష్ణానది జలాలను డెల్టాప్రాంతం వాళ్లు వాడుకోగా మిగిలిన జలాలు త్రాగు, సాగునీరుకు అందించాలని ప్రభుత్వం ప్రతి ఒక్క నీటిబొట్టు ఒడిచిపెడుతుందని తెలిపారు. రైతులకు 90శాతం రాయతీతో డ్రోన్లు, ట్రాక్టర్లు 50శాతం రాయితీతో డ్రిప్ ఇరిగేషన్లు ఇలా పలు వ్యవసాయ పనిముట్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. వరి పంట కాకుండా వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని, పామాయిలు ఆర్టికల్చర్ మొక్కజొన్న వంటి లాభజాతి పంటలు వేయాలని రైతులకు సూచించారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాది కల్పన కల్పించిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి మంత్రి నారా లోకేష్ కృషి పట్టుదలతో ఈ ఉక్కు ప్లాంట్ ఆంధ్ర రాష్ట్రంలో నెలకొల్పారని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను

## పకడ్బందీగా నిర్వహించాలి

భద్రతపై పోలీసులకు కడప జిల్లా ఎస్పీ దిశానిర్దేశం



ఒంటిమిట్ట, మార్చి 25 ప్రభాతవార్త: టిటిడి ఆధ్వర్యంలో ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా ఈనెల 27వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో పోలీసు భద్రత ఏర్పాట్లపై బుధవారం కడప జిల్లా ఎస్పీ సచికేత్ విశ్వనాథ్ పోలీసులకు దిశానిర్దేశం తెలియజేశారు. కోదండ రామ స్వామి బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు పోలీసు భద్రత అత్యంత ప్రధాన మన్నారు. పోలీసు బలగాలు ముమ్మరంగా కృషి చేయాలన్నారు. భద్రత బలగాల దృష్ట్యా రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డేకు సలహాలు సూచనలు ఇచ్చారు. బ్రహ్మోత్సవాల సమయంలో సీతారామ కల్యాణం సమయంలో ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా భక్తులు సంచరిం చేందుకు సౌకర్యవంతంగా ఉండేందుకు పూర్తి ప్రణాళిక బద్ధంగా వాహనాల మళ్లింపు విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. బ్రహ్మోత్సవాలకు వీఐపి, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతున్న నేపథ్యంలో భద్రతను పటిష్టం చేయాలన్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా సీతారామ కల్యాణోత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీకృష్ణ, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు, ఒంటిమిట్ట సిద్ధవటం ఎస్ఐలు శ్రీనివాసులు, హారిక, పోలీసు సిబ్బంది, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం

- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



'ఉద్యమి టు ఉన్నతి" ఎగ్జిబిషన్ 2026లో మంత్రి కందుల దుర్గేష్‌కు జ్ఞాపికలు అందిస్తున్న దృశ్యం

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధి, వారి ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయి మార్కెటింగ్ అవకాశాలను కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కేంద్ర ఎంఎస్ఎంఈ శాఖ మద్దతుతో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజయవాడ సిద్ధార్థ హోటల్ మేనేజ్మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన "ఉద్యమి టు ఉన్నతి" ఎగ్జిబిషన్ 2026ను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ఎగ్జిబిషన్‌లోని వివిధ స్టాళ్లను సందర్శించి, ఉత్పత్తుల తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అరకు ఆర్గానిక్ మిల్లెట్స్, వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద హస్తకళలు, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు,ఈవీ ఛార్జింగ్ వంటి సాంకేతిక ఆధారిత స్టాళ్లను మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ చిన్నతరహా పరిశ్రమలను పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, బి2బి, బి2సి మార్కెట్‌లతో అనుసంధానించడం ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం మేరకు ఆంధ్రప్రదేశ్‌లో "ప్రతి ఇంటికొక పారిశ్రామికవేత్త"ను తయారు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా లక్షలాది మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది, ప్రతి కుటుంబంలో ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన మరియు పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ మహిళా పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి నిర్వహించి, వారు ఎదుర్కొంటున్న సవాళ్లు, వారి విజయగాథలను అడిగి తెలుసుకున్నారు. మెప్మా, డ్వాక్రా మహిళల భాగస్వామ్యం,టెక్నాలజీ వినియోగంపై మంత్రి దుర్గేష్ ప్రశంసలు కురిపించారు.

## శ్రీలలిత ఆలపించిన భక్తి గీతానికి అరుదైన గౌరవం

- గాయనిని ప్రశంసిస్తూ ప్రధాని మోడీ ట్వీట్

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ గాయని శ్రీలలిత ఆలపించిన ఓ భక్తి గీతానికి అరుదైన గౌరవం దక్కింది. ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గాదేవిని స్తుతిస్తూ ఆమె పాడిన పాటను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. విజయవాడ గాయనికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంపై సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. విజయవాడ సత్యనారాయణపురం ప్రాంతానికి చెందిన గాయని శ్రీలలిత దుర్గమ్మపై 'కనకదుర్గా మహా ప్రమావిత' అనే పాటను ఆలపించారు. ఈ పాట యూట్యూబ్ లింకును ప్రధాని మోడీ తాజాగా తన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ "దుర్గాదేవిని ఆరాధించడం వల్ల మనసు అపారమైన శక్తిసామర్థ్యాలతో నిండిపోతుంది" అని పేర్కొన్నారు. ప్రధాని స్వయంగా ఒక తెలుగు భక్తిగీతాన్ని ప్రశంసించడంతో ఈ పాట ఒక్కసారిగా వైరల్ అయింది. ఈ పరిణామంపై విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పందించారు. ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ నగరానికి చెందిన ఓ మహిళ పాడిన పాటను ప్రధాని గుర్తించి, ప్రజలతో పంచుకోవడం విజయవాడ వాసులందరికీ గర్వకారణమని సుజనా చౌదరి అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రతిభకు ప్రధాని నుంచి ప్రోత్సాహం లభించడం ఎంతో సంతోషకరమని అన్నారు.

## జనసేన నేత బొలిశెట్టి రాజీనామా ఆమోదం

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: జనసేన సీనియర్ నేత బొలిశెట్టి సత్యనారాయణ రాజీనామాను ఆ పార్టీ అధిష్టానం ఆమోదించింది. ఇటీవలే వ్యక్తిగత కారణాలతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బొలిశెట్టి సత్యనారాయణ ప్రకటించారు. దీనిపై జనసేన అధినేత, డి.సిఎం పవన్ కల్యాణ్ పార్టీ కీలక నేతలతో చర్చించారు. పార్టీ నేతలందరి ఏకాభిప్రాయానికి అనుగుణంగా బొలిశెట్టి రాజీనామాను పవన్ ఆమోదించారు. అయితే బొలిశెట్టి సత్యనారాయణ చేపట్టే కార్యక్రమాలకు పార్టీకి సంబంధం లేదని జనసేన పార్టీ ప్రకటన విడుదల చేసింది.

## దళిత క్రిస్టియన్‌లను ఎస్సీ జాబితాలో చేర్చాలి

సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: దళిత క్రిస్టియన్‌లను ఎస్సీలుగా పరిగణించరాదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున:పరిశీలించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేసారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై సుప్రీం కోర్టులో అప్పీలు చేయాలని సిపిఎం కోరింది. సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పులో క్రైస్తవ మతంలో కులాలు ఉండవని, అందువల్ల దళిత క్రిస్టియన్‌లను ఎస్సీలుగా పరిగణించరాదని పేర్కొనడం దురదృష్టకరం. ఏ మతంలో ఉన్నా దళితులు అస్పృశ్యతకు, అంటరానితనానికి, వివక్షతకు గురవుతూనే ఉన్నారు. క్రైస్తవ మతంలోకి మారిన వారిని సైతం అగ్రకులాల వారు దళితులుగానే పరిగణించి చిన్నచూపు చూస్తున్నారు. వివిధ రూపాల్లో వివక్షతను ప్రదర్శిస్తున్నారు. కులవివక్షతో దాడులు జరుగుతున్నాయి. క్రైస్తవంలో సైతం వేర్వేరు కులాల వారు తమ ఉనికిని చాటుకుంటున్నారు. ఎస్సీ జాబితాలో ఉన్న వారందరూ కులవివక్షతకు, అంటరానితనానికి గురవుతున్న వారే. ఏ మతంలో ఉన్నా ఇది మాసిపోవడం లేదు. అందువల్ల దళిత క్రిస్టియన్‌లను కూడా ఎస్సీలుగా పరిగణిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

## మద్యం కేసులో నిందితులకు రిమాండ్ పొడిగింపు

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపి మద్యం కేసులో నిందితులకు ఏసిబి కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. నిందితులు బెయిల్ కోసం ఏసిబి కోర్టును అభ్యర్థించగా తిరస్కరించింది. వారి రిమాండ్‌ను ఏప్రిల్ 8 వరకు విజయవాడ ఏసిబి కోర్టు పొడిగించింది. ఈ కేసులో నిందితుల రిమాండ్ గడువు బుధవారం ముగియడంతో సిట్ అధికారులు కోర్టులో హాజరుపరిచారు. ఈ క్రమంలోనే సిట్ కస్టడీకి మద్యం కేసు నిందితులు వాసుదేవరెడ్డి, ప్రణయ్ ప్రకాష్‌లను ఏసిబి కోర్టు అనుమతించింది. రెండు రోజుల పాటు వారిని విచారించేందుకు అనుమతినిచ్చింది. దాంతో విజయవాడ సిట్ కార్యాలయంలో బుదవారం వారిని విచారించారు. ఈ ఇద్దరు నిందితులను గురువారం కూడా సిట్ విచారించనున్నది.

# ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణోత్సవానికి శుభారంభం

● వైభవంగా భక్తి వాతావరణంలో హారిద్రా ఘటనం ● సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి జెఇఓ



సీతారాముల కల్యాణోత్సవానికి తలంబ్రాల తయారీ కోసం పసుపు దంచుతున్న మహిళలు

రాజంపేట, మార్చి 25 ప్రభాతవార్త: కడప జిల్లా ఒంటిమిట్టలోని ప్రసిద్ధ ప్రాచీన ఆలయం శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం పవిత్రమైన హారిద్ర ఘటనం కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం బ్రహ్మోత్సవాలు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలకు శ్రీకారం చుట్టే తొలి ఆచారంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా భక్తులు, శ్రీవారి సేవకులు, టిటిడి అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పసుపు కొమ్ములను దంచే పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. హారిద్ర ఘటనంలో సిద్ధం చేసిన తాజా పసుపును స్వామివారికి నిర్వహించే స్నపన తిరుమంజనం కార్యక్రమంలో ఉపయోగిస్తారు. అలాగే శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి అవసరమైన తలంబ్రాలు సిద్ధం చేయడానికి కూడా దీనిని వినియోగిస్తారు. ముందుగా పసుపు కొమ్ములు ఇతర పరికరాలను గర్భాలయంలో ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి ్మ ఆరాధన చేశారు. శ్రీ సూక్తం పఠనానంతరం హారిద్ర ఘటనం నిర్వహించారు. పసుపు నూరిన తరువాత సమర్పణ చేసి తాంబూలం అందజేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.నేడు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు.ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈ ఆలయం పురాతన, చారిత్రక ప్రాశస్త్యం కలిగినది. ఒకే శిలపై శ్రీ సీతారామ లక్ష్మణుల విగ్రహాలు ప్రతిష్టితమై ఉండటంతో ఒంటిమిట్టను "ఏకశిలా నగరం"గా కూడా పిలుస్తారు. మార్చి 26 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలకు గురువారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 1న సీతారాముల కల్యాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారు కావడంతో టిటిడి జెఇఓ వి.వీరబ్రహ్మం అధికారులతో కలిసి ఏర్పాటలు పరిశీలించారు.

### ఒంటిమిట్ట ధ్వజారోహణానికి పవిత్ర విష్ణు దర్భ సమర్పణ

కడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 27న నిర్వహించనున్న ధ్వజారోహణ కార్యక్రమానికి ఉపయోగించే పవిత్ర విష్ణు దర్భతో తయారు చేసిన దర్భ మత్తు, తాడును బుధవారం ఘనంగా ఆలయ అధికారులకు సమర్పించారు. టిటిడి అటవీశాఖ అధికారులు ఈ పవిత్ర దర్భను ఆలయ అధికారులకు అందజేశారు. టిటిడి అటవీశాఖ సిబ్బంది ప్రత్యేకంగా తయారు చేసిన సుమారు 22 అడుగుల పొడవు, 7.5 అడుగుల వెడల్పు కలిగిన దర్భ మత్తు (సుమారు 60 కిలోల బరువు)తో పాటు 225 మీటర్ల పొడవు గల దర్భ తాడును ప్రతి సంవత్సరం ధ్వజారోహణ కార్యక్రమంలో వినియోగిస్తారు. ఈ పవిత్ర విష్ణు దర్భను శుద్ధి చేసి ఎండబెట్టి ధ్వజస్తంభానికి చుట్టుతారు. ఈ తాడుతో గరుడ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల ప్రారంభాన్ని సూచిస్తారు. ఈ పవిత్ర గడ్డి శుద్ధి లక్షణాలతో పాటు సూక్ష్మజీవులను నిరోధించే గుణాలు కలిగి ఉందని విశ్వసిస్తారు. టిటిడి అటవీశాఖ సిబ్బంది ఏర్పేడు సమీపంలోని చెల్లూరు గ్రామ పరిసర ప్రాంతాల నుండి ఈ దర్భను సేకరిస్తారు. అనంతరం ఒక వారం రోజుల పాటు ఎండబెట్టి, సుమారు నెలరోజుల పాటు భక్తి శ్రద్ధలతో దర్భ మత్తు, తాడును తయారు చేస్తారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఓ ఎ.ప్రశాంతి, డిఇ (ఎలక్ట్రికల్) సరస్వతి, పిఆర్ఓ ఎఫ్ఏసీ కుమారి నీలిమ, సూపరింటెండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ నవీన్, టిటిడి ఇన్‌చార్జ్ డిఎఫ్ఓ డా. ఏ.వి.ఎన్. శివకుమార్, డిఎఫ్ఓ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరంభం

ఒంటిమిట్ట, మార్చి 25 ప్రభాతవార్త: కడప జిల్లా ఒంటిమిట్టలోని ప్రసిద్ధ ప్రాచీన ఆలయం శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం పవిత్రమైన హారిద్ర ఘటనం కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం బ్రహ్మోత్సవాలు, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలకు శ్రీకారం చుట్టే తొలి ఆచారంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు, శ్రీవారి సేవకులు, టిటిడి అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పసుపు కొమ్ములను దంచే పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

**ప్రాధాన్యం:** హారిద్ర ఘటనంలో సిద్ధం చేసిన తాజా పసుపును స్వామివారికి నిర్వహించే స్నపన తిరుమంజనం కార్యక్రమంలో ఉపయోగిస్తారు. అలాగే శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి అవసరమైన తలంబ్రాలు సిద్ధం చేయడానికి కూడా దీనిని వినియోగిస్తారు.

**కార్యక్రమం విధానం:** ముందుగా పసుపు కొమ్ములు ఇతర పరికరాలను గర్భాలయంలో ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి ్మ ఆరాధన చేశారు. శ్రీ సూక్తం పఠనానంతరం హారిద్ర ఘటనం నిర్వహించారు. పసుపు నూరిన తరువాత సమర్పణ చేసి తాంబూలం అందజేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఓ ఎ.ప్రశాంతి, డిఇ (ఎలక్ట్రికల్) సరస్వతి, పిఆర్ఓ ఎఫ్ఏసీ కుమారి నీలిమ, సూపరింటెండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ నవీన్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎర్త్ అవర్‌కు మద్దతు ఇవ్వండి..

## 28 రాత్రి 8-30 నుండి 9-30 వరకు విద్యుత్ లైట్స్ ఆఫ్ చేయండి : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం మార్చి 25 ప్రభాతవార్త

ఈ నెల 28వ తేది (శనివారం) రాత్రి 8-30 నుండి 9-30 గంటలు వరకు అవసరం లేని విద్యుత్ లైట్ లను ఆఫ్ చేసి "ఎర్త్ అవర్ కు" ప్రజలు, సంస్థలు మద్దతు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. ప్రకృతి పరిరక్షణ కోసం వరల్డ్ వైడ్ ఫండ్ ఇండియా ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని, 2007 నుండి ప్రారంభమైన ఈ ఉద్యమం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అమలు జరుగుతున్నదన్నారు. 28వ తేది రాత్రి ఒక గంట పాటు అత్యవసరం 8వ పేజీలో

# వందేళ్ల వైభవం.. నిరుపమాన ప్రగతికి నిదర్శనం








## ఏయూ స్నాతకోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ -ఘనంగా ఆంధ్ర విశ్వకళాపరిషత్ 91, 92వ స్నాతకోత్సవం, అవార్డుల ప్రదానోత్సవం -బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్, ఏయూ పూర్వ విద్యార్థి డాక్టర్ పూర్ణచంద్రరావు సగ్గుర్తి -కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత తల్లావజ్ఝల పతంజలి శాస్త్రిలకు డాక్టరేట్ అవార్డుల ప్రదానం

విశాఖపట్నం, మార్చి 25 ప్రభాతవార్త

వందేళ్ల వైభవానికి, నిరుపమాన ప్రగతికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రత్యేక నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కొనియాడారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కన్వెన్షన్ సెంటర్లో బుధవారం నిర్వహించిన 91వ, 92వ స్నాతకోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విశ్వవిద్యాలయ వందేళ్ల ప్రస్థానాన్ని ప్రశంసిస్తూ ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. శతాబ్ద కాలంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా, పరిశోధన, ఆవిష్కరణ రంగాల్లో సాధించిన ప్రగతి దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. "ఒక విద్యాసంస్థగా ప్రారంభమైన ఈ విశ్వ విద్యాలయం, నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన జ్ఞానపీఠంగా అవతరించడం విశేషం" అని ఉద్ఘాటించారు. గత వందేళ్లలో ఆంధ్ర విశ్వ విద్యాలయం వేలాది మంది విద్యార్థులను సమాజానికి అందించి, వారు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించడం ఈ సంస్థ గొప్పతనానికి నిదర్శనమన్నారు. విజ్ఞానం, విలువలు, సేవా దృక్పథం కలిగిన పౌరులను తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషించిందన్నారు. విశ్వవిద్యాలయం స్థాపనలో ప్రముఖులైన సర్ సి.ఆర్. రెడ్డి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ వి.ఎస్. కృష్ణ వంటి మహనీయుల దూరదృష్టి, సేవలను ఈ సందర్భంగా గవర్నర్ స్మరించుకున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్, గణాంక శాస్త్రవేత్త సి.ఆర్. రావు వంటి గొప్ప వ్యక్తులు ఈ విశ్వవిద్యాలయానికి చెందినవారిగా నిలవడం గర్వకారణమని అన్నారు. ప్రస్తుతం ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాక్ ఏ౦ం హోదాతో పాటు ఐఎస్వో గుర్తింపుతో విద్యా ప్రమాణాలను నిలబెట్టుకుంటూ, పరిశోధన, స్టార్టప్‌లు, పేటెంట్ నమోదు, క్రీడలు, సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉందని గవర్నర్ గుర్తు చేశారు.

### డిగ్రీ సాధన ముగింపు కాదు.. కొత్త ప్రయాణానికి ఆరంభం

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డిగ్రీ సాధన ఒక ముగింపు కాదు, కొత్త ప్రయాణానికి ఆరంభమని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, కష్టపడే తత్వం, నైతిక విలువలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని సూచించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో రాజకీయాలకు దూరంగా ఉండి విద్య, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. చివరిగా, పట్టాలు, పతకాలు అందుకున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారు సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

### పూర్ణచంద్రరావు సగ్గుర్తి, తల్లావజ్ఝల పతంజలి శాస్త్రిలకు డాక్టరేట్ అవార్డుల ప్రదానం

కార్యక్రమంలో భాగంగా ఏయూ పూర్వ విద్యార్థి, బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు సగ్గుర్తికి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత తల్లావజ్ఝల పతంజలి శాస్త్రిలకు గవర్నర్ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. వీరితో పాటు జియో, సివిల్ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ప్రొ. పి. జగదీశ్వరరావు, ప్రొ. సి.ఎన్.వి. సత్యనారాయణ రెడ్డిలకు బెస్ట్ రీసెర్చ్ అవార్డులు అందజేశారు. ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ విభాగం నుంచి ఎనిమిది మంది, ఫ్యాకల్టీ ఆఫ్ లా నుంచి ఇద్దరు, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్, ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ సైన్స్ నుంచి ఏడుగురు మొత్తం 17 మంది రీసెర్చ్ మెడల్స్ అందుకున్నారు. ఇదే క్రమంలో 13 మంది రీసెర్చ్ ప్రైజ్‌లు, ఏడుగురు ఎం.ఫిల్ డిగ్రీలను, 441 మంది పీహెచ్డీ డిగ్రీలను తీసుకున్నారు. యూజీ పీజీ మెడల్స్ 174, యూజీ పీజీ ప్రైజులు 437, మొత్తం యూజీ పీజీ ప్రైజులు, మెడల్స్ 148 మంది అతిథుల చేతుల మీదుగా స్వీకరించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ వేగంగా ఎదుగుతూ కీలక స్థానాన్ని సంపాదించుకుంటోందని, రాబోయే సంవత్సరాల్లో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించే అవకాశాలు 8వ పేజీలో



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యునిగా నియమించినందుకు తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలియచేసిన మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి (విశాఖపట్నం-ప్రభాతవార్త)

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి..

## పాదచారుల క్రాసింగ్ వద్ద విధిగా సూచిక బోర్డులు, బ్లింకర్స్ పెట్టాలి -రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ -స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుపై, అవసరాలపై సంయుక్త పునఃపరిశీలన చేయాలి

విశాఖపట్టణం, మార్చి 25 ప్రభాతవార్త

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులంతా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీతో కలిసి బుధవారం సాయంత్రం కలెక్టర్ మీటింగు హాలులో ఆయన వివిధ అంశాలపై సమీక్షించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సమావేశంలో భాగంగా ముందుగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఆర్.సి.హెచ్. శ్రీనివాసరావు గత రెండు సంవత్సరాలకు, ఈ ఏడాదికి సరిపోల్చుతూ నివేదికలను ప్రదర్శించారు. గతం కంటే ఇప్పుడు రోడ్డు ప్రమాదాలు తగ్గాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రథమంగా జిల్లాలో ఏర్పాటు చేసిన వేగ నియంత్రికల (స్పీడ్ బ్రేకర్స్)పై జీవీఎంసీ, ఆర్టీసీ, పోలీసు, రోడ్డు ట్రాన్స్‌పోర్టు అధికారులు సంయుక్త పునఃపరిశీలన చేయాలని ఆదేశించారు. వాటి అవసరం ఎంత మేరకు ఉంది.. ప్రయోజనాలు, 8వ పేజీలో



# గంటా చొరవతో భీమిలి కోర్టు భవనాలకు రూ.31.74 కోట్లు

భీమిలి, మార్చి 25, ప్రభాతవార్త

భీమిలిలో జి ప్లస్ 3 తరహాలో నిర్మించనున్న నాలుగు కోర్టు భవనాలకు రూ. 26.89 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలనా ఆమోదం లభించింది. అలాగే జి ప్లస్ 4 తరహాలో నిర్మించే నాలుగు రెసిడెన్షియల్ క్వార్టర్స్‌కు మరో రూ. 4.85 కోట్లు మంజూరైంది. ప్రస్తుత భీమిలి కోర్టు భవనాలు శిధిలావస్థలో ఉండగా, మరికొన్ని ప్రైవేటు భవనంలో కొనసాగుతున్నాయి. కొత్త భవనాలు కావాలని గతంలో న్యాయవాదులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కోరడంతో ఆయన ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి.. నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. కోర్టు భవనాలకు మొత్తం రూ.31.74 కోట్లు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ లేఖ ద్వారా సమాచారం అందించారు. ప్రభుత్వం నిధులు అందించడం పట్ల భీమిలి న్యాయవాదులు హర్షం ప్రకటిస్తూ.. ఎమ్మెల్యే గంటాకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# పారిశుధ్య నిర్వహణ పనుల్లో లోపాలను సవరించండి ..

## నార్త్, వెస్ట్ జోన్ ప్రాంతాల్లో పర్యటించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

పారిశుధ్య నిర్వహణ పనుల్లో లోపాలను సవరించి, దోమల నియంత్రణ చర్యలు పారిశుధ్య పనులతో కలిపి జరపాలని ప్రజారోగ్య అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ నార్త్ జోన్ లో 55, 46 వార్డులు, వెస్ట్ జోన్ లో 56వ వార్డులో పలు ప్రాంతాలలో పారిశుధ్య పనులు, ప్రతిపాదిత రోడ్డు విస్తరణ పనులు, కాలువల అభివృద్ధి పనులను జోనల్ కమిషనర్లు బి. హేమవతి, బి.రాము, పర్యవేక్షక ఇంజనీర్ పద్మావతిలతో కలిసి పరిశీలించారు. కమిషనర్ ముందుగా 56వ వార్డులో గోకుల్ నగర్ ఊర్వశి జంక్షన్ తదితర ప్రాంతాల్లో పర్యటిస్తూ నిత్యం జరుగుచున్న పారిశుద్ధ్య పనులు పై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాల సేకరణలో సంబంధిత వాహనాలు ప్రణాళికాయుతంగా సేకరణ తరలింపు ప్రక్రియ జరపాలని, వ్యర్థాల సేకరణ, వీధులు,రోడ్లు, కాలువల పరిశుభ్రతలో లోపాలు లేకుండా నిర్ణీత సమయానికే 8వ పేజీలో



# న్యాయ విభాగంలో చిట్టిబాబుకు డాక్టరేట్




విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

నగరానికి చెందిన యు.చిట్టిబాబు న్యాయ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సందర్భంగా ఉప కులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను బుధవారం తీసుకున్నారు. రైట్ టు వర్క్ - వర్కర్స్ రైట్స్ విత్ రిఫరెన్స్ టు లేబర్ కోడ్ - 2020 అంశంపై దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య డి.సూర్య ప్రకాశరావు పర్యవేక్షణలో సోషియో లీగల్ స్టడీ చేసినందుకు గాను పి.హెచ్.డి.ని అవార్డు చేశారు.

# సృష్టి క్షేత్రం నిర్మాణానికి అడ్డంకులు తొలగాలని ప్రత్యేక పూజలు

## పెద్ద చెరువులో బ్రహ్మలింగేశ్వర స్వామి అభిషేక జలాల సంప్రోక్షణ

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

నర్సీపట్నం పెద్ద చెరువులో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సృష్టి క్షేత్రం పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా విఘ్నాలు తొలగిపోవాలని బలిఘట్టం శ్రీ బ్రహ్మలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. బుధవారం బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుళ్ళ శ్రీను, బి.జె.వై.యమ్ రాష్ట్ర నాయకులు అడిగర్ల సతీష్, పెద్ద చెరువు నీటి సంఘం ప్రెసిడెంట్ శెట్టి మాణిక్యం, రావణాపల్లి రిజర్వాయర్ డైరక్టర్ లాలం రమణ, ఆలయధర్మకర్తలు బాబీ మాస్టర్, గొల్లబాబు, త్రిమూర్తులు, ఇతర సభ్యులు ఈ అభిషేక జలాలను పెద్ద చెరువులోని విగ్రహా నిర్మాణ ప్రదేశంలో సంప్రోక్షణ చేశారు. శాసనసభాపతి 8వ పేజీలో



# వందేళ్ల వైభవం.. నిరుపమాన ప్రగతికి నిదర్శనం ఆంధ్ర విశ్వవిద్యాలయం

### ఏయూ స్నాతకోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ -ఘనంగా ఆంధ్ర విశ్వకళాపరిషత్ 91, 92వ స్నాతకోత్సవం, అవార్డుల ప్రదానోత్సవం -బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్, ఏయూ పూర్వ విద్యార్థి డాక్టర్ పూర్ణచంద్రరావు సగ్గుర్తి -కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత తల్లావజ్ఝల పతంజలి శాస్త్రిలకు డాక్టరేట్ అవార్డుల ప్రదానం



విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

వందేళ్ల వైభవానికి, నిరుపమాన ప్రగతికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రత్యేక నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కొనియాడారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కన్వెన్షన్ సెంటర్లో బుధవారం నిర్వహించిన 91వ, 92వ స్నాతకోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విశ్వవిద్యాలయ వందేళ్ల ప్రస్థానాన్ని ప్రశంసిస్తూ ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. శతాబ్ద కాలంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా, పరిశోధన, ఆవిష్కరణ రంగాల్లో సాధించిన ప్రగతి దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. "ఒక విద్యాసంస్థగా ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం, నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన జ్ఞానపీఠంగా అవతరించడం విశేషం" అని ఉద్ఘాటించారు. గత వందేళ్లలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వేలాది మంది విద్యార్థులను సమాజానికి అందించి, వారు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించడం ఈ సంస్థ గొప్పతనానికి నిదర్శనమన్నారు. విజ్ఞానం, విలువలు, సేవా దృక్పథం కలిగిన పౌరులను తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషించిందన్నారు. విశ్వవిద్యాలయం స్థాపనలో ప్రముఖులైన సర్ సి.ఆర్. రెడ్డి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డా.వి.ఎస్.కృష్ణ వంటి మహనీయుల దూరదృష్టి, సేవలను ఈ సందర్భంగా గవర్నర్ స్మరించుకున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్, గణాంక శాస్త్రవేత్త సి.ఆర్. రావు వంటి గొప్ప వ్యక్తులు ఈ విశ్వవిద్యాలయానికి చెందినవారిగా నిలవడం గర్వకారణమని అన్నారు. ప్రస్తుతం ఆంధ్ర విశ్వ విద్యాలయం న్యాక్ ఏంం హోదాతో పాటు ఐఎస్వో గుర్తింపుతో విద్యా ప్రమాణాలను నిలబెట్టుకుంటూ, పరిశోధన, స్టార్టప్‌లు, పేటెంట్ నమోదు, క్రీడలు, సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉందని గవర్నర్ గుర్తు చేశారు.

## డిగ్రీ సాధన ముగింపు కాదు.. కొత్త ప్రయాణానికి ఆరంభం

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డిగ్రీ సాధన ఒక ముగింపు కాదు, కొత్త ప్రయాణానికి ఆరంభమని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, కష్టపడే తత్వం, నైతిక విలువలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని సూచించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో రాజకీయాలకు దూరంగా ఉండి విద్య, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. చివరిగా, పట్టాలు, పతకాలు అందుకున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారు సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

## పూర్ణచంద్రరావు సగ్గుర్తి, తల్లావజ్ఝల పతంజలి శాస్త్రిలకు డాక్టరేట్ అవార్డుల ప్రదానం

కార్యక్రమంలో భాగంగా ఏయూ పూర్వ విద్యార్థి, బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్ర రావు సగ్గుర్తికి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత తల్లావజ్ఝల పతంజలి శాస్త్రిలకు గవర్నర్ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. వీరితో పాటు జియో, సివిల్ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ప్రొ. పి. జగదీశ్వరరావు, ప్రొ. సి.ఎన్.వి. సత్యనారాయణ రెడ్డిలకు బెస్ట్ రీసెర్చ్ అవార్డులు అందజేశారు. ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ విభాగం నుంచి ఎనిమిది మంది, ఫ్యాకల్టీ ఆఫ్ లా నుంచి ఇద్దరు, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్, ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ సైన్స్ నుంచి ఏడుగురు మొత్తం 17 మంది రీసెర్చ్ మెడల్స్ అందుకున్నారు. ఇదే క్రమంలో 13 మంది రీసెర్చ్ ప్రైజ్‌లు, ఏడుగురు ఎం.ఫిల్ డిగ్రీలను, 441 మంది పీహెచ్డీ డిగ్రీలను తీసుకున్నారు. యూజీ పీజీ మెడల్స్ 174, యూజీ పీజీ ప్రైజులు 437, మెత్తం యూజీ పీజీ ప్రైజులు, మెడల్స్ 148 మంది అతిథుల చేతుల మీదుగా స్వీకరించారు.

## ప్రపంచ ఆర్థిక రంగంలో భారత్‌కు అపార అవకాశాలు: డా.పూర్ణ చంద్రరావు సగ్గుర్తి

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ వేగంగా ఎదుగుతూ కీలక స్థానాన్ని సంపాదించుకుంటోందని, రాబోయే సంవత్సరాల్లో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించే అవకాశాలు ఉన్నాయని బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ ఛైర్మన్, ఆంధ్ర విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి డాక్టర్ పూర్ణ చంద్రరావు సగ్గుర్తి పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత గ్లోబల్ ఆర్థిక పరిస్థితుల్లో భారత్ 7.5 శాతం వృద్ధి రేటుతో ముందుకు సాగుతూ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భారత యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రగామి సంస్థగా నిలుస్తోందని, ఆస్తుల పరంగా అమెరికాలో రెండో స్థానంలో ఉండటంతో పాటు మార్కెట్ విలువ పరంగా కూడా ప్రముఖ స్థానాన్ని సంపాదించిందన్నారు. 2025లో 30.5 బిలియన్ డాలర్ల నికర లాభాన్ని ఆర్జించడం సంస్థ బలాన్ని ప్రతిబింబిస్తోందని తెలిపారు.

## విశాఖతో, ఏయూతో ఆత్మీయ అనుబంధం

తన స్వస్థలమైన విశాఖపట్నంలో ఈ గౌరవాన్ని అందుకోవడం గర్వకారణమని డాక్టర్ పూర్ణ చంద్రరావు అన్నారు. తన కుటుంబంలో ఎనిమిది మంది ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులయ్యారని, తన మావయ్య ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు 1984-87 మధ్య విశ్వవిద్యాలయంలో కీలక బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా తమ ప్రతిభను చాటగలరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. చేయగలను అనే నమ్మకంతో ముందుకు సాగాలని, అది జరగాలంటే, అది నా మీదే ఆధారపడి ఉంటుంది అనే సూత్రాన్ని జీవితంలో ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక, వైద్య రంగాల్లో భారతీయులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, పట్టభద్రులైన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. వారు తమ ప్రతిభతో దేశానికి, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

## ఎస్‌డీజీ లక్ష్యాల సాధనలో గర్వించదగ్గ స్థాయికి చేరుకోవాలి: వీసీ జి.పి. రాజశేఖర్

ఆంధ్ర విశ్వవిద్యాలయం సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ) సాధనలో గర్వించదగ్గ స్థాయికి చేరుకోవాలని, విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలు ఎల్లప్పుడూ ఉన్నత శిఖరాల్లో నిలవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి జి.పి. రాజశేఖర్ ఆకాంక్షించారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ పురోగతికి ఛాన్సలర్ అందిస్తున్న ప్రోత్సాహం, మార్గదర్శకత్వం కీలకమని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, అకాడెమిక్ సెనేట్ సభ్యులు, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ విద్యాశాఖ ఉన్నతాధికారులు, కార్యదర్శి, ఏపీఎస్సీహెచ్ఈ ఛైర్మన్ తదితరులు శతాబ్ది వేడుకలకు అందించిన సహకారం విశేషమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి అందిస్తున్న ఆదరణ, నిధుల సంస్థల సహకారం అభినందనీయమన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి తోడ్పడుతున్న విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వారి అంకితభావం, ఉత్సాహం, జిజ్ఞాస వల్లనే విశ్వ విద్యాలయం ఈ స్థాయికి చేరుకుందని అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం తన రెండవ శతాబ్దంలోకి అడుగుపెడుతున్న ఈ కీలక సమయంలో విజ్ఞానం, సమగ్రత, ఆవిష్కరణలతో పాటు దేశం, సమాజం పట్ల ఉన్న బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఏయూ పూర్వ వీసీలు, ఇతర యూనివర్శిటీలకు చెందిన ప్రస్తుత వీసీలు, ఏయూ రెక్టార్, రిజిస్ట్రార్, ఆచార్యులు, , ఇతర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కళావతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగరంలోని ఆరవ అదనపు జిల్లా కోర్ట్ కం మహిళా కోర్టు అదనపుపబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది ఎన్ కళావతి నిమతులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయ వ్యవహారాల శాఖ కార్యదర్శి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కళావతి ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. మహిళలకు సంబంధించి కేసులను ఈ కోర్టులో ప్రభుత్వం తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు. ఆమె నియామకం పట్ల విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె శ్రీనివాస్ కార్యదర్శి లాలం పార్వతి నాయుడు సీనియర్ న్యాయవాదులు శిష్టా శ్రీనివాసమూర్తి నమ్మి సన్యాసిరావు యాదవ్, గంట కుమారస్వామి వైయస్సార్ లీగల్ సెల్ ప్రతినిధి బాగా సత్యనారాయణ తదితరులు అభినందించారు.

# మంచినీటి వినియోగ శిక్షణకి అధికారులు ఎక్కువ వార్డు సభ్యులు తక్కువ

పద్మనాభం, మార్చి 25,ప్రభాతవార్త

మండల పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బుధవారం ఎంపీపీ కె.రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రణాళిక బద్ధంగా మంచినీటి వినియోగంపై ఒక్క రోజు శిక్షణకి అధికారులు ఎక్కువ, వార్డు సభ్యులు తక్కువగా హాజరయ్యారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మంచినీటి పొదుపు శిక్షణకి గ్రామ సచివాలయ అధికారులు నిర్లక్ష్యం వల్ల సర్పంచులు, వార్డు సభ్యులు హాజరుకాలేదు. దీంతో మండల అధికారులు సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ శిక్షణపై తమకు సమాచారంను సచివాలయ అధికారులు అందజేయలేదని వార్డు సభ్యులు వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నగేష్,ఈ ఒ ఆర్ డి, డిప్యూటీ ఎండిఒ పాల్గొన్నారు.




# అనుమతి లేకుండా బాణాసంచా నిల్వ

### ఇద్దరిపై కేసులు -గోపాలపట్నంలో పోలీసుల తనిఖీలు





(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గత దీపావళి సందర్భంగా లైసెన్స్‌తో బాణా సంచా విక్రయాలు నిర్వహించిన వ్యాపారులు అమ్మకాలు పూర్తికాని మిగులు క్రాకర్స్‌ను చట్ట బద్ధ అనుమతులు లేకుండా ఇళ్లలో, దుకాణాల్లో లేదా ఇతర ప్రాంతాల్లో నిల్వ ఉంచరాదని పోలీసు అధికారులు పలుమార్లు హెచ్చరించిన ప్పటికీ కొందరు నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో గోపాల పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. సీఐ ఆధ్వర్యంలో ఎస్సై రామారావు, సిబ్బంది, మహిళా పోలీసులతో కలిసి పూర్వంలో ఫైర్ క్రాకర్స్ విక్రయించిన షాపు యజమానుల ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మారిశెట్టి మురళి భాస్కరరావు వద్ద సుమారు రూ.84 వేల విలువైన బాణాసంచా, మరో వ్యక్తి ప్రసాద్ రెడ్డి వద్ద రూ.3 వేల విలువైన క్రాకర్స్ స్వాధీనం చేసుకున్నారు. చట్టవ్యతిరేకంగా నిల్వ ఉంచినందుకు ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనుమతులు లేకుండా ఫైర్ క్రాకర్స్ తయారీ, నిల్వ, వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన శ్రీ భరత్

మాధవధార, మార్చి 25 ప్రభాతవార్త



జీవీఎంసీ పరిధి 50వ వార్డు వారాడ వెంకట నరసమ్మ మురళి నగర్ కేబుల్ నాయుడు వారి భార్యకు బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిమిత్తము 50వ వార్డు అధ్యక్షులు సనపల వరప్రసాద్ తెలియజేయగా వారు పార్లమెంట్ సభ్యులు భరత్ ఆఫీసులో పై విషయమై తెలియజేశారు. పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ సహకారంతో 1,37,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు భరత్‌కి 50వ వార్డు తెలుగుదేశం అధ్యక్షులు సనపల వరప్రసాద్ వారికి కేబుల్ నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగుదేశం కార్యకర్తలకు ప్రజలకు పార్టీ ఎప్పుడు అండదండలుగా ఉంటుందని శ్రీ భరత్ తెలియజేయడం జరిగింది. 1,37,000 ఇచ్చిన పార్లమెంట్ సభ్యులు భరత్‌కి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కూటమిప్రభుత్వానికి 50వ వార్డు తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

# పారిశుధ్య నిర్వహణ పనుల్లో లోపాలను సవరించండి ..

7వ పేజీ తరువాయి ..

పారిశుధ్య పనులు పూర్తయ్యేలా కార్యచరణ చేపట్టాలని శానిటేషన్ కార్యదర్శులకు ఆదేశించారు. దోమల నియంత్రణ చర్యలు చేపడుతున్న మలేరియా విభాగం సిబ్బందితో మాట్లాడుతూ వారి విధివిధానాలను ఆరా తీసి , నిత్యం పారిశుధ్య పనులు జరుగుచున్న సమయంలోనే దోమల నియంత్రణ కు సంబంధించిన ఫాగింగ్ ,స్ప్రేయింగ్, ఇంటింటి పరిసరాల పరిశీలన , ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా మలేరియా విభాగం సిబ్బందికి, కార్యదర్శులకు దిశా నిర్దేశం చేయాలని, మలేరియా డెంగ్యూ వ్యాధులను నివారించేందుకు,దోమల వృత్తిని అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జోనల్ కమిషనర్ బి.హేమావతికి కమిషనర్ ఆదేశించారు. అనంతరం నార్త్ జోన్ 55 వార్డులో తాటి చెట్ల పాలెం జంక్షన్ నుండి కంచరపాలెం వరకు ప్రతిపాదిత రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి , రోడ్డు విస్తరణకు సంబంధించి ప్రణాళిక యుక్తంగా పనులను చేపట్టాలని, ఇప్పటికే ఆ మార్గంలో నున్న రోడ్డు విభాగినిలో పచ్చదనాన్ని పెంపొందించి అందంగా తీర్చిదిద్దాలని పర్యవేక్షక ఇంజనీరు పద్మావతికి పలు సూచనలు చేశారు. అనంతరం 46 వ వార్డు కైలాసపురం ప్రాంతంలో మధుసూదన్ నగర్ నుండి కస్తూరి నగర్ మీదుగా పూర్తిచేసిన గెడ్డ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ భరణి, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పు భారంతో మిక్సర్ బండి డ్రైవర్ ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అప్పుల భారాన్ని తట్టుకోలేక మిక్సర్ బండి నడుపుతూ జీవనం సాగిస్తున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మధురవాడలోని సాయిరామ్ కాలనీలో బుధవారం విషాదాన్ని మిగిల్చింది. పోలీసుల వివరాల ప్రకారం... సాయిరామ్ కాలనీకి చెందిన పల్లి వాసు (30) మిక్సర్ బండి నడుపుతూ కుటుంబాన్ని పోషించేవాడు. గృహ కొనుగోలు కోసం సుమారు రూ.10 లక్షలు అప్పు తీసుకున్నట్లు తెలిసింది. అప్పు తీర్చే విషయంలో కొంతకాలంగా మానసిక ఒత్తిడికి గురవుతున్నాడు. బుధవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని వేళ వాసు ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య పల్లి రాజేశ్వరి (26) బంధువులను తీసుకురావడానికి బయటికి వెళ్లి తిరిగి వచ్చేసరికి భర్త ఉరివేసుకుని ఉండటం గమనించి వెంటనే 108కు సమాచారం అందించింది. ఘటనాస్థలికి చేరుకున్న వైద్య సిబ్బంది పరిశీలించి అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు. అప్పుల భారాన్ని తట్టుకోలేక ఈ నిర్ణయం తీసుకున్నాడని, ఘటనపై ఎటువంటి అనుమానం లేదని రాజేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పీఎంపాలెం సీఐ బాలకృష్ణ నేతృత్వంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


# మాతృ మరణాలపై సమీక్ష

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త



డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి అధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో మాతృ మరణాల పై సబ్ డిస్ట్రిక్ట్ మెటర్నిటీ డెత్ సర్వేలెన్స్, రెస్పాన్స్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. డా.పి.జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ జనవరి 2026 నెలలో జరిగిన 2 మాతృ మరణాలు, పి.ఎం.పాలెం పట్టణ ఆరోగ్యకేంద్ర పరిదిలో 1 మాతృ మరణం, భవానిగార్డెన్స్ పట్టణ ఆరోగ్యకేంద్ర పరిదిలో 1 మాతృ మరణం పై సమీక్ష నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మాట్లాడుతూ మాతృమరణాలు ఇకముందు సంభవించకుండా చూసుకోవాల్సిన భాధ్యత సంబందిత ఆరోగ్య కేంద్రం యొక్క మెడికల్ అధికారిపై ఆధారపడి ఉంటుందని, సమయానికి గర్భిణీ స్త్రీకి అవసరమైన సేవలను గుర్తించి అందజేయాలని తెలియచేశారు. ఇకముందు మాతృమరణాలు జరిగితే చర్యలు తీసుకోబడతాయని, హైరిస్క్ గర్భిణీలు ప్రసవానికి వచ్చినప్పుడు కాలయాపన చేయకుండా ఎఎన్ఎంకు గాని విఎన్ఎంకు గాని రిఫర్ చేయాలని ఆ విధంగా సురక్షిత కాన్పు జరిగేలా చూడాలని సూచించారు. ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఆడపిల్లలకు కౌమారదశ నుండి జరిగే మార్పులపై అవగాహన కల్పించాలని, గర్భిణీ స్త్రీలకు గర్భాధారణ నుండి అవగాహన కల్పించాలని సూచించారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలకు బర్త్ ప్లానింగ్ సక్రమంగా చేయాలని, ఆయా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య స్థితి పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. డా.ఆర్.నరేంద్ర సింగ్, డా.ఉషాప్రసాద్, సూపరింటెం డెంట్, డా.రజిత, జనరల్ మెడిసిన్, డా.పి.సుధామాలిని, గైనకాలజిస్ట్, డా.అపరంజిత, ఏనాస్తీషియా, డా.బి.ఉమావతి, డా.టివిఎస్ నాయుడు, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్, డా.ఎన్.వి.సమత, ఎం.సత్యవతి, కే.నీలిమ, సిడిపిఒ, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది, ప్రైవేటు హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 24న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం



విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం మార్చి 24వ తేదీన ప్రతి సంవత్సరం జరుపుకునే ఈ వేడుకల్లో విశాఖపట్నం జిల్లాలో కలెక్టర్ హారంధ్రప్రసాద్ పచ్చజెండా ఊపారు. విద్యార్థులు, ఉద్యోగస్తులు విశాఖపట్నం కలెక్టరేట్ నుండి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు నినాదాలతో ర్యాలీని నిర్వహించడం జరిగింది. పలువురికి ఉత్తమ ప్రతిభ చూపించిన వారికి ప్రశంసాపత్రాలను సీఈవో దీఎ రమణ మూర్తి చేతుల మీదుగా అందించారు. అందులో భవ్య అనే స్వచ్ఛంద సంస్థ కు ఉత్తమ ప్రశంసా పత్రం కూడా టీం మొత్తం తరుపున టీం లీడర్ రామలక్ష్మి అందుకున్నారు, ఈ కార్యక్రమంలో టీబీ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్, జిల్లా క్షయ మరియు లెపర్సీ అధికారి డాక్టర్ రమేష్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.



# జగన్మోహన్ రెడ్డిని కలిసిన కె.వి.ఆర్

విశాఖపట్నం, మార్చి 25 ప్రభాతవార్త

మాజీముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్జగన్ మోహన్ రెడ్డిని కేవీఆర్ ఎస్టేట్స్ అధినేత, ఏపీ మారిటైం బోర్డు మాజీ చైర్మన్ కాయల వెంకట రెడ్డి కలిశారు. తాడేపల్లిలోని జగన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని జగన్కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలపై జగన్ కాయల వెంకటరెడ్డి చర్చించారు. పక్షాన చేస్తున్న పోరాటాల్లో ఎదురయ్యే ఆటంకాలను దీటుగా ఎదుర్కొని ప్రజలకు అండగా ఉంటానని కె.వి.ఆర్ తెలిపారు

# సృష్టి క్షేత్రం నిర్మాణానికి అడ్డంకులు తొలగాలని ప్రత్యేక పూజలు

7వ పేజీ తరువాయి ..

చింతకాయల అయ్యన్నపాత్రుడు నర్సీపట్నాన్ని ప్రపంచ పటంలో నిలపాలనే గొప్ప సంకల్పంతో, ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా సొంత ఖర్చులతో పెద్ద చెరువులో 108 అడుగుల భారీ శివపార్వతుల విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. కేరళకు చెందిన ప్రముఖ శిల్పి దేవదత్ ఆధ్వర్యంలో రూపొందుతున్న ఈ సృష్టి క్షేత్రం పూర్తయితే, ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందడమే కాకుండా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చూసి ఓర్వలేక కొందరు దుష్ట శక్తులు, ప్రతిపక్ష నాయకులు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నిస్తూ చెరువు కబ్జాకు గురవుతోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రోడ్డు పైనుంచి విగ్రహ నిర్మాణ సామాగ్రిని సులభంగా తరలించేందుకు మాత్రమే తాత్కాలికంగా ఒక ర్యాంప్ వేశారని, విగ్రహ నిర్మాణం పూర్తయిన వెంటనే ఆ ర్యాంప్ తొలగించి చెరువును మరింత సుందరంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. చెరువును ఏ ఒక్క గజం కూడా ఆక్రమించే ఉద్దేశం లేదని, రైతులు ఈ అసత్య ప్రచారాలను నమ్మవద్దని వారు కోరారు. గత ఐదేళ్ల పాలనలో కాలువలను నాశనం చేయడంతో పాటు, బ్రహ్మలింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన సుమారు 30 ఎకరాల భూములను తమ అనుచరులకు కట్టబెట్టి, కోట్లాది రూపాయల మట్టిని తవ్వుకుపోయిన అక్రమార్కులే ఇప్పుడు చెరువు కబ్జా గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రైతులు ఎలాంటి అపోహలు పెట్టు కోవద్దని, భవిష్యత్తులో చెరువులో ఎప్పుడూ నీరు నిల్వ సామర్థ్య పెరిగే విధంగా ఎక్కువ నీరును ఆయకట్టు రైతులకు అందుబాటులోకి ఉండేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హిందూ సనాతన ధర్మాన్ని నిలబెట్టే ఈ సృష్టి క్షేత్రం నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వందేళ్ల వైభవం.. నిరుపమాన ప్రగతికి నిదర్శనం

7వ పేజీ తరువాయి ..

ఉన్నాయని బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ ఛైర్మన్, ఆంధ్ర విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి డాక్టర్ పూర్ణ చంద్రరావు సగ్గుర్తి పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత గ్లోబల్ ఆర్థిక పరిస్థితుల్లో భారత్ 7.5 శాతం వృద్ధి రేటుతో ముందుకు సాగుతూ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భారత యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రగామి సంస్థగా నిలుస్తోందని, ఆస్తుల పరంగా అమెరికాలో రెండో స్థానంలో ఉండటంతో పాటు మార్కెట్ విలువ పరంగా కూడా ప్రముఖ స్థానాన్ని సంపాదించిందన్నారు. 2025లో 30.5 బిలియన్ డాలర్ల నికర లాభాన్ని ఆర్జించడం సంస్థ బలాన్ని ప్రతిబింబిస్తోందని తెలిపారు.

### విశాఖతో, ఏయూతో ఆత్మీయ అనుబంధం

తన స్వస్థలమైన విశాఖపట్నంలో ఈ గౌరవాన్ని అందుకోవడం గర్వకారణమని డాక్టర్ పూర్ణ చంద్రరావు అన్నారు. తన కుటుంబంలో ఎనిమిది మంది ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులయ్యారని, తన మావయ్య ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు 1984-87 మధ్య విశ్వవిద్యాలయంలో కీలక బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా తమ ప్రతిభను చాటగలరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. చేయగలను అనే నమ్మకం తో ముందుకు సాగాలని, ఈఫ్ ఇట్ ఇస్ టు బి, ఇట్ ఇస్ అప్ టు మీ అనే సూత్రాన్ని జీవితంలో ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక, వైద్య రంగాల్లో భారతీయులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, పట్టభద్రులైన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. వారు తమ ప్రతిభతో దేశానికి, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

### ఎస్‌డీజీ లక్ష్యాల సాధనలో గర్వించదగ్గ స్థాయికి చేరుకోవాలి: వీసీ జి.పి. రాజశేఖర్

ఆంధ్ర విశ్వవిద్యాలయం సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ) సాధనలో గర్వించదగ్గ స్థాయికి చేరుకోవాలని, విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలు ఎల్లప్పుడూ ఉన్నత శిఖరాల్లో నిలవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి జి.పి. రాజశేఖర్ ఆకాంక్షించారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ పురోగతికి ఛాన్సలర్ అందిస్తున్న ప్రోత్సాహం, మార్గదర్శకత్వం కీలకమని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, అకాడెమిక్ సెనేట్ సభ్యులు, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ విద్యాశాఖ ఉన్నతాధికారులు, కార్యదర్శి, ఏపీఎస్సీహెచ్ఈ ఛైర్మన్ తదితరులు శతాబ్ది వేడుకలకు అందించిన సహకారం విశేషమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి అందిస్తున్న ఆదరణ, నిధుల సంస్థల సహకారం అభినందనీయమన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి తోడ్పడుతున్న విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వారి అంకితభావం, ఉత్సాహం, జిజ్ఞాస వల్లనే విశ్వవిద్యాలయం ఈ స్థాయికి చేరుకుందని అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం తన రెండవ శతాబ్దంలోకి అడుగుపెడుతున్న ఈ కీలక సమయంలో విజ్ఞానం, సమగ్రత, ఆవిష్కరణలతో పాటు దేశం, సమాజం పట్ల ఉన్న బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఏయూ పూర్వ వీసీలు, ఇతర యూనివర్శిటీలకు చెందిన ప్రస్తుత వీసీలు, ఏయూ రెక్టార్, రిజిస్ట్రార్, ఆచార్యులు, , ఇతర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎర్త్ అవర్‌కు మద్దతు ఇవ్వండి..

7వ పేజీ తరువాయి ..

కాని లైట్లను ఆఫ్ చేసే ప్రజలలో అవగాహన కల్పించేలా సందేశాలు ఇవ్వాలని, ఇందుకు గాను ప్రజలు, సంస్థలు, అధికారుల ముందుకు రావాలని వరల్డ్ వైడ్ ఫండ్ ఇండియా కోరిందని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కలకర్ కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి..

7వ పేజీ తరువాయి ..

దుష్ప్రయోజనాలను బేరీజు వేయాలని సూచించారు. అవసరం లేని చోట తొలగించాలని చెప్పారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వాళ్లపై కఠినంగా ఉండాలని, నిబంధనల అమల్లో రాజీ పడొద్దని పేర్కొన్నారు. జాతీయ రహదారిలో పాదచారుల క్రాసింగ్ వద్ద విధిగా సూచిక బోర్డులు, వాహనాదారులకు కనిపించేలా బ్లింకర్స్ పెట్టాలని ఎన్.హెచ్.ఎ.ఐ. అధికారులను ఆదేశించారు. హనుమంతువాక జంక్షన్ విస్తరణ, అండర్ పాస్ నిర్మాణంపై చర్చించిన ఆయన జూ పార్కు నుంచి వచ్చే రోడ్డులో హనుమంతువాక సిగ్నల్ వద్ద ఫ్రీ లెఫ్ట్, కైలాసగిరి నుంచి ప్రయాణం చేసి హైవేకు చేరుకునే వైపు ఫ్రీ లెఫ్ట్ లను విస్తరించాలని సంబంధిత అధికారులకు చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో స్పందించి, సహాయం చేసే వారికి నగదు ప్రోత్సాహకాలు అందించాలన్నారు. జీవీఎంసీ పరిధిలో చేపట్టాల్సిన రోడ్డు, జంక్షన్ల విస్తరణ పనులు, డివైడర్ల నిర్మాణం, ఇనుప గ్రిల్స్ ఏర్పాటు పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. ఎయిర్ పోర్టు నుంచి గాజువాక వైపు వెళ్లే సర్వీసు రోడ్డు విస్తరణపై జీవీఎంసీ, ఎయిర్ పోర్టు అధికారులు చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రోడ్డుకు మధ్యలో ఎలాంటి ప్రచార బోర్డులు పెట్టరాదని జీవీఎంసీ అధికారులకు చెప్పారు. షాపింగ్ కాంప్లెక్సుల్లో సెల్లార్ పార్కింగులను ప్రోత్సహించాలని, అలా కాకుండా రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగు చేసే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని పోలీసు, జీవీఎంసీ అధికారులకు చెప్పారు. విశాఖ వ్యాలీ, పోర్టు రోడ్డులో నైట్ పెట్రోలింగ్ పెంచాలని, భవన వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ వేయకుండా పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్లు ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా నియంత్రించాలని, అవసరమైతే కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు.

### స్పీడ్ లేజర్ గన్‌లు సమకూర్చాలి.. లైసెన్సులు రద్దు చేయాలి : సీపీ

రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు, నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు యంత్రాంగం నుంచి సహకారం కావాలని, ముఖ్యంగా స్పీడ్ లేజర్ గన్ లు కావాలని పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ కోరారు. రాత్రి పూట బైక్ రేసింగ్ లు చేసే వారిని కట్టడి చేసేందుకు అవి బాగా ఉపకరిస్తాయని పేర్కొన్నారు. అలాగే నిబంధనలు అతిక్రమించిన వారి లైసెన్స్ లు రద్దు చేసేందుకు రోడ్డు రవాణా సహకారం అందించాలని, చాలా మంది వివరాలు ఇచ్చినప్పటికీ కొంతమంది లైసెన్సులే రద్దు చేశారని గుర్తు చేశారు. మిగిలిన వాటిపై త్వరగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీసీపీ మణికంఠ చందోలు, డీటీసీ ఆర్.సి.హెచ్. శ్రీనివాసరావు, గాజువాక ఆర్టీవో సూర్యప్రకాశ్, ఆర్టీసీ ఆర్.ఎం. అప్పలనాయుడు, ఎంవీఐలు బుచ్చిరాజు, దుర్గాప్రసాద్, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS
వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GATTUPALLI YESURATNAM S/O GATTUPALLI RATNAM previously called CHINNABBAI G R/O 15-353, BRAHMANANDAPURAM, KRISHNA NAGAR, TADEPALLE, GUNTUR, now changed my name from CHINNABBAI G to GATTUPALLI YESURATNAM. Henceforth I will be called as GATTUPALLI YESURATNAM for all purposes.

(Ro.No.48581)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# విశాఖలో 'స్టడీ కనెక్ట్ ఎడ్యుకేషన్ ఫెయిర్

**హాజరైన వివిధ దేశాల వర్శిటీ ప్రతినిధులు -విదేశీ విద్యపై విద్యార్థులకు సమగ్ర సమాచారం**



విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

'స్టడీ కనెక్ట' ఆధ్వర్యంలో నగరంలోని ఒక హోటల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ విద్యా ప్రదర్శన (ఎడ్యుకేషన్ ఫెయిర్)కు అద్భుత స్పందన కనిపించింది. సుమారు 2వేల మంది విద్యార్థులు హాజరైన ఈ సదస్సులో ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రతినిధులు హాజరై మాట్లాడారు. స్పెయిన్, హంగేరీ, నెదర్లాండ్స్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి యూరప్ దేశాల వర్సిటీ ప్రతినిధులతో సంభాషించారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల ప్రతినిధులు బహుళ దేశాల సమాచారం అందించారు. విదేశీ విద్యపై పూర్తి సమాచారం, స్కాలర్‌షిప్‌లు, అడ్మిషన్ ప్రక్రియ గురించి అవగాహన కల్పించారు. ఆయా కళాశాలల హెచ్‌వోడీలు, ప్రొఫెసర్లతో ఇలాంటి ఫెయిర్‌లు నిర్వహించడం వల్ల విద్యార్థులకు అనేక అంతర్జాతీయ అవకాశాలు తెలుస్తాయన్నారు. నిర్వాహకులు, డేటాప్రో ప్రతినిధి సాయి ప్రసాద్ రెగినేని, ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ 36ఏళ్లగా తాము విద్యార్థులకు పలు సేవలందిస్తున్నామని, విదేశాల్లో విజయవంతంగా ఎదగాలనే లక్ష్యంతో స్టడీ కనెక్ట్‌ను స్థాపించామన్నారు. స్టడీ కనెక్ట్ ఎండీ ప్రసన్న కుమార్ బోడసింగు మాట్లాడుతూ, తనకు ఈ రంగంలో 22ఏళ్ల అనుభవముందని, ఇప్పటి వరకు 15వేల మందికి పైగా విద్యార్థుల్ని విదేశాలకు పంపించామన్నారు. ఇలాంటి వేదికల వల్ల విదేశీ విద్యపై విద్యార్థులకు సమగ్ర సమాచారం అందుతున్నారు.

# వైభవోపేతంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట

ఆనందపురం, మార్చి 25, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని తర్లువాడలో పునర్నిర్మాణం జరిపిన ఆలయంలో బుధవారం సీతారాముల, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం మండపారాధన, పూజలు, శేష హోమాలు, కలశస్థాపన, యంత్ర, విగ్రహ ప్రతిష్ట, దీపమాలిక ధేను దర్శనం, గజ దర్శనం, రాజదర్శనం, సర్వదర్శనం, పూర్ణాహుతి, వేద ఆశీర్వచనములు అనంతరం మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 5 వేలు మందికి అన్నదానం చేశారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తరపున టిడిపి నాయకులు చిక్కాల విజయబాబు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు, సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు, జనసేన నాయకులు మజ్జి శ్రీను, మజ్జి రమేష్ నాయుడు, మాజీ సర్పంచ్ బాలి అయ్యప్ప, బంకు రాజు, కోరాడ ఆదినారాయణ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడా పోటీలలో సాయి గణపతి విద్యార్థుల ప్రతిభ

ఆనందపురం, మార్చి 25, ప్రభాతవార్త



కేరళలోని యు కె ఎఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 13, 14 తేదీలలో నిర్వహించిన ఆల్ ఇండియా సౌత్ జోన్ నేషనల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో ఆనందపురం మండలంలోని గిడిజాలలో (విశాఖపట్నం) ఉన్న సాయి గణపతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు. చదరంగం పోటీల్లోకంప్యూటర్ సైన్స్ విద్యార్థి కే. శివ ప్రత్యూష్ అసాధారణ ఎత్తుగడలతో జాతీయ స్థాయి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని స్వర్ణ పతకంతో పాటు టోర్నమెంట్ బెస్ట్ ప్లేయర్ అవార్డును కూడా సొంతం చేసుకున్నారు. అథ్లెటిక్స్ విభాగంలో పరుగు పందాల పోటీల్లో త్రినాథ్ 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల విభాగాల్లో వరుసగా మూడు వెండి పతకాలను సాధించగా, రమేష్ 800 మీటర్లు, 1500 మీటర్ల విభాగాల్లో రెండు వెండి పతకాలను సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను విద్యాబాలన్ కళాశాల కరస్పాండెంట్ ఇ.గోపాల్, ప్రిన్సిపల్ కె.వి.ఎస్. అమరేంద్ర కుమార్, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ నాయుడు అభినందించారు.

# శ్రీ కృష్ణ ఆలయం నిర్మాణానికి శంకుస్థాపన

ఆనందపురం, మార్చి 25, ప్రభాతవార్త



ఆనందపురం మండలం రామవరంలో శ్రీకృష్ణ ఆలయం నిర్మాణానికి బుధవారం పండితులు ముక్కు శర్మ, ముక్కు రమేష్‌లు సారథ్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎర్ర పైడ్రాజు, ఎంపీటీసీ సభ్యులు గొలగాని కృష్ణ, కాకర్లపూడి సీతారామరాజు, అగరపు గంగరాజు. వైస్ ప్రెసిడెంట్ అగరపు రమణ, గణిశెట్టి పరమేశ్వరరావు, అగరపు రమణ, గండరెడ్డి చిన్నారావు, గండరెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు.

# ఘనంగా కొత్తపల్లి శ్రీహరిరాజు 13వ వర్ధంతి



గాజువాక,మార్చి 25,ప్రభాతవార్త

మాజీ రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు స్వర్గీయ కొత్తపల్లి శ్రీహరిరాజు 13వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక అన్న క్యాంటీన్‌లో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. తొలుత శ్రీహరిరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో శ్రీహరిరాజు చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లి టీడీపీ సీనియర్ నాయకురాలు కొత్తపల్లి ప్రభావతి, 58వ వార్డు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతాబత్తుల శ్రీనివాస్, రాజారావు, అరుణ, శ్రీను పాల్గొన్నారు.

# వేములవలస మార్కెట్ ఆశీలు వేలంపాట వాయిదా

ఆనందపురం, మార్చి 25 ప్రభాతవార్త


ఆనందపురం మండలంలోని వేములవలస రోజువారీ మార్కెట్ ఆశీలు వసూలు వేలంపాట బుధవారం నిర్వహించవలసి ఉండగా వాయిదా పడింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రఘునాథ్ బాబు మాట్లాడుతూ ఆశీలు వసూలు వేలంపాట నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసామని సాంకేతిక కారణాల వలన వాయిదా పడిందని మరలా ఈనెల 28న నిర్వహించడానికి నిర్ణయించామని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని పంచాయతీ కార్యదర్శి రఘునాథ బాబు ఈ సందర్భంగా కోరారు.

## 28న 'ఎర్త్ అవర్'లో భాగంగా నగరంలో స్వచ్ఛందంగా

# విద్యుత్ లైట్లు ఆఫ్ చేయాలని ప్రజలకు జీవీఎంసీ పిలుపు

**జీవ వైవిధ్య పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త



ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే 'ఎర్త్ అవర్ 2026' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28వ (శనివారం) తేది రాత్రి 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు అవసరం లేని విద్యుత్ దీపాలను స్వచ్ఛందంగా ఆఫ్ చేసే కార్యక్రమంలో స్వచ్ఛందంగా నగర ప్రజలందరూ పాల్గొనాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కోరారు. 2007లో వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్– ఇండియా (.డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ – ఇండియా) సంస్థ ప్రారంభించిన ఈ కార్యక్రమం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 190కి పైగా దేశాలు, ప్రాంతాలలో నిర్వహించబడుతున్న అతిపెద్ద పర్యావరణ ఉద్యమంగా మారిందని తెలిపారు. ఈ సంవత్సరం ఎర్త్ అవర్‌కు 20 సంవత్సరాలు పూర్తి కావడం ఒక విశేషం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ ఆదా, వాతావరణ మార్పులపై అవగాహన, జీవ వైవిధ్య పరిరక్షణ మరియు పర్యావరణ సంరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని తెలిపారు. జీవీఎంసీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, గృహాలలోని ప్రజలు ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛందంగా పాల్గొని విద్యుత్ లైట్లను ఆఫ్ చేయాలని కమిషనర్ సూచించారు. అలాగే నివాసిత సంక్షేమ సంఘాలు, యువత, సామాజిక, స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "భవిష్యత్ తరాల కోసం మన భూమిని కాపాడటంలో భాగంగా ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని జీవీఎంసీ కమిషనర్ పేర్కొన్నారు.

# కోరాడ గ్రామంలో ఘనంగా సీతారాముల పెళ్లిరాట మహోత్సవం



పద్మనాభం, మార్చి 25, ప్రభాతవార్త

శ్రీరామ నవమి సందర్భంగా మండలంలో కోరాడ గ్రామంలో సీతారాముల కళ్యాణపు రాట మహోత్సవంను బుధవారంను గ్రామ సర్పంచ్, మండల వైసీపీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సీతారామ ఆలయం ముందుభాగంన స్వామివారి కళ్యాణపు రాటను వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, శ్రీరామ నామంలో వేసారు. ఈ నెల 27 న ఉదయం జరగనున్న స్వామివారి కళ్యాణంను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# ఆస్తి నేరాలపై పోలీసుల ఉక్కుపాదం

**62 కేసుల ఛేదింపు -రూ.1.12 కోట్ల ఆస్తి స్వాధీనం -54 మంది అరెస్ట్.. 303 మొబైల్ ఫోన్ల రికవరీ**



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఆస్తి నేరాల నియంత్రణపై పోలీసులు దృష్టి కేంద్రీకరించారు. ఫిబ్రవరి నెలలో నమోదైన వివిధ ఆస్తి నేరాల కేసులను ప్రత్యేక బృందాలతో ఛేదించి మొత్తం 62 కేసుల్లో 54 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసులకు సంబంధించి రూ.1.12 కోట్ల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు బుధవారం నిర్వహించిన రికవరీ మేళాలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు. ఆయన ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు సాంకేతిక ఆధారాలతో కేసులను దర్యాప్తు జరిపాయి. డీసీపీ క్రైమ్స్ లతా మాధురి పర్యవేక్షణలో నిందితులను గుర్తించి 1.79 కిలోల బంగారం, 6.14 కిలోల వెండి, రూ.7.57 లక్షల నగదు, 9 మోటార్‌సైకిళ్లు, 3 ఆటోలు, ఒక మహీంద్రా వ్యాన్, 303 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఛేదించిన కేసుల్లో హత్య కోసం దోపిడీ ఒకటి, పగటిపూట ఇళ్ల చోరీలు రెండు, రాత్రిపూట ఇళ్ల చోరీలు 24, గొలుసు లాక్కెళ్లిన కేసులు మూడు, ద్విచక్రవాహన చోరీలు తొమ్మిది, ఆటో చోరీలు మూడు, వ్యాన్ చోరీ ఒకటి, సాధారణ చోరీలు 19 ఉన్నాయి.



**మిస్సింగ్ మొబైళ్ల గుర్తింపు**

సీఈఐఆర్ ద్వారా ఫిబ్రవరిలో 301 మిస్సింగ్ మొబైల్ ఫోన్లు రికవరీ చేశారు. వీటి విలువ రూ.45.15 లక్షలు. ఇప్పటివరకు మొత్తం 9596 మొబైల్ ఫోన్లు గుర్తించి యజమానులకు అందజేసినట్లు తెలిపారు. వీటి మొత్తం విలువ రూ.14.39 కోట్లు.

**నివారణ చర్యలు**

నేరాల నియంత్రణలో భాగంగా నగరంలో 239 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 198 అవగాహన సమావేశాలు నిర్వహించారు. క్రైమ్ ప్రోన్ ప్రాంతాల్లో ప్రత్యేక గస్తీ, డ్రోన్ పర్యవేక్షణ కొనసాగుతోందని సీపీ బాగ్చి తెలిపారు.

# కణితిలో వైభవంగా 'రాముల వారి పెళ్లిరాట'



గాజువాక,మార్చి 25,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలోని కణితి కళింగ వీధి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్థానిక శ్రీ గణపతి సాయినాథ్ సహిత అభయ కోదండ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 'పెళ్లిరాట' మహోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. సన్నాయి మేళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ కమిటీ సభ్యులు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకుని తెల్లవారుజామున 4 గంటల నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం లోక కల్యాణార్థం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కనులపండువగా జరుగుతుందని, భక్తులందరికీ భారీ అన్నసమారాధన ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ వేడుకలో వైకాపా వార్డు అధ్యక్షుడు బొడ్డ గోవింద్‌తో పాటు ప్రగడ శ్రీనివాస్, శంకర్రావు, వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.

# సిటీ పోలీస్ జట్టుకు ఘన విజయం

## హెచ్ఎస్ఎల్‌పై 113 పరుగుల తేడాతో ఆధిపత్యం

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



విశాఖపట్నం సిటీ పోలీస్ క్రికెట్ జట్టు ఇన్స్టిట్యూషనల్ లీగ్ టోర్నమెంట్‌లో మరో విజయం నమోదు చేసింది. విశాఖపట్నం జిల్లా క్రికెటర్ అసోసియేషన్ నిర్వహిస్తున్న పోటీల్లో భాగంగా గాజువాక జింక్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ జట్టుపై 113 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన సిటీ పోలీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసింది. టి. ఉమా మహేశ్వరరావు 36 బంతుల్లో 43 పరుగులు చేయగా, వి. త్రినాధ్ 31 బంతుల్లో 39 పరుగులతో జట్టుకు మంచి ఆరంభం అందించారు.156 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హెచ్ఎస్ఎల్ జట్టు సిటీ పోలీస్ బౌలర్ల ధాటికి తట్టుకోలేక 10.1 ఓవర్లలో 42 పరుగులకే ఆలౌటైంది. ఎన్. వంశీకృష్ణ చేసిన 12 పరుగులు మాత్రమే ఆ జట్టులో గరిష్ఠ స్కోరుగా నిలిచాయి.సిటీ పోలీస్ బౌలర్లలో ఎల్. శ్రీను 3 వికెట్లు పడగొట్టగా, పి. హేమసుందర్ 3 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

# తునిపాలం గ్రామంలో భక్తి శ్రద్ధలతో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ



పద్మనాభం, మార్చి 25, ప్రభాతవార్త

మండలంలో తునిపాలం గ్రామంలో ఉన్న రామాలయంలో సీతారాములు విగ్రహాల ప్రతిష్ఠ, పూర్ణ కలశం ప్రతిష్ఠాపన కార్యక్రమాలను గ్రామ ప్రజలు బుదవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. అయితే గత ముప్పై సంవత్సరాల నుండి ఆలయంలో విగ్రహాలు లేక సీతారాముల చిత్రపటానికి పూజలు చేసేవారు.దీంతో ఎంపీపీ రాంబాబు, గ్రామ సర్పంచ్ సన్యాసమ్మ సత్యనారాయణ స్పందిస్తూ ఇచ్చిన నూతన విగ్రహాలను, ఆలయంపై పూర్ణ కలశను అర్చకులు సామవేదం సీతారామయ్య వైదిక బృందం వేదమంత్రాల మద్య ప్రతిష్ఠించారు. ముందుగా గణపతిపూజ, పుణ్యాహవచనం, మండపారాదన పూజలు చేసారు. అయితే ముప్పై సంవత్సరాల నాటి కళ నేడు వేరందని గ్రామ ప్రజలు రాంబాబు,సత్యనారాయణలను ఘనంగా సత్కరించారు.

# ఏప్రిల్ 10న విశాఖ బార్ అసోసియేషన్ ఎన్నికలు

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



విశాఖ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏప్రిల్ 10న జరగనున్నాయని అసోసియేషన్ అధ్యక్ష సెక్రటరీలు ఎం కే శ్రీనివాస్, ఎల్పి నాయుడు తెలిపారు. ఈ మేరకు బుధవారం జిల్లా కోర్టులో వారు మీడియాతో మాట్లాడుతూ విశాఖ బార్ ఎన్నికల నిర్వహణ ఏ ప్రభాకర్ రెడ్డి చేపడుతున్నారని తెలిపారు. నేడు నామినేషన్ స్వీకరణకు ఆఖరి తేదీ పలువురు నామినేషన్ దాఖలు చేశారని వెల్లడించారు. ఎలక్షన్ ఆఫీసర్ ఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 28న అభ్యర్థుల లిస్టు ప్రకటిస్తామని, ఈనెల 30వ తేదీ లోపు విత్ డ్రావెల్ చేసుకునే అవకాశం ఉందని, ఏప్రిల్ 10వ తేదీన ఎన్నికల జరగనున్నాయని ఎన్నికల సజావుగా జరిగేందుకు న్యాయవాదులు అందరూ సహకరించాలని కోరారు. ఇదిలా ఉండగా నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి ఆఖరి తేదీ కావడంతో అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు ఇవ్వడంతో విశాఖ బార్ అసోసియేషన్ హడావిడిగా మారింది.

# డ్రగ్స్ నిర్మూలనకు కట్టుదిట్టమైన కార్యాచరణ

## - కలెక్టర్, సీపీ సమక్షంలో ఎన్సిఓఆర్డి సమావేశం

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



విశాఖ జిల్లాలో గంజాయి, సింథటిక్ డ్రగ్స్, సెమీ సింథటిక్ మత్తు పదార్థాల రవాణా పూర్తిస్థాయిలో అరికట్టేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేందర ప్రసాద్, నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఎన్సిఓఆర్డి సమావేశం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ, పోలీసు, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, విద్య, వైద్య, కస్టమ్స్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, పోర్టు, ఈగల్, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో నార్కోటిక్ పదార్థాల రవాణాను పూర్తిగా నిర్మూలించేందుకు శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. పాఠశాలలు, కళాశాలల్లో యువతను మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచేందుకు ఈగల్ బృందాలు, ఈగల్ క్లబ్‌ల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. నగరంలో ఉన్న వ్యసన విముక్తి కేంద్రాల పనితీరు, వాటి బలోపేతంపై కూడా చర్చించారు.రైల్వే స్టేషన్ల వద్ద లగేజీ స్కానింగ్ యంత్రాల ఏర్పాటు, నిర్మానుష్య ప్రాంతాల్లో పొదల తొలగింపు, వీధి దీపాల ఏర్పాటు, అనుమానిత ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై కార్యాచరణ రూపొందించారు.

# ట్రాఫిక్‌లో కాసుల దందా!

**నియంత్రణ కంటే చలానాలే లక్ష్యమా? -రద్దీ కూడళ్లలో వాహనదారుల నరకయాతన -సీపీ శంఖబ్రత బాగ్చి దృష్టి సారించాలి**



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్నా, నియంత్రణపై దృష్టి పెట్టాల్సిన కొందరు ట్రాఫిక్ పోలీసులు జరిమానాల వేటలోనే ఎక్కువగా కనిపిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మధురవాడ మార్కెట్, కార్ షెడ్, మిథిలాపురి––ఉడా కాలనీ రోడ్, కొమ్మాది, హనుమంతవాక, ఇసుకతోట, మద్దిలపాలెం, జగదాంబ, సిరిపురం, అక్కయ్యపాలెం, పూర్ణ మార్కెట్, ఎన్ఏడి, గాజువాక, గోపాలపట్నం, పెందుర్తి, ఆనందపురం, భీమిలి తదితర ప్రధాన కూడళ్లలో రోజూ ట్రాఫిక్ నిలిచిపోతున్నా, సరైన నియంత్రణ చర్యలు కనిపించడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్లపై వాహనాలు గంటల తరబడి నిలిచిపోయినా పట్టించుకోకుండా, సాధారణ వాహనదారులు రెండు నిమిషాలు రోడ్డు పక్కన ఆపితే చాలు రాంగ్ పార్కింగ్ పేరుతో ఫొటోలు తీసి ఆన్‌లైన్ చలానాలు విధిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ క్లియరెన్స్ కంటే సెల్‌ఫోన్ చేతబట్టి ఫొటోలు తీయడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు నిర్దేశించిన టార్గెట్లను అధిగమించేందుకు నెలలో ఇన్ని చలానాలు, ఇన్ని డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయాలనే ఒత్తిడి ఉండటంతో కొందరు వక్రమార్గాల్లోకి వెళ్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

**మామూళ్ల మత్తు.. నియంత్రణకు నిర్లక్ష్యం**

షాపులు, దుకాణాలు, తోపుడుబండ్ల వ్యాపారుల నుంచి అలాగే కమర్షియల్ వాహన యజమానుల నుంచి నెలవారీ కొందరు ట్రాఫిక్ పోలీసులు మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా నగరంలో వినిపిస్తున్నాయి. ప్రధాన రహదారుల పక్కన వాణిజ్య సంస్థల ముందు ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్క్ చేసినా చర్యలు తీసుకోకపోవడం వెనుక ఈ వ్యవహారాలే కారణమని స్థానికులు అంటున్నారు. పండుగలు, పరీక్షలు, విఐపీ–వీవీఐపీ పర్యటనలు, ధర్నాలు, రోడ్‌షోలు, సినీతారల కార్యక్రమాల సమయంలో పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతోంది.జగదాంబ, సిరిపురం, మద్దిలపాలెం, ఎన్ఏడి, గాజువాక వంటి ప్రాంతాల్లో పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ పూర్తిగా స్తంభిస్తున్నా, ముందస్తు మార్గదర్శకాలు, డైవర్షన్లు, పార్కింగ్ నియంత్రణపై సరైన చర్యలు కనిపించడం లేదని వాహనదారులు చెబుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కాలేజీలు, ఆసుపత్రుల సమీపాల్లో కూడా వాహనాల రద్దీ తీవ్రంగా ఉంటున్నా, సిబ్బంది కొరత పేరుతో పర్యవేక్షణ బలహీనంగా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**సీపీ శంఖబ్రత బాగ్చి జోక్యం అవసరం**

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పనిసరిగా ఉండాలనే అభిప్రాయం ఉన్నప్పటికీ, నియంత్రణ కంటే జరిమానాలే పరమావధిగా మారకూడదని నగరవాసులు సూచిస్తున్నారు. పరిస్థితిపై నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చితో పాటు ఉన్నతాధికారులు దృష్టి సారించి, రద్దీ కూడళ్లలో ప్రత్యేక పర్యవేక్షణ, పార్కింగ్ నియంత్రణ, ఫీల్డ్ స్థాయి బాధ్యతలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# కృష్ణాపురం నూతన కాలనీలో మంచినీటి బోరును ఏర్పాటు చేసిన అబ్రహం

పద్మనాభం, మార్చి 25, ప్రభాతవార్త



మండలంలో కృష్ణాపురం గ్రామంలో ఉన్న నూతన కాలనీ ప్రజలు దాహార్తిని తీర్చడానికి సొంత నిధులు సుమారు లక్ష రూపాయల వ్యయంతో బుధవారం మండల కోఆప్షన్ సభ్యులు దున్న అబ్రహం మంచినీటి బోరును ఏర్పాటు చేసారు. కాలనీ ప్రజలు కోరిన మేరకు ఈ బోరును కొట్టించినట్లు అబ్రహం చెప్పారు. అలాగే గతంలో పలు గ్రామాలలో కూడా మంచినీటి బోర్లను కొట్టించినట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ బొడ్డ శ్రీను, నాయకులు అన్నమయ్య పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో అష్టబంధన మహా కుంభాభిషేక వేడుక



విశాఖపట్నం, మార్చ్ 25, ప్రభాతవార్త

శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్రస్వామి, శ్రీ రమా సమేతసత్యనారాయణ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాగణపతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ మహాదేవ స్పటిక లింగం, ధ్వజస్థంభ విమాన గోపుర జీర్ణోద్ధారణ అష్టబంధన మహా కుంభాభిషేక మహోత్సవం ఘనంగా జరిగింది. కైలాసపురం శాంతినగర్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ సముదాయం వేదికలో సీతారామచంద్ర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా జరుగుతున్నాయి. 28వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి, ట్రస్ట్ చైర్మన్ గండేటి రాంబాబు తెలియజేశారు. ఎంతో పురాతనమైన ఈ దేవాలయం శిధిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు, దాతలు సహాయంతో ఇటీవల పునర్నిర్మాణం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆగమ పండితులు, పాంచరాత్రాగమ ప్రవర కె. శ్రీకాంతచార్యులు,ఆలయ ప్రధాన అర్చకులు గుదిమెళ్ళ తిరుమల రామాచార్యులు ఆగమ ప్రవర ఆధ్వర్యంలో ఈ సీతారామచంద్ర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించారు. 27న ఉదయం సుప్రభాత సేవ, ప్రాతఃకాల ఆరాధన, విశేష పూజ, పంచామృతాభిషేకం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం ఉదయం 11:30 కు అభిజిత్ లగ్నమునందు నిర్వహించడం జరుగుతుందన్నారు. 28న శనివారం విశేష కార్యక్రమాలు, సాయంకాలం విష్ణు సహస్రనామార్చన, ఆరాధన, తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కి రాజకీయ ప్రముఖులతో పాటు స్థానిక గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తొలిసారిగా కేర్ లో అత్యాధునిక పద్ధతిలో మోకాలి మార్పిడి శస్త్రచికిత్స ప్రారంభం

ఆరిలోవ, మార్చి 25, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ లోనే కేర్ హాస్పిటల్స్ తొలిసారిగా మీడియల్ స్టెబిలైజ్డ్ (మీడియల్ పివట్) మోకాలి ఇంప్లాంట్ డిజైన్‌ను ఆధునిక రోబోటిక్ సర్జరీతో కలిపి ప్రారంభించింది. ఇది రాష్ట్రంలో జాయింట్ రీప్లేస్‌మెంట్ చికిత్సలో ఒక కీలక ముందడుగు. ప్రముఖ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జన్ డా.రవిచంద్ర వట్టిపల్లి నాయకత్వంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. భారతదేశంలో 50 ఏళ్లు దాటిన ప్రతి నలుగురిలో ఒకరికి మోకాలి ఆస్టియోఆర్థ్రైటిస్ లక్షణాలు కనిపిస్తున్నాయి. సాంప్రదాయ మోకాలి ఇంప్లాంట్లతో పోలిస్తే మీడియల్ స్టెబిలైజ్డ్ డిజైన్ సహజ మోకాలి కదలికను అనుకరిస్తుంది. మోకాలి లోపలి భాగాన్ని స్థిరంగా ఉంచుతూ, బయటి భాగంలో నియంత్రిత కదలికను అనుమతిస్తుంది. రోబోటిక్ సాంకేతికతతో కలిపినప్పుడు మిల్లీమీటర్ కన్నా తక్కువ స్థాయిలో ఖచ్చితత్వం సాధ్యమవుతుంది. శస్త్రచికిత్స సమయంలో కండరాలు, లిగమెంట్ల సమతుల్యతను తక్షణమే అంచనా వేసి సరిచేయడం, సరైన అమరిక ప్రణాళిక రూపొందించడం, నడిచేటప్పుడు, మెట్లు ఎక్కేటప్పుడు మెరుగైన స్థిరత్వం పొందడం వంటి ప్రయోజనాలు ఉంటాయి. ఈ సందర్భంగా డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి మాట్లాడుతూ ఆధునిక మోకాలి మార్పిడి శస్త్రచికిత్స లక్ష్యం కేవలం నొప్పి తగ్గించడం మాత్రమే కాదు. సహజ కదలిక, స్థిరత్వం, దీర్ఘకాల పనితీరు కల్పించడం కూడా ముఖ్యమేనని, మీడియల్ స్టెబిలైజ్డ్ విధానాన్ని రోబోటిక్ నిర్దిష్టతతో అమలు చేస్తే సహజ మోకాలి నిర్మాణాన్ని మరింత సమర్థంగా పునరుద్ధరించగలం. దీని వల్ల రోగులకు రోజువారీ పనుల్లో నమ్మకం పెరుగుతుందని, సమతుల్యత మెరుగవుతుంది, సహజమైన అనుభూతి లభిస్తుందన్నారు. కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గార్లపాటి సుకేష్ రెడ్డి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రోగులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన, ఆధారిత వైద్య సాంకేతికతను అందించడమే మా లక్ష్యం. మెడియల్ స్టెబిలైజ్డ్ రోబోటిక్ మోకాలి మార్పిడి కార్యక్రమం ప్రారంభం మా ఆధునిక సాంకేతికత, వైద్య నైపుణ్యం, రోగి కేంద్రిత సేవల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం. విశాఖపట్నాన్ని ఆధునిక రోబోటిక్ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సల కేంద్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం," అని తెలిపారు.

# అక్రమ మానవ రవాణాను నిరోధించడంలో ప్రజలు భాగస్వాములు కావాలి..

పద్మనాభం, మార్చి 25, ప్రభాతవార్త

సమాజంలో పెచ్చుమీరుతున్న అక్రమ మానవ రవాణాను అడ్డుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలని వెలుగు ఎపిఎం బండారు వెంకటరమణ అన్నారు.బుధవారం వెలుగు కార్యాలయంలో పిడి ఆదేశాలు మేరకు హైదరాబాదు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విఒఎలకి ఏర్పాటు చేసిన మానవ అక్రమ రావాణాపైన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ మానవ అక్రమ రవాణా ప్రపంచంలో పెద్ద నేరంగా మారిందని,దీనికి అమయిక మహిళలు గురవుతున్నారని అన్నారు. ప్రజ్వల సంస్థ సీనియర్ కోఆర్డినేటరు శావ్యశృతి మాట్లాడుతూ ఈ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే ఆడపిల్లలను రక్షించుకోవచ్చునని, ఈ సంస్థ ద్వారా 32 వేల మంది ఆడపిల్లను రక్షించారన్నారు.గ్రామాలలో వి ఒ ఎ లు ప్రజలకి దీనిపైన అవగాహన కల్పించాలని కోరారు.



ong-10_ong-10.qxd 3/25/2026 11:35 PM Page 1






# సమన్వయంతో పనిచేసి డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చాలి

**- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కఠిన చర్యలతో గంజాయి,డ్రగ్స్ నియంత్రణ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి మార్చి 25 (ప్రభాతవార్త);** డ్రగ్స్,గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి అనకాపల్లి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాలు గంజాయి నియంత్రణ చర్యలు, నార్కో కో ఆర్డినేషన్ సెంటర్ (ఎన్ సి ఓ ఆర్ డి ) అవగాహన కార్యక్రమాలకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ల తో కలిసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా కేంద్ర ఎన్టీఆర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో డీఅడిక్షన్ సెంటర్ పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు అక్రమంగా టొబాకో ఉత్పత్తులు సరఫరా చేస్తున్న వారిపై టాక్స్, ఫుడ్ సేఫ్టీ, పోలీస్, ఈగల్ ఇతర శాఖలు కలిసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో గంజాయి లేదా డ్రగ్స్ కి సంబంధించిన ఏవైనా సమాచారం తెలిసినట్లయితే టోల్ ఫ్రీ నంబర్ 1972కు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కమిటీలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గంజాయి రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు.



విద్యా సంస్థ ల్లో ఈగల్ క్లబ్‌లను ఏర్పాటు చేసి, విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని, గంజాయి వినియోగం లేదా విక్రయాలపై వెంటనే సమాచారం అందించాలని చెప్పారు. జిల్లాలో అన్ని విద్యా సంస్థల్లో కేవలం ప్రసంగాలు మాత్రమే కాకుండా డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ వంటి కార్యక్రమాలను కూడా నిరంతరం నిర్వహించాలని డిఈఓ , విద్యాసంస్థల యాజమాన్యాలను ఆదేశాలు జారీ చేశారు. రైల్వే స్టేషన్, రైళ్లలో బస్టాండ్ లలో నిరంతరం గస్తీ నిర్వహించాలని పోలీస్, ఎక్సయిజ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో క్రమం తప్పకుండ నశా ముక్త్ భారత్ కార్యక్రమాలను చేపట్టాలని, ప్రతి హాస్టల్ లలో డ్రగ్స్ గంజాయి వలన కలిగే అనర్థాల పై అవగహన కల్పించాలని, పోస్టర్ లను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా నిరోధానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో తనిఖీలు చేపట్టి రోజువారీగా కేసులు నమోదు చేస్తున్నాయని తెలిపారు. జిల్లాలో ప్రధానంగా నర్సీపట్నం మండలం డౌనూరు, వి మాడుగుల మండలం తాడిపర్తి, చిడికాడ మండలం కోనాం, డౌనూరు, కేడిపేట మండలం భీమవరం, దేవరపల్లి మండలం శ్రీరాంపురం ప్రాంతాల్లో శాశ్వత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, జిల్లా వ్యాప్తంగా 38 వాహన తనిఖీ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైల్వే మార్గాల ద్వారా గంజాయి రవాణా అధికంగా జరుగుతున్నందున, రైల్వేస్టేషన్, రైళ్ల పై ప్రత్యేక నిఘా ఉంచి అనుమానితులను తనిఖీ చేయాలని సూచించారు. ఈ 202526 సంవత్సరానికి సంబందించి ఇప్పటివరకు 158 కేసులు నమోదై, 492 మందిని అరెస్ట్ చేసి, 9,726 కేజీల గంజాయి, 145 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. సమావేశంలో జిల్లా ఎక్సయిజ్ అధికారి వి.సుధీర్, డి.అర్వో. వై.సత్యన్నారాయణ రావు, జిల్లా రవాణా, ప్రజా రవాణా, వ్యవసాయ, విద్యా, అటవీ, వెనుకబడిన, గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖల జిల్లా స్థాయి అధికారులు, అనకాపల్లి ఆర్డీఓ, డిఎస్పీ లు షేక్ అయిషా, ఎం.శ్రావణి, రైల్వే, జి ఆర్ పి, ఈగల్ శాఖల పోలీసులు, తదితరులు పాల్గొన్నారు

## వాడవాడలా ఘనంగా సీతారాముల కళ్యాణం రాట మహోత్సవం

**అనకాపల్లి మార్చి 25 :(ప్రభాతవార్త)** శ్రీరామ నవమి వేడుకలు లో భాగంగా బుధవారం అనకాపల్లి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రామాలయాలు వద్ద ఈనెల 27న అత్యంత వైభవంగా నిర్వహించనున్న సీతారాముల కళ్యాణం మహోత్సవం సందర్భంగా స్వామివారి కళ్యాణం రాట మహోత్సవం ఘనంగా జరిగింది. మెయిన్ రోడ్ చిన్న బజార్ వద్దలో కొలువైన శ్రీ సీతారామ శ్రీరామ నవమి పెళ్లిరాట మహోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా పిళ్లిరాటకు ప్రత్యేక పూజలు చేసి వేశారు. ఈ నెల 27న సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. గవరపాలెం శ్రీ పెదరామ స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా స్వామివారి కళ్యాణరాట మహోత్సవాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ , మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు సతీమణి పద్మావతి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేళతాళాలతో శాస్త్రోక్తంగా రాట మహోత్సవాన్ని నిర్వహించారు. దేమునీగుమ్మం శ్రీ సీతారామ సేవా సంఘం ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకల్లో భాగంగా సప్తమి బుధవారం కళ్యాణ రాట వేయడం జరిగిందని దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు, శ్రీరామదాసు గోవిందరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఇలా పూడిమడక రోడ్డు రామాలయం, వేల్పుల వీధి, గాంధీనగరం, కొత్తూరు, తుమ్మపాల, తదితర ప్రాంతాల్లో శ్రీరామనవమి వేడుకలు ఈనెల 27న ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయా ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.





## ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లను కలిసిన కూటమి నాయకులు.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మండలంలోని రాజయ్యపేట చందనాడ ప్రాంతంలో జరిగిన స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి వచ్చిన సందర్భంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో కూటమి నాయకులు కలిశారు. హెలికాప్టర్ వద్ద రాష్ట్ర హోం మంత్రి అనిత ఒక్కొక్కరిని పరిచయం చేస్తూ వారు పార్టీ కోసం చేస్తున్న కృషిని తెలియజేశారు. కలిసిన వారిలో పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, సర్పంచ్ ప్రగడ వీరబాబు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరి శ్రీనివాసరావు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ తదితరులు ఉన్నారు.







## అభివృద్ధి పనులు ప్రారంభం

**(నక్కపల్లి, ప్రభాతవార్త)** మండలం లోని జానకయ్య పేట గ్రామంలో బుధవారం కూటమి నాయకులంతా కలిసి నూతనంగా నిర్మాణం చేసిన రోడ్డు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు టిడిపి నాయకులు కురుందాసు సింహాచలం, ఎక్స్ జెడ్ పి టి సి కురందాసు నూకరాజు , జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, దేవర బాబు,జి .మొలి ,శ్రీను , కురందాసు నానాజీ, దేవర రామకృష్ణ , దేవర అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకార లబ్ధిదారుల జాబితా విచారణ.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)** వేటనిషేధిత సమయంలో మత్స్యకారులకు నిర్ణయించిన జీవన భృతిని అందజేయించే ప్రక్రియలో భాగంగా లబ్ధిదారుల వారీగా గ్రామాల్లో విచారణ మొదలైంది. మత్స్య శాఖ ఆధ్వర్యంలో మండల లోని సముద్ర తీర ప్రాంతంలో ఉన్న గ్రామాల్లో వివరాలు సేకరిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర హోం విపత్తుల నిర్వహణ శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు రాజయ్యపేట, బోయపాడు గ్రామంలో ఏదైతే ఏప్రిల్ 15 నుండి జూన్15 తేదీ వరకు వేట నిషేధం సమయం కాబట్టి ముందుగానే మత్స్యశాఖ అధికారులు, రాజయ్యపేట సచివాలయం సిబ్బంది శివాజీ, సాగర మిత్ర టీం సభ్యులు నాగమణి, రజిని, జ్యోతి, ఆధ్వర్యంలో రాజయ్యపేట బోయపాడు, గ్రామాల్లో మత్స్యకారుల బోట్లు లైసెన్స్ పరిశీలన చేయడం మొదలుపెట్టారు. గ్రామాల్లో ఈ పరిశీలన మొదలైందని మత్స్య శాఖ అధికారులు తెలిపారు. మత్స్యకారుల వివరాలు సేకరించేందుకు ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, యూనిట్ ఇంచార్జ్ వాసుపల్లి శివాజీ, నక్కపల్లి మండలం ప్రధాన కార్యదర్శి బొంది గుర్రన్న, ఐటీడీపీ అనకాపల్లి జిల్లా కమిటి సభ్యులు మడదా రాంబాబు, మైలపల్లి సత్యారావు, బోట్లు ఓనర్స్ పాల్గొన్నారు.





## ప్రభుత్వ న్యాయవాదిగా కోరుబిల్లి రోజా

**అనకాపల్లి రూరల్ మార్చి 25 :(ప్రభాతవార్త)** అనకాపల్లి 10 వ అదనపు జిల్లా కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా కోరిబిల్లి రోజా బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం నుంచి ఇటీవలే ఉత్తర్వులు అందుకోగా బుధవారం బాధ్యతలు అందుకున్నారు. ప్రభుత్వం తరుపున సివిల్ వివాదాల కేసుల్లో వాదనలు వినిపిస్తారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ఆమెను అభినందించారు



## వెంకటేష్ బాగున్నావా.. పలకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు .!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)** మండలంలోని రాజయ్యపేట చందనాడ గ్రామాల సరిహద్దుల మధ్యలో అత్యంత ప్రతిష్టాత్మక నిర్మాణం చేపట్టపడుతున్న స్టీల్ ప్లాంట్ పూజా కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఎ లిప్యాడ్ వద్ద రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఎదురయ్యారు. ఆ సమయంలో వెంకటేష్ ను చూసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వెంకటేష్ బాగున్నావా.. అంటూ పలకరించారు. మీ దీవెనలు.. మా హోంమంత్రి అనితమ్మ ఆశీస్సులు.. ఉండబట్టి నేను, నా కుటుంబం సంతోషంగా ఉన్నానని, నా కోరిక తీరిందని, ముఖ్యమంత్రిగా మిమ్మల్ని చూడాలని మంత్రిగా అనితమ్మ ను మా నియోజకవర్గంలో చూడాలని ఆశపడ్డ ఆశను దేవుడు తీర్చాడు.. తద్వారా మీరు ఆశీర్వదించారని వెంకటేష్ అన్నారు. ఆ సమయంలో వెంకటేష్ పార్టీ కోసం నియోజకవర్గంలో చేస్తున్న అనేకమైన కార్యక్రమాలు ఇటీవల చేపడుతున్న సేవా కార్యక్రమాలు ముఖ్యమంత్రికి తెలియజేశారు. మీకు మంచి భవిష్యత్తు ఉందంటూ పార్టీ కోసం కష్టపడమని భుజం తట్టి ప్రోత్సహించారు. ఈ జన్మకి మీ రుణము అనితమ్మ రుణం తీర్చుకోలేనని వెంకటేష్ అన్నారు.



## ఘనంగా సీతారాముల కళ్యాణ పెళ్లిరాట మహోత్సవం..

**ఎలమంచిలి మార్చి 25, ప్రభాతవార్త:** పట్టణములోని రామ్ నగర్ లో గల సీతారాముల ఆలయం వద్ద బుధవారం సీతారాముల కళ్యాణ పెళ్లిరాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈనెల 27వ తారీఖున శ్రీరామనవ సందర్భంగా ఆలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం చేసేందుకు భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ నిర్వహణ తెలిపారు. ఈ సందర్భంగా రామాలయం వద్ద తాటాకుల పందిరి, మామిడి తోరణాలు అలంకరణ పనిలో భక్తులు నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొటారు శ్రీనివాసరావు, ఉదయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ పడాల కావ్య శ్రీనివాస్, పెంటయ్య భక్తులు పాల్గొన్నారు.




## ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట..

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పల్లా**

**అగనంపూడి ప్రభాతవార్త**

జీవీఎంసీ 85 వ వార్డు పినమడక రామాలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవం పట్ల అందరూ ఆకర్షితుల అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కార్పొరేటర్ ఎల్లపు వరలక్ష్మి ప్రసాదు, వార్డు అధ్యక్షులు దశంద్ర, సోమశేఖర్, స్థానిక నాయకులు, అండి బోయిన మంగరాజు, కడవల వెంకటరమణ, బంధం ధన బాబు, చందు రమేష్, ప్రజలు పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**(రాంబిల్లి మార్చి 25 ప్రభాతవార్త)** రాంబిల్లి మండలం మామిడివాడ గ్రామం లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఎలమంచిలి నియోజక వర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పరిశీలించారు, ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ నిధులు ద్వారా సుమారు 1.85 మీటర్లు పొడవున రూ 8.40 లక్షల ఖర్చుతో నిర్మించిన సిసి రోడ్డు ను ఆయన బుధవారం పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను స్వయంగా పరిశీలించారు, పలు గ్రామాల్లో నిర్మించిన రహదారులను ఆయన సమగ్రంగా పరిశీలించి పనులు నాణ్యత పై అధికారులతో చర్చించారు, ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించడం కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు, సిసి రోడ్ల నిర్మాణం ద్వారా వర్షాకాలంలో మట్టి రోడ్ల సమస్యలు తొలగిపోతాయని దీర్ఘకాలం పాటు మన్నికైన రహదారులు అందుబాటులో ఉంటాయని చెప్పారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.





## శ్రీరామనవమికి గ్రామాల్లో ఏర్పాట్లు.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)** శ్రీరామనవమి సందర్భంగా గ్రామాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా పూజా కార్యక్రమం నిర్వహించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. పలు ఆలయాల్లో భజన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆలయాల వద్ద చలువ పందెర్లు ఏర్పాటు చేశారు భారీ విద్యుత్ అలంకరణలు తో గ్రామాలు కలకలాడుతున్నాయి. ఏడు రోజులు పాటు భజన కార్యక్రమాలు ఉపమాక శివాలయంలో ప్రారంభమయ్యాయి .ఇదిలా ఉండగా నక్కపల్లి పట్టణం బండారు పేటలో ఉన్న రామాలయం వద్ద శ్రీరాములు వారి కల్యాణోత్సవరాటను భక్తిశ్రద్ధలతో బుధవారం వేశారు. భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వైభవంగా మరిడి మాంబా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ..

**కశింకోట, మార్చి 24, ప్రభాతవార్త** మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మించిన ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా మరిడీమాంబా అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. రెండురోజుల పాటు భక్తుల కోలాహలం, విశేష పూజలు, హోమాలతో ప్రతిష్ఠించారు. ఈ ఉత్సవాల్లో గణపతి పూజ, చండీ హోమం, వాస్తు పూజ, యాగశాల ప్రవేశం, మూర్తి ధ్యానం, ఆధివాసం వంటి శాస్త్రీయ కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు, అర్చకులు శిలా విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేస్తారు. సువర్ణ, యంత్ర ప్రతిష్ఠల అనంతరం అమ్మవారిని భక్తుల దర్శనార్థం అభిముఖంగా ఏర్పాటు చేశారు. మహిళలు కలశాలతో ఆధ్యాత్మిక శోభాయాత్రలు (శోభాయాత్ర) నిర్వహించారు.భజనలు, ప్రత్యేక పూజలు చేసారు. గ్రామస్థులు, దాతల సహకారంతో నూతన ఆలయాన్ని అందంగా నిర్మించి, విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమాలకు పరిసర గ్రామాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి, అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అమ్మవారిని మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, అనకాపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామకృష్ణ ( రాంకీ ), రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దాడి రత్నాకర్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాయల మురళీధర్, మండల టీడీపి అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నగంటి అప్పారావు, విమల ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ డైరెక్టర్ ఎస్.కె సలీం, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణ మూర్తి,మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, కశింకోట పిఎసిఎస్ చైర్మన్ సిదిరెడ్డి శ్రీనివాసరావు,విజయ్ అతిథులను ఆలయ కమిటీ నిర్వాహకులు చిన్ని కోటేశ్వరరావు,పొన్నం రమణలు సత్కరించారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని అతిథులు ప్రారంభించారు. కూటమి నాయకులు గల్లా రాజు, ఉల్లింగల రమేష్, అయినాల నాయుడు, పక్కుర్తి సంతోష్,మండల ఎంపీపీ కలగ లక్ష్మీ గున్నయ్య నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు చిన్ని వల్లభ నారాయణరావు,చిన్ని సన్యాసి నాయుడు,లగిశెట్టి గణేష్, చిన్ని రాజీవ్, కరణం శ్రీను ఉన్నారు.





## హోం మంత్రి అనిత పుట్టినరోజు వేడుకల్లో జనసేన నేత" "బోడపాటి"

**(నక్కపల్లి, ప్రభాతవార్త)** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, పారామెడికల్ జాతీయ ఉపాధ్యక్షులు బోడపాటి శివ దత్ పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవుడు సంపూర్ణ ఆరోగ్య ప్రసాదించాలని కోరారు. ఆయనతోపాటు పలువురు యువకులు, మహిళలు, శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు ,మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరు శ్రీనివాసరావు, తదితరులు గజమాలతో సత్కరించారు.





## గ్రునిపూడిలో నేత్రపర్వంగా సీతా, రామ విగ్రహా ప్రతిష్ట

## నూతన ఆలయంలో కల్యాణోత్సవం.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)** మండలంలోని గునిపూడి గ్రామంలో పురాతనమైన రామాలయాన్ని పున నిర్మాణం చేశారు . ఈ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు మూడు రోజుల పాటు ఘనంగా జరిగాయి. బుధవారం ఉదయం ఆలయంలో సీతా, రామ, లక్ష్మణ, సమేత ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ట, కలశ స్థాపన కార్యక్రమాలు భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. వేదపండితుడు జీ. కూర్మాచార్యులు, అర్చకులు తిరుమల శ్రీనివాసాచార్యులు, సంపత్ కుమార్, సాయిసందీప్ పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. అనంతరం సీతా,రాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. గునిపూడికి చెందిన అయినంపూడి కుటుంబీకులు అయినంపూడి బాబు (పేర్రాజు), అయినంపూడి మణిరాజు, సురేష్ రాజు ల తదితరుల ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ,గొర్ల గోవిందు తదితరులు దర్శించుకున్నారు.





ong-11._ong-11.qxd 3/25/2026 11:36 PM Page 1







## జిల్లాలో రహదారుల నిర్మాణానికి అటవీ శాఖ, పర్యావరణ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలి

- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరుమార్చి25 ప్రభాతవార్త



జిల్లా సమగ్ర అభివృద్ధికి, పర్యాటకానికి మరింత ఊతమిచ్చేందుకు రహదారుల, సెల్ టవర్ల నిర్మాణానికి అటవీ, పర్యావరణ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని అటవీ, రెవెన్యూ ఇంజనీరింగ్ శాఖ అధికారులను జిల్లా స్థాయి కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుమతులకై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్నటువంటి రహదారుల నిర్మాణాలకు అటవీ అధికారులు అనుమతులు మంజూరు చేయాలన్నారు. అనుమతులు మంజూరైన వెంటనే పనులు త్వరగా చేపట్టాలని పంచాయతీరాజ్, పి ఐ యు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేయడం వల్ల పనులు త్వరగా పూర్తవుతాయన్నారు. రహదారుల నిర్మాణాలు చేపట్టేటప్పుడు తక్కువ దూరాలకు అటవీ అనుమతులు రాని ప్రాంతాలలో రెవెన్యూ భూములను అందుబాటులో ఉంచాలన్నారు. పర్యావరణ ప్రాజెక్టులకు రహదారులను అనుసందానించేటప్పుడు అటవీ శాఖ పరిమితులకు లోబడి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలు , రాష్ట్ర రహదారులు, అంతర్గ రహదారుల నిర్మాణాలు చేపట్టడం వల్ల జిల్లా మరింతగా అభివృద్ధి చెందుతుందని మారుమూల ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలకు రవాణా సదుపాయాలు కల్పించడంతోపాటు, మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం, సంక్షేమం త్వరగా అందించగలుగుతామన్నారు. ముఖ్యంగా కిటుమల నుండి చెరువుల వేనం వరకు రహదారి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. రేవెల్ల కోట నుండి గుమ్మకోట వరకు, గాలికొండ నుండి పెదలంకల వరకు రహదారుల నిర్మాణానికి అటవీ శాఖ భూములకు ప్రత్యామ్నాయంగా రెవెన్యూ భూములను చూపించాలనీ రెవెన్యూ అధికారులకు సూచించారు. జిల్లాలో సిగ్నలింగ్ వ్యవస్థను మెరుగుపరచుటకు బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ల నిర్మాణానికి అరకు, జి. మాడుగుల మండలాల్లో భూ సేకరణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అటవీ, రెవెన్యూ, ప్రైవేట్ భూములు అయితే అయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని బిఎస్ఎన్ఎల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పివో తిరుమాని శ్రీ పూజ, జిల్లా రెవెన్యూ అధికారి నూకరాజు, రంపచోడవరం జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ డిఎఫ్ వో ఉమామహేశ్వరీ, చింతపల్లి డిఎఫ్ వో నర్సింగరావు, అటవీ శాఖ అధికారులు, బి ఎస్ ఎన్ ఎల్ , పంచాయతీ రాజ్, పి ఐ యు, ట్రైబల్ వెల్ఫేర్, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ మండలాల మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన బిఎస్ఎన్ఎల్ సెల్‌టవర్లకు తక్షణమే నెట్‌వర్క్ సేవలు అందించండి

- వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు వి.గురు నాయడు

డుంబ్రిగుడ: మార్చి 25:( ప్రభాతవార్త)



మండలంలోని పలు గ్రామాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లకు తక్షణమే నెట్‌వర్క్ సేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్సీపీ నాయకులు వంతాల. గురు నాయుడు అధికారులను కోరారు. ఈ సందర్భంగా బుధ వారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలోని సొవ్వ పంచాయితీ పరిధిలో నున్న కమలబంధ, చమండపాడు, కరకవలస (కొత్రగొంది), కిరిడివలస గ్రామాలతో పాటు గసబ పంచాయితీ పరిధిలో మొర్రిగుడ, నువ్వగుడ, గొందివలస, సిరసగుడ గ్రామాలు ల తో 0పాటు సాగర పంచాయితీ టిక్కిలిబెడ్డ, వసబంధ తదితర గ్రామాల్లో ఇటీవల కాలంలో ఏర్పాటు చేసిన బిఎస్ఎన్ఎల్ టవర్లు నెట్‌వర్క్ సేవలు ప్రారంభంకాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలోని బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ టెలికాం జిల్లా కార్యాలయంలో ఆర్.ఎస్. పట్నాయక్ డి.జి.ఎం (సి.ఎం ప్రాజెక్ట్) ఎస్. రాంబాబు ఏ.జి.ఎం (సి.ఎం ఎన్‌డబ్ల్యూపీ) అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అధికారులు, గ్రామాలకు ఇంటర్నెట్ మరియు మొబైల్ నెట్‌వర్క్ అందించే బిబిఎన్ఎల్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్ మధ్యలో తెగిపోవడం వల్ల ఆయా టవర్లకు నెట్‌వర్క్ సేవల ప్రారంభంలో అంతరాయం జరుగుతోందని ఆయన తెలిపారు. వివిధ సమస్యల కారణంగా తెగిన బిబిఎన్ఎల్ కేబుల్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి, కొత్తగా ఏర్పాటు చేసిన బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లకు నెట్‌వర్క్ సేవలు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు త్వరలోనే తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారనీ గురు నాయుడు పేర్కొన్నారు.

## ఘనంగా పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ శంకుస్థాపన

పాడేరు,మార్చి25, ప్రభాతవార్త



పాడేరు గిరి కైలాస క్షేత్రంలో పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ శంకుస్థాప నగిరి కైలాసం: స్థానిక గిరి కైలాస క్షేత్రంలో పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ శంకుస్థాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, తమర్బ నరసింహారావు దంపతులు విచ్చేశారు. ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పలవెంకటరత్నం, వైదేహి దంపతులు శాస్త్రోక్తంగా శంకుస్థాపన క్రతువును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం, క్షేత్ర అభివృద్ధిలో భాగంగా ఈ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి అతి త్వరలోనే విగ్రహాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామశాస్త్రి, రమాదేవి,గంగ పూజారి శివకుమార్, కీముడు ప్రభాకర్ రావు, కాత్సాయని, వంతిని బా రాజబాబు,గాయత్రి బూరెడ్డి కృష్ణారావు, కొట్టగుల్లి రమేష్ నాయుడు, కొట్టగుల్లి పోతురాజు, బత్తిన కృష్ణ, ఉడా త్రినాథ్,దాసరి నాగు,సిద్ధనాతి కొండలరావు, శివరాత్రి శ్రీనివాస్కుమార్ బొడ్డు ముకుందరావు, సలుగు మోహన్, కూడా సురేష్ కుమార్, కోనే శివ వరలక్ష్మి, కొండపల్లి సింగన్న సత్యవతి,జ్యోతి, పేరూరి రామకృష్ణ,మూర్తి రవిశంకర్, పులిగా గోపి, రాజేశ్వరి, సువర్ణ రాజేశ్వరి, రమణమ్మ,, సుధా, పద్మ,ఈశ్వరమ్మ,, శివాలయం వీధి మహిళ మరియు ఆధ్యాత్మిక సేవ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## అభాయాప్ ద్వారా ఓపెన్ నమోదు చేసుకొనే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలి

- పాడేరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఓపిని పరిశీలించి, పేషంట్లతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు, మార్చి 25, ప్రభాతవార్త:





పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఓపిని తనిఖీ చేసి పేషంట్లతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్. బుధవారం ఉదయం పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని ఓపీ విభాగంతో పాటు వివిధ వార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై నేరుగా ఆరా తీశారు. ఆసుపత్రి లోని పలు వార్డుల్లో పరిశీలించారు. వార్డులోని బెడ్ నెంబర్ 24 లో చికిత్స పొందుతున్న వంటల మామిడి పంచాయతీ ఒంటిపాక గ్రామం నుండి వచ్చి మలేరియా జ్వరంతో బాధ పడుతూ చికిత్స పొందుతున్న బాలిక కిల్లో తలస ను, పెద్దలోచలి గ్రామం నుండి వచ్చిన కిడారి ప్రణీత్ తీవ్ర మానసిక రుగ్మతతో బాధపడుతు చికిత్స పొందుతున్నవారిని, కాలు పేర్చరైన అల్లంగి రాంబాబులతో కలెక్టర్ మాట్లాడి,వారికి అందుతున్న వైద్య చికిత్స, మందుల పంపిణీ పై మరియు వైద్యులు అందిస్తున్న వైద్యచికిత్స,డాక్టర్స్ అందుబాటుపై అడిగి తెలుసుకున్నారు. అభా యాప్ వినియోగం, ఆసుపత్రికి వచ్చే రోగులు ఓపీ నమోదు కోసం గంటల తరబడి వేచి ఉండకుండా, ఖిఅభా యాప్ఖి ద్వారా డిజిటల్‌గా నమోదు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల సమయం ఆదా అవుతుందని, రోగుల ఆరోగ్య రికార్డులు భద్రంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆస్పత్రిలో వైద్యులకు, సిబ్బందికిపలు సూచనలు ఇచ్చారు. ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి ప్రాంగణంలో మంచినీరు, మరుగుదొడ్ల వినియోగం, ఆస్పత్రి పరిసర ప్రాంతలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీనివాసరావు, డాక్టర్ ఎర్రయ్య,ఇతర వైద్య అధికారులు,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో నిర్వహించే జనగణను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్
- జనగణన2027పై 3 రోజుల పాటు శిక్షణ తరగతుల ద్వారా ఫీల్డ్ ట్రైనర్స్ సుశిక్షితులై
- డిజిటల్ పద్ధతిలో హలో యాప్ ద్వారా వివరాల సేకరణ

పాడేరు, మార్చి 25,ప్రభాతవార్త:



జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖిజనగణన 2027ఖి ఫీల్డ్ ట్రైనర్ల మూడు రోజులు పాటు శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో జరగబోయే జనగణన విజయవంతం చేయాలని, ఈ శిక్షణల ద్వారా అధికారులు సాంకేతికంగా బలోపేతం అవ్వాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా



అడిగితెలుసుకోవాలని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు సూచించారు. ప్రతి మండలం నుండి ఇద్దరు చొప్పున 11 మండలాలలోని 22 మందిని ఎంపిక చేసి సెకండరీ గ్రేడ్ స్కూల్ అసిస్టెంట్, స్కూల్ అసిస్టెంట్స్ టీచర్స్ ను వీరికి ఫీల్డ్ ట్రైనర్స్ గా మూడు రోజులపాటు కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వీరి ద్వారా క్షేత్ర స్థాయిలో మండల స్థాయిలో ఫీల్డ్ ఎన్యుమరేటర్లకు, సూపర్ వైజర్లకు పూర్తి స్థాయిలో జనగణన 2027 పై శిక్షణలు ఇప్పించాలన్నారు. జనగణన 2027 కు సంబంధించి డిజిటల్ సేకరణద్వారా జరుగుతుందన్నారు. ఈసారి జనగణన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో వివరాల సేకరణను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. హలో యాప్ ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు కు శిక్షణలో అందించి క్షేత్రస్థాయిలో సేకరించే సమాచారాన్ని ఖిహలో యాప్ఖి ద్వారా నమోదు చేయాల్సి ఉంటుందని, దీనివల్ల తప్పులు లేకుండా సంపూర్ణంగా డేటా సేకరించవచ్చని సూచించారు. ఈ శిక్షణ పొందుతున్న ఎన్యూమరేటర్లు సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని, ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించడంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వీటిపై సలహాలు సూచనలు ఆదేశించారు. 11 మండలాల నుండి వచ్చిన 22 మంది ఉపాధ్యాయులకుఈ మూడు రోజుల శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమాని శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహెత్, ఇన్చార్జి డిఆర్ఓ అంబేద్కర్, జనాభా గణన సెన్సెస్ అధికారి బి త్రినాధరావు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్ డాక్టర్ పి జానకిరావు, 11 మండలాలకు సంబంధించిన సెకండ్ గ్రేడ్ స్కూల్ అసిస్టెంట్స్, స్కూల్ అసిస్టెంట్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహనతోనే అవరోధాలను అధిగమించగలం..!

- సైబర్ నేరాలు, మహిళా భద్రతపై విద్యార్థినులకు పోలీసుల క్లాస్

కొయ్యూరు మార్చి 25 ప్రభాతవార్త



ఏ అంశంపై నైనా అవగా హన కలిగి ఉంటేనే అవరో ధాలను అధి గమిం చగల మని కొయ్యూ రు సీఐ బి శ్రీని వాసరావు, ఎస్సై కిశోర్ వర్మ అభిప్రాయ పడ్డారు. బుధవారం మండలంలోని రాజేంద్రపాలెం గర్ల్స్ స్కూల్ లో విద్యార్థినుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలపై నేరాలు, సైబర్ నేరాలు, మరియు కెరీర్ గైడెన్స్ అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థినులకు మహిళల భద్రత, సైబర్ నేరాల నుంచి ఎలా జాగ్రత్తగా ఉండాలి, సోషల్ మీడియాను ఎలా సురక్షితంగా ఉపయోగించుకోవాలి? వంటి విషయాలపై వివరించారు. అలాగే చదువులో ముందుకు వెళ్లి మంచి భవిష్యత్తు సాధించేందుకు కెరీర్ మార్గదర్శకత్వం కూడా అందించారు. ఈ కార్యక్రమానికి కొయ్యూరు మండలంలోని వై ఎన్ . పాకలు, రావణపల్లి, పి. మాకవరం మరియు కొయ్యూరు ప్రాంతాలకు చెందిన 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థినులు ధైర్యంగా ఉండాలని, ఎవరైనా ఇబ్బంది పెట్టినా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల విషయంలో జాగ్రత్తగా ఉండి తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్ లేదా సోషల్ మీడియా మెసేజ్‌లను నమ్మవద్దని తెలిపారు. విద్యార్థినులు చదువులో ముందుకు సాగి మంచి లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వారపు సంత పాట.!

(నక్కపల్లి ,ప్రభాతవార్త )

జిల్లాలో ప్రతిష్టాత్మకమైన నక్కపల్లి వారపు సంతపాట ను ఎంపీడీవో బీ చైతన్య అధ్యక్షతన బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రశాంతంగా నిర్వహించారు. పలువురు పాటదారులు ప్రారంభమైన సమయంలో పాటలో పాల్గొన్నారు. పాట ముగిసేసరికి నక్కపల్లి పక్కన కు చెందిన దేవరకొండరావుకు 16 లక్షల పదకొండు వేలు రూపాయలు ఖరారు చేశారు. ఈ పాటలు లో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, ఏవో దేందుకూరు సీతారామరాజు ,పలువురు పాటలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు

- జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

పాడేరు,మార్చి25, ప్రభాతవార్త:



జిల్లా ఉన్న జర్నలిస్టులు , వారి కుటుంబం సభ్యుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వారి కోసం పాడేరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అల్లూరి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించుచున్న ఈ మెడికల్ క్యాంపు నందు ఉచితంగా నిర్వహించే ఈ ఆరోగ్య పరీక్షలు, వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవడం మంచి శుభ తరుణమని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పాడేరు నందు జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వల గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్తపోటు, షుగర్ ,ఈసీజీ మరియు ఈ.ఎన్.టి వంటి ప్రత్యేక పరీక్షలు నిర్వహించడం, ప్రతి జర్నలిస్ట్ పాల్గొని పరీక్షలు చేయించుకోవడం, జర్నలిస్ట్ ల ఆరోగ్య స్పృహను తెలియజేస్తుందన్నారు. జిల్లాలోని పని చేస్తున్న జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటూ వార్తా సేకరణలో నిమగ్నమయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులు నిర్ణీత సమయానికి ఆసుపత్రికి చేరుకుని ఈ సేవలను పొందాలని సూచించారు. అలాగే జర్నలిస్టుకు హెల్త్ కార్డు ద్వారా నిర్వహించే వైద్యం కోసం ఆరోగ్య మిత్ర కోఆర్డినేటర్ ని అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి వైద్య పరీక్షలు అక్రిడేటెడ్ జర్నలిస్టులతో పాటు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులు కూడా నిర్వహించాలని జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ వారికి కోరగా ఆయన జిల్లాలో అలాంటివారు ఎంతమంది ఉంటారని, వారి వివరాలను



అక్రిడేషన్ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీకి సూచించాలని, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ నిర్ణయం అనంతరం వైద్య పరీక్షలు నిర్వహిస్తామని అలాంటి వారిని అక్రిడేషన్ కమిటీ ద్వారా వారి పేర్లను నమోదు చేసి జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి ద్వారా జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ లో పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ వైద్య పరీక్షలు నిర్వహించటకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పాడేరు నుండి సూపరిండెండెంట్ డాక్టర్ కె. శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణమూర్తి నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్, జనరల్ మెడిసిన్ డాక్టర్ ఐశ్వర్య, ఆప్తమా లజిస్ట్ డాక్టర్ అమూల్య, అసిస్టెంట్ ప్రొఫెసర్,పెడియట్రిక్స్ డాక్టర్ అశోక్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్థోపెడిక్స్ డాక్టర్ విజయ కుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఈఎన్టి డాక్టర్ నాగేంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్ గైనకాలజిస్ట్ డాక్టర్ సృజన, డాక్టర్ ఎల్లయ్య, డాక్టర్ టి ఎస్ ఎన్ రాజు, లేప్ టెక్నీషియన్ శంకర్రావు, ఫార్మటిస్ట్ ప్రసాద్, మహేష్ బాబు,రక్త పరీక్ష నిర్వహించే సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న జలుమూరి చంద్రశేఖర్

- అగ్ని బాధిత కుటుంబానికి బియ్యం, దుస్తులు, దుప్పట్లు పంపిణీ

కొయ్యూరు మార్చి 25 ప్రభాతవార్త



అగ్గిన బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంలో దాతలు మంచి మనసుతో ఒక్కరొక్కరుగా ముందుకొస్తున్నారు. మండలంలోని చీడి పాలెం పంచాయితీ, సింగవరం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన పాము రాజు అనే కిడ్నీ బాధితుని తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమై అందులోని సామాగ్రి కాలి బూడిదై భార్యాభర్తలు ఇద్దరు పిల్లలు కట్టుబట్టలతో మిగిలిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న పలువురు దాతలు ఇప్పటికే తమకు తోచిన సాయం అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఇందులో భాగంగా బుధవారం సింగవరం గ్రామానికి చెందిన జలుమూరి చంద్రశేఖర్ బాధిత కుటుంబానికి తనవంతు సాయంగా 50 కిలోల బియ్యం, దుస్తులు, దుప్పట్లు అందించి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జలుమూరి గోవిందు, ముప్పల రాజు, మామిడి గిరి, కొలికెల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## ఊడికలపాడులో రాములోరి ఉత్సవాలు ప్రారంభం



కోటబొమ్మాళి, మార్చి 25 ప్రభాతవార్త : ఊడికలపాడులో వెలిసిన శ్రీరామక్షేత్రంలో శ్రీరామనవమి ఉత్సవాలు భద్రాచలంకు తలపించేలా ఘనంగా బుధవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు జరిగే రాములోరి ఉత్సవాలకు గ్రామ ప్రజలతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, బంధువులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మొదటి రోజు బుధవారం ఉదయం 7గంటలకు ఆలయ ధర్మకర్త సనపల కరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులచే నృత్య గీతాలతో అశేష భక్తజన సందోహం మధ్య స్వామి వారి తీరువీధి (ఊరేగింపు) కార్యక్రమం గ్రామ పెద్దలు, వేలాది మంది భక్తులతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రముఖ వేద పండితులు సుసరాపు చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి చక్రతీర్థస్థానాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి సుమారు 200 మంది మహిళ భక్తులచే కుంకుమ పూజలు నిర్వహించారు. ఎండలు ఎక్కువగా ఉండడంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సదుపాయం, మజ్జిక ప్యాకెట్లును ఆలయ కమిటి సభ్యులు అందజేశారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు : రణస్థలం సర్పంచ్



రణస్థలం, మార్చి 25 ప్రభాతవార్త : రణస్థలం పంచాయతీలో విస్తృతంగా జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక ఎంపీటీసీ ప్రతినిధిని అంటూ పేరు చెప్పుకుని ఆరోపణలు చేసిన వారిపై జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు మండిపడ్డారు. కొందరు సోషల్ మీడియా ద్వారా చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన అనతి కాలంలోనే ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సహకారంతో గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎంపీటీసీ ప్రతినిధిగా చెప్పుకుంటున్న మీ వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎటువంటి అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలుసని దుయ్యబట్టారు.

## వెంకన్న క్షేత్రంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ పూజలు



సీతంపేట, మార్చి 25 ప్రభాతవార్త: రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి సభ్యులు మల్లేశ్వరరావు అనితకు బుధవారం సీతంపేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు వేదమంత్రాలు, పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ ప్రధాన అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ పవర్ స్వప్నిల్ జగన్నాథ్. పాలకొండ డి.ఎస్.పి రాంబాబు. ఏపీవో చిన్నబాబు. డిడి అన్నదొర. తహసిల్దార్ శ్రీ కన్య, ఎంపీడీవో బీబీ మిశ్రా, డిప్యూటీ డిఈఓ నారాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ సంధ్యారాణి, జిసిసి రాష్ట్ర డైరెక్టర్ నిబ్రహం. బిడ్డిక తేజేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, హిమరక ప్రసాదరావు, ఉమామహేశ్వరరావు, చిరంజీవి, గార రవణమ్మ, కే.కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్లు, లైసెన్సులు మీకు రక్షణ కవచాలు



కోటబొమ్మాళి, మార్చి 25, ప్రభాతవార్త: వాహనం నడిపేటప్పుడు హెల్మెట్లు, లైసెన్సులు మీ రక్షణ కవచాలుగా నిలబడతాయని టెక్కలి సబ్ డివిజన్ శక్తి టీం సభ్యులు తెలిపారు. స్థానిక బ్రాడ్ల స్కూల్‌లో శనివారం విద్యార్థులకు రోడ్డుప్రమాదాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాల బాలికలు వారి స్వీయరక్షణ నిమిత్తము, ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు వారికి సహాయంగా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ గూర్చి, నేషనల్ హైవే మరియు రూరల్ రోడ్లపై ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్లు ధరించాలని, విధిగా లైసెన్స్ తీసుకోవాలని, మైనర్లు డ్రైవింగ్ చేయడం నేరం, ప్రమాదాలు చెప్పి రావు గనక, మద్యం సేవించి వాహనం నడుపుట ప్రమాదం, హెల్మెట్లు ధరించడం వలన ఉపయోగాలు గూర్చి వివరించారు. బాల్య వివాహాలు, బాల కార్మికుల కొరకు 1098 ఫోన్ చేయాలని విద్యార్థులకు సూచించారు. టెక్కలి హెడ్ కానిస్టేబుల్ ఎం.గిరిధర్, కోటబొమ్మాళి హెడ్ కానిస్టేబుల్, కే.గణేష్, రమణమ్మ, ప్రిన్సిపాల్ మద్ది రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మురుగు కాల్వల్లో పేరుకుపోయిన వ్యర్థాలు



సంతకవిటి, మార్చి 25, ప్రభాతవార్త: బొద్దూరు గ్రామంలో శివాలయం వీధి మురుగు కాలువలు వ్యర్థాలతో పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోయారు. దీంతో దోమలు బెడద ఎక్కువ అవుతుందని, విష జ్వరాలు, మలేరియా, డెంగ్యూ వస్తాయేమో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ పాలకవర్గం కాని, మండల అధికారులు కాని పట్టించుకోని పరిస్థితి ఏర్పడుతుంది. దయచేసి అధికారులు స్పందించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మడ్డువలస కాల్వ పనులపై ఎమ్మెల్యే ఎన్ఈఆర్ సమీక్ష



రణస్థలం, మార్చి 25, ప్రభాతవార్త : ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు మడ్డువలస కాలువ పనులపై బుధవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మడ్డువలస కాలువ రూట్ మ్యాప్‌ను అధికారులు ఎమ్మెల్యేకు చూపించగా త్వరితగతిన పనులను పూర్తి చేసి ఖరీఫ్‌కు నీరు అందించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. కాలువ పనులు పునః ప్రారంభం అయిన జి.సిగడాం మండలం దేవరవలస వద్ద మడ్డువలస పనులను ఈ నెల 30న పరిశీలిస్తానని ఆయన తెలియజేసారు. సమావేశంలో ఈ ఈ గోవిందరావు, డిఈ రవికుమార్, డిఈ కోటేశ్వరరావు, ఏఈ రాజశేఖర్ పాల్గొన్నారు.




## కోటదుర్గమ్మ ఆలయ ఆదాయం రూ.9 లక్షలు



వీరఘట్టం, మార్చి25, ప్రభాతవార్త : పాలకొండ శ్రీ కోట దుర్గ అమ్మవారి రెండు నెలల ఆదాయం 9,56,439 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ, ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి వి.వి.ఎస్.నారాయణ విలేకరులకు తెలిపారు. బుధవారం పాలకొండ డివిజన్ తనిఖీదారులు ఎస్.రామారావు పరిరక్షణలో 21.1.2026 నుండి 25.3.2026 వరకు 8 శాశ్వత హుండీల్లో లెక్కింపు కార్యక్రమం జరిగిందన్నారు. ఆలయ అర్చకులు, ఏపీజీబీ బ్యాంకు, పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.




## ఓనిగడ్డ శ్లాబ్ కల్వర్టు నిర్మాణానికి రూ.14 లక్షలు : ఎమ్మెల్యే కూన




ఆమదాలవలస, మార్చి 25, ప్రభాతవార్త : ఆమదాలవలస నియోజకవర్గంలో బూర్జ మండలం పాలవలస పంచాయతీ, కొత్తవలస గ్రామ సమీపంలో హోని గడ్డపై స్లాబ్ కల్వర్టు నిర్మాణం కొరకు రూ.14 లక్షల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ బుధవారం తెలిపారు. ఈ నిధులు 2025-26 సంవత్సరం జిల్లా ప్రజా పరిషత్ సాధారణ నిధుల నుంచి 10 పద్దు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులు విడుదల చేయడంతో గడ్డ అనుసరించన్న రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులు మంజూరు చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆసుపత్రి నిర్వహణపై ఐటీడీఏ పీవో అసంతృప్తి



సీతంపేట, మార్చి 25, ప్రభాతవార్త: ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. బుధవారం ఆయన దోనుబాయి పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాల్లో చెత్త ఎక్కువగా ఉండటం చూసి వెంటనే శుభ్రం చేయాలని ఆసుపత్రి వ్యర్థాలను వెంటనే తొలగించాలని స్పష్టం చేశారు. రెండు వారాల్లోగా ఆసుపత్రి పరిసరాలు, వార్డులన్ని శుభ్రం గా ఉండేలా, ఆహ్లాదంగా తీర్చిదిద్దాలని సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రి ఉద్యోగుల రిజిస్టర్లను పరిశీలించారు. రోగులతో మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్యసేవలను తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగు లకు సకాలంలో వైద్య సేవలు అందాలన్నారు. అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం దోనుబాయి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను పీవో పరిశీ లించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అన్ని తరగతి గదులను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ముస్తాబు గదిని పీవో ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, సుకుమార్, తదితరులు పాల్గొన్నారు.




## చాపర ఓంశాంతి మందిరం 9వ వార్షికోత్సవ వేడుకలు



మెళియాపుట్టి, మార్చి 25 ప్రభాతవార్త: రాజస్థాన్ మోంట్ ఆఫ్ నుంచి వచ్చిన మంజు సీనియర్ బ్రహ్మకుమారి అక్కయ్య మాట్లాడుతూ మనిషికి ప్రశాంతత మనశ్శాంతి చాలా అవసరమని, అది మెడిటేషన్ వల్లే సాధ్యమని తెలియజేశారు. ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక బోధన చేసినట్లయితే మానసిక ప్రశాంతత కలిగి ఉల్లాసంగా ఉంటారని తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. చాపర ఓం శాంతి పరివారం సీనియర్ అక్కయ్యలు హాజరయ్యారు.




## బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయలక్ష్మి గెలుపు



ఆమదాలవలస, మార్చి 25, (ప్రభాతవార్త): ఆమదాలవలస బార్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో కనితి విజయలక్ష్మి భాయి, అన్నెపు సత్యనారాయణ హోరాహోరీగా ప్రచారాలు జరిగాయి. చివరకు 55 ఓట్లు మొత్తం పోలవ్వగా, అందులో 33 ఓట్లు కనితి విజయలక్ష్మి భాయికి రాగా అన్నెపు సత్యనారాయణ 22 ఓట్లు వచ్చాయి. 11 ఓట్లు మెజార్టీతో కనితి విజయలక్ష్మి భాయి గెలుపొం దారు. ఎన్నికల అధికారిగా సాధు ధనుంజయరావు వ్యవహరించారు. ఉపాధ్యక్షుడిగా గురుగుబెల్లి వెంకట్రావు, కార్యదర్శిగా అల్లాడ విజయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా కే.గణపతిరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గెలు పొందిన విజయలక్ష్మి బాయి నాలుగోసారి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన విజయలక్ష్మి బాయికి సీనియర్ న్యాయవాదులు సాధు ధనుంజయరావు, కింతలి త్రినాధరావు, సీపాన గోవిందరావు, గురుగుబెల్లి ప్రభాకరరావు, బూరెల్ల సీతారాం, బోణిగి రమణారావు, కె.వి రమణమూర్తి, పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## 'నౌపడ వైసీపీ సమావేశానికి తరలిరండి'



సంతబొమ్మాళి, మార్చి 25, ప్రభాతవార్త : నౌపడలో గురువారం నిర్వహిస్తున్న వైయస్సార్సీపీ సమావేశానికి ప్రతి ఒక్కరూ తరలి రావాలని మండల పార్టీ అధ్యక్షులు బుద్ధా మోహన్ రెడ్డి పిలుపు నిచ్చారు. పార్టీ పెద్దలు సూచనలు మేరకు నౌపడ మూడు రోడ్లు కూడలి సమీపంలో ఉదయం 9గంటలకు వైయస్సార్సీపీ సమావేశం జరగనుందన్నారు. బుధవారం సమావేశం జరగనున్న ప్రదేశాన్ని నౌపడ సర్పంచ్ ప్రతినిధి పిలకా రవికుమార్ రెడ్డితో కలసి పార్టీ అధ్యక్షులు పరిశీలించారు. మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విధిగా హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.




## లేగదూడల పెంపకంలో మెలకువలు పాటించాలి



కోటబొమ్మాళి, మార్చి 25, ప్రభాతవార్త: లేగదూడల పెంపకంలో పాడిరైతులు మెలకవలు పాటించాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ (డిఎల్‌డిఎ) ఉపసంచాలకులు డాక్టర్ సిహెచ్.సత్యప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలోగల గట్లపాడు గ్రామంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 38 దూడలను రైతులు ప్రదర్శించగా అందులో మూడు దూడలకు ప్రదమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ వయసులో ఏపుగా పెరిగిన దూడలను, జాతి బట్టి నిర్ధారించుకొని బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా. ఎం.లోకనాథం, డా.ఎమ్.ప్రజ్ఞ చైతన్య, డా. ఎల్.కిరణ్ కుమార్, మండల పశువైద్యసహాయక సిబ్బంది పాల్గొన్నారు.




## మంత్రి పుట్టినరోజు సందర్భంగా బాధితులకు ఆర్థిక సాయం



సంతబొమ్మాళి, మార్చి 25, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు,నౌపడ గ్రామానికి చెందిన సుగ్గు శాంతి స్వరూప్‌రెడ్డి బుధవారం పలువురి బాధితులకు ఆర్థిక సాయం అందించారు. మంత్రి అచ్చెన్నాయుడు పుట్టినరోజు వేడుకలు గురువారం అత్యంత వేడుకగా జరుపనున్న నేపథ్యంలో బుధవారం నౌపడ టీడీపీ కార్యాలయంలో గ్రామానికి చెందిన కిడ్నీ బాధితుడు తామాడ ప్రసాద్‌బాబు వైద్య ఖర్చుల కోసం రూ.10,000 అందజేశారు. అలాగే ఇటీవల మృతి చెందిన రోకళ్ళ అప్పలరాజు భార్య రోకళ్ళ గౌరీకి రూ.10,000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా శాంతి స్వరూప్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా ఉండేందుకు తన వంతు సహాయం ఎప్పటికప్పుడు అందిస్తానని తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యురేకా సైన్స్ ఎక్స్ పోలో కొల్లిపాడు విద్యార్థుల ప్రతిభ




సంతబొమ్మాళి, మార్చి 25 ప్రభాతవార్త : యురేకా సైన్స్ ఎక్స్‌పో జిల్లాస్థాయి ప్రాజెక్టుల ప్రదర్శనలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొల్లిపాడు విద్యార్థినిలు డి.ఖ్యాతి, డి.నీలవేణి సైన్స్ అండ్ టెక్నాలజీ థీమ్‌లో భూకంపాలను ఎదుర్కొనే ఎర్త్‌క్వేక్ డిటెక్టర్, సేఫ్టీ బెడ్ సిస్టం, షీట్ సైన్స్ ప్రాజెక్టు ప్రదర్శనలో తమ ప్రతిభను చూసి జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరికి ఈ నెల 29వ తేదీన యుటిఎఫ్ భవనం శ్రీకాకుళంలో బహుమతి ప్రధానం జరుగుతుంది. వీరికి గైడ్‌గా బయాలజీ టీచర్ పిలక ధనుంజయ్‌కుమార్ వ్యవహ రించారు. మూఢనమ్మకాలు విడనాడి నిజజీవితంలో సైన్స్‌ను ఉపయోగించుకోవాలని సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మెట్ట రామారావు, పీఎస్ టీచర్ కె.సత్యనారాయణ మాస్టారు అన్నారు. అలాగే తోటి ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, ఎస్.బాలరాజు, పి.మహేంద్ర, ఎన్.రామచంద్రరావు, ఎస్.లావణ్య మేడం, కె.శ్రీనివాసరావు, జి.మోహన్‌రెడ్డి, డి.శంకరరావు, పి.వెంకటరావు, ఎన్.లక్ష్మణరావు విద్యార్థులను అభినందించారు.







## కొత్తమ్మతల్లి ఆదాయం రూ. 1.86 లక్షలు



కోటబొమ్మాళి, మార్చి 25, ప్రభాతవార్త: స్థానిక శ్రీ కొత్తమ్మ తల్లి ప్రాంగణంలో ధర్మహుండీలు 25 రోజులు గాను లెక్కించగా రూ. 1,86,272 ఆదాయం లభించినట్లు ఆలయ కార్యనిర్వహాణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధర్మహూండీలను దేవాదాయ శాఖాదికారి జీ.వి.బి. ఎస్.రవికుమార్ సమక్షంలో విప్పి లెక్కించారు. అంతకుముందు శ్రీ కొత్తమ్మతల్లి దేవస్థానంనకు చెందిన బంగారు, వెండి వస్తువులను రాజమహేంద్రవరం జే.వీ.ఓ వి.పల్లమురాజు, దేవాదాయశాఖ అధికారి శ్రీనివాస్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ కోరాడ గోవిందరావు, సభ్యులు మంచాల వెంకటరావు, దేవాది లక్ష్మణరావు, బొమ్మాళి ప్రసాదరావు, పాత్రుని గోపి, దేవాది నాగరాజు, యూనియన్ బ్యాంకు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



26-3Pg8exHMNWJQE.qxd:26-3Pg8exHMNWJQE.qxd 1/1/02 7:01 AM Page 1





## తిరుమలలో భక్తులకు అందుబాటులో సింహ నిలయం అతిథి గృహం

తిరుమల, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలకు వస్తున్న భక్తులకు మరింతగా వసతి కల్పించేందుకు టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. టిటిడి అదనపు ఇఒ కార్యాలయం సమీపంలో సెల్ కాన్ ఇంటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నూతనంగా నిర్మించిన సింహ నిలయం అతిథి గృహాన్ని బుధవారం ఉదయం టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఇఒ మాట్లాడుతూ నూతన కాటేజీ డొనేషన్ పాలసీ ద్వారా సెల్ కాన్ సంస్థ నూతనంగా అతిథి గృహాన్ని నిర్మించి టిటిడికి అప్పగించిందని చెప్పారు. ఈ పాలసీ ద్వారా దాదాపు 24 అతిథి గృహాలను దాతల ద్వారా నిర్మించేందుకు అనుమతించడం జరిగిందన్నారు. అందులో ఇప్పటి వరకు 16 అతిథి గృహాలను దాతలు నిర్మించి టిటిడికి అప్పగించినట్లు చెప్పారు. తద్వారా దాదాపు 200 రూములు అదనంగా భక్తులకు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. యాత్రికుల వసతి సముదాయం1 ను కూడా ఆత్యాధునిక సౌకర్యాలతో ఆధునీకరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాలకు చెందిన భక్తులకు తిరుమలలో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ భాస్కర్, సెల్ కాన్ సంస్థ సిఎండి గురుస్వామి నాయుడు, ఓఎస్‌డి సత్రానాయక్ పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు

విజయనగరం, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి : విజయనగరం జిల్లా పెదమానాపురం పోలీసు స్టేషన్ పరిధిలో 2025లో నమోదైన హత్య కేసులో దత్తిరాజేరు మండలం, చుక్కపేట గ్రామానికి చెందిన నిందితుడు యాకల సత్యనారాయణ (50)కు జీవిత ఖైదు, 3 వేల రూపాయలు జరిమాన విధిస్తూ విజయనగరం 5వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎన్.పద్మావతి తీర్పు ఇచ్చారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దత్తిరాజేరు మండలం, చుక్కపేట గ్రామానికి చెందిన యాకల సత్యనారాయణ అలియాస్ సత్యం తన భార్య గౌరమ్మకు వేరొకరితో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో తరుచూ గొడవలు పడుతూ ఉండేవాడని తెలిపారు. అనుమానంతో గత ఏడాది ఫిబ్రవరి 6వ తేదీన పామ్ ఆయిల్ తోట వద్ద తన భార్యను హత్య చేశాడన్నారు. ఈ విషయమై మృతురాలి కొడుకు వై.గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెదమానాపురం ఎస్ఐ ఆర్.జయంతి కేసు నమోదు చేశారని, గజపతినగరం సిఐ జి.ఎ.వి.రమణ దర్యాప్తు చేపట్టి, నిందితుడును అరెస్టు చేసి, రిమాండుకి తరలించి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారన్నారు. ఈ కేసు విచారణలో నిందితుడు సత్యనారాయణపై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం 5వ ఎడిజె ఎన్.పద్మావతి నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.3 వేలు జరిమాన విధిస్తూ తాజాగా తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఈ కేసులో నిందితుడు శిక్షింపబడే విధంగా సాక్షులకు బ్రీఫ్ చేసి, సాక్ష్యం చెప్పే విధంగా పెదమానాపురం కోర్టు ఎఎస్ఐ వి.సత్యం, సి.ఎం.ఎస్. ఎఎస్ఐ పి.మల్లేశ్వరరావు సమర్ధవంతంగా పని చేసారన్నారు. పోలీసు వారి తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు వై.రేవతి వాదనలు వినిపించగా, గజపతినగరం సిఐ జి.ఎ.వి.రమణ కేసు దర్యాప్తు చేసి, ప్రాసిక్యూషను జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించారన్నారు. నిందితుడికి 13 నెలల కాలంలోనే శిక్షింపబడే విధంగా చర్యలు చేపట్టిన పిపి, పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అభినందించారు.

## భర్తను హతమార్చిన భార్య

### నలుగురు నిందితుల అరెస్ట్

బనగానపల్లె, మార్చి 25 ప్రభాతవార్త: నంద్యాల జిల్లా నందివర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించి నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఘటన అక్రమ సంబంధం కారణంగా జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, డోన్ టౌన్‌కు చెందిన బొర్రిల్ల విల్సన్ (32) ఈ నెల 15న హత్యకు గురయ్యాడు. 16వ తేదీ మధ్యాహ్నం కైప గ్రామం సమీపంలోని బిద్ది తిమ్మయ్య స్వామి ఆలయం దగ్గర శేషిరెడ్డి ఓపెన్ ప్లాట్లలో గుర్తు తెలియని శవం కనిపించడంతో నందివర్గం ఎస్ఐ బి. భూపాలుడు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి ఫోటోలను వాట్సాప్ గ్రూపులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయగా, అతను బొర్రిల్ల విల్సన్ అని గుర్తించారు. మృతుడి తల్లి ప్రమీలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా బనగానపల్లె రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. మంజునాథ రెడ్డి నేతృత్వంలో 24వ తేదీన నిందితులు గోనుగుంట్ల రాసి అలియాస్ మేరీ (27), సింగారి మధు అలియాస్ శంకర్ (29), షేక్ మహమ్మద్ రఫీ (27), గణిక అశోక్ (27)లను అరెస్ట్ చేశారు. విచారణలో, మేరీ తన భర్త విల్సన్‌తో కుటుంబ కలహాల కారణంగా విభేదాలు ఏర్పడగా, మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుని భర్తను హత్య చేయాలని కుట్ర పన్నినట్లు తేలింది. 15వ తేదీన డోన్‌కు వెళ్లి విల్సన్‌ను ఆటోలో తీసుకువచ్చి, కైప గ్రామం సమీపంలోని ఓపెన్ ప్లాట్లలో బెల్ట్‌తో గొంతు బిగించి, రాళ్లతో తలపై దాడి చేసి హత్య చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. తరువాత శవాన్ని కాల్చి గుర్తు తెలియకుండా చేయడానికి ప్రయత్నించినట్లు వెల్లడించారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును వేగంగా ఛేదించినందుకు జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్, డోన్ డీఎస్పీ పి.శ్రీనివాసులు, సీఐ ఎం.మంజునాథ రెడ్డి, ఎస్ఐ భూపాలుడు, పోలీసు సిబ్బందిని అభినందించారు.

## వ్యవసాయ క్షేత్రాల సందర్శనకు నేపాల్ బృందం

గుంటూరు, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రైతు సాధికార సంస్థ అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఎపిసిఎన్ఎఫ్) విధానాలను అధ్యయనం చేసేందుకు నేపాల్ దేశానికి చెందిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఈ నెల 27 నుండి 29 వరకు మూడు రోజుల పాటు గుంటూరు, ఏలూరు జిల్లాల్లో పర్యటించ నుంది. మొదటి రోజు గుంటూరులోని రైతు సాధికార సంస్థ కార్యాలయంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ విజయ కుమార్‌తో నేపాల్ బృందం సమావేశమవుతుంది. ప్రకృతి వ్యవసాయంలో కమ్యూనిటైజేషన్, ట్రాన్స్ ఫర్మే షన్, మార్కెటింగ్, హెల్త్, న్యూట్రిషన్ వంటి అంశాలపై ఆయా విభాగాల నిపుణులు బృందానికి అవగాహన కల్పిస్తారు. మధ్యాహ్నం అత్తోట గ్రామంలో 9 సూత్రాల అమలు, కమ్యూనిటి రిసోర్స్ పర్సన్స్ సభ్యులతో భేటీ, రైతు బాపయ్య విత్తన ఉత్పత్తి క్షేత్రాన్ని ఈ బృందం సందర్శించనుంది. రెండవ రోజు ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలంలోని గుండుగొలనుగుంట గ్రామంలో బృందం పర్యటిస్తుంది. ఇక్కడ బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్‌ను సందర్శించి బీజామృతం, ద్రవ జీవామృతం, అగ్ని అస్త్రం వంటి కషాయాల తయారీని పరిశీలిస్తారు. అలాగే ఆయిల్ పామ్, కొబ్బరి తోటల్లో అంతర పంటలుగా మిశ్రమ వ్యవసాయం చేస్తున్న క్షేత్రాలను, ప్రసిద్ధి చెందిన 'ఎటిఎం' మోడల్ సాగును బృందం సందర్శిస్తుంది. స్వయం సహాయక మహిళా సంఘాలు, రైతు శాస్త్రవేత్తలతో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించనున్నారు. చివరి రోజు గుంటూరు జిల్లా ఎరుకలపూడిలో జొన్న పంట క్లస్టర్లను, రైతు సేవా కేంద్రాలను సందర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ నమూనాలను, క్షేత్రస్థాయిలో రైతుల జీవన ప్రమాణాల్లో వస్తున్న మార్పులను నేపాల్‌లో కూడా అమలు చేసే అవకాశాలను పరిశీలించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యం.

# వైభవంగా దుర్గమ్మవారికి పుష్పార్చన



ఇంద్రకీలాద్రి, మార్చి 25 ప్రభాతవార్త: విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ సన్నిధి లో ఏడవ రోజు పుష్పార్చన అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. లోకపావని అయిన దుర్గమ్మ తల్లిని సేవించుకునే ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వికె శీనా నాయక్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. తామర, గన్నేరు, మరువం, సన్న జాజులు, ఎర్ర మందారాలు తదితర సుగంధభరిత పుష్పాలతో అమ్మవారిని అర్చించారు.

**శ్రీరామనవమి ఉత్సవాల విశేషాలు:** ఈనెల 27న శ్రీరామనవమి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని ఇఓ తెలిపారు. 26న ఉదయం గురువారము ఉదయం 6గంటలకు క్షేత్రపాలక శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ అభయ ఆంజనేయ స్వామి, మెట్ల వద్ద గల ఆంజనేయ స్వామి వార్లకు "అభిషేకం" "నాగవల్లీ దళార్చన" (తమలపాకులతో పూజ), ఈనెల 27న శ్రీరామనవమి రోజున శ్రీ సీతారాముల కల్యాణం" కళావేదికపై జరుపుతామన్నారు. ఈనెల 28న శనివారము వసంత నవరాత్రుల "పూర్ణాహుతి", 'ఉత్సవ స్వస్తి' జరుపుతామన్నారు. అనంతరం శ్రీ రాముల వారి "పట్టాభిషేకము" కళావేదికపై జరుగుతుందన్నారు.

**నేటి పుష్పార్చన వివరాలు:** దుర్గమ్మవారికి వసంత నవరాత్రుల్లో జరుగుతున్న ప్రత్యేక పుష్పార్చనలలో భాగంగా ఈనెల 26న చామంతి, సంపంగి, ఈనెల 27న కనకాంబరములు, గులాబీలతో ప్రత్యేక పుష్పార్చనలు జరుగుతాయన్నారు. రుసుము రూ.2,500 చెల్లించిన దంపతులకు శేష వస్త్రం, రవిక, శ్రీ అమ్మ వారి శ్రీ చక్రపీఠం 1, పెద్ద లడ్డు1, ఇరువురికి అంతరాలయ దర్శనము. దేవస్థాన వెబ్‌సైట్ డబ్లుడబ్లుడబ్లు. కనకదుర్గమ్మ. వోఆర్‌జి ద్వారా లేదా ఆర్జిత సేవా కౌంటర్ల నుండి పొందవచ్చును. భక్తులందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల కృపకు పాత్రులు కావాలన్నారు.

**భక్తుల సౌకర్యాలపై ఇఓ ఆదేశాలు:** ఆంధ్రప్రదేశ్ దేవాలయాల్లో భక్తులకు అందుతున్న సౌకర్యాలు గురించి భక్తులకు ఆర్టీజిఎస్ కాల్స్ ద్వారా దేవదాయ శాఖ సేకరిస్తున్న వివరాలు ప్రకారం త్రాగునీటి సదుపాయాలు, పారిశుధ్యం విషయాలలో మరింత మెరుగ్గా వ్యవహరించాలని ఇటీవల దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశించిన ప్రకారం బుధవారం ఆలయ ఈవో శీనా నాయక్ దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఘాట్ రోడ్ ఓం నుండి ప్రధాన ఆలయం లోపల వరకు మంచి నీటి సరాఫరా వ్యవస్థ, పారిశుధ్య స్థితిగతులు గమనించి, తగు ఆదేశాలు జారీ చేశారు. వేసవిలో భక్తుల సౌకర్యార్థంకూల్ పెయింట్, కాయిర్ మ్యాట్స్, చలువ పందిళ్ళు, చలివేంద్రం, మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇఇ ఎల్ రమాదేవి, ఎఇఓ ఎన్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**దుర్గమ్మను దర్శించుకున్న శర్వానంద్:** హీరో శర్వానంద్, హీరోయిన్ మాళవిక నాయర్, బైకర్ చిత్ర యూనిట్ సభ్యులు బుధవారం కనకదుర్గమ్మను దర్శించుకున్నారు.

**విరాళాలు:** దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి, ఉచిత ప్రసాద పంపిణీకి ముదునూరుకు చెందిన యలమంచిలి రంగారావు, యలమంచిలి సీతా మహాలక్ష్మి, రు.1,35,000లు, రూ.1,40,000 విరాళాన్ని అందించారు.

**29 నుండి చైత్రమాస కల్యాణ బ్రహ్మోత్సవాలు:** ఈనెల 29 నుండి ఏప్రిల్ 5 వరకు చైత్రమాస కల్యాణ బ్రహ్మోత్సవములు నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఈనెల 29న ఉదయం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళస్నానాలు, విఘ్నేశ్వర పూజ, ధ్వజారోహణం, ఈనెల 31న రాత్రి 7 గంటలకు రావణవాహనం (ఎదుర్కోలు ఉత్సవం), రాత్రి 10:30 గంటలకు, శ్రీస్వామి అమ్మవార్లకు శ్రీ దుర్గామల్లేశ్వర దివ్య కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈనెల 29న సాయంత్రం 5 గంటలకు వెండి పల్లకీసేవ, 30వ తేదీ రావణవాహన సేవ, 31న నందివాహన సేవ, ఏప్రిల్ 1న సింహవాహన సేవ, ఏప్రిల్ 2న వెండి రథోత్సవం, ఏప్రిల్ 3 సాయంత్రం 5 గంటలకు కృష్ణా నదిలో స్వామి వార్ల నదీ విహారం (తెప్పోత్సవం) జరుపుతామన్నారు. కల్యాణ మహోత్సవంలో పాల్గొనే భక్తులు రు.1,116ల టికెట్‌ను దేవస్థానం వెబ్‌సైట్ డబ్లుడబ్లుడబ్లు. కనకదుర్గమ్మ. వోఆర్‌జి లేదా వాట్సాప్ సర్వీస్ 95523 00009 ద్వారా సంప్రదించవచ్చునన్నారు.





# రోహిత్, రితేష్, నమిత్‌ల రెండోరోజు విచారణ

### మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్‌పార్టీ కేసు నేటితో ముగియనున్న కస్టడీ

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన మొయినాబాద్ ఫాం హౌస్ డ్రగ్స్ పార్టీ కేసులో తాండూరు మాజీ ఎం ఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, ఢిల్లీకి చెందిన రియల్టర్ నమిత్ శర్మలను చేవెళ్ల పోలీసులు వరుసగా రెండవ రోజూ విచా రించారు. వీరిని మంగళవారం కస్టడీలోకి తీసుకున్న పోలీసులు మొదటి రోజు తొమ్మిది గంటల పాటు విచారించడం తెలిసిందే. రెండవ రోజు బు ధవారం కూడా తొమ్మిది గంటల పాటు విచారించారు. వరుసగా రెండవ రోజు కూడా వీరిని శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్‌లో గల శంషా బాద్ రూరల్ పోలీసు స్టేషన్‌లోనే విచారించారు. ఈ విచారణను ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్‌బాబు, చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతం స్వయంగా ప ర్యవేక్షించారు. మరోవైపు డ్రగ్ పెడ్లర్ అభిషేక్ సింగ్ కనిపించడం లేదని అతని తండ్రి రాజేంద్రనగర్ పోలీసులకు చేసిన ఫిర్యాదుపై పోలీసులు స్పంది ంచడం లేదు. దీనిపై వారు మౌనం వహించడం గమనార్హం. మొయినాబాద్ ఫాం హౌస్ డ్రగ్స్ పార్టీపై ముగ్గురు నిందితుల కస్టడీ విచారణ రెండవ రోజుకు చేరింది. ఈ నెల 14వ తేదీన జరిగిన పార్టీని అ దేరోజు రాత్రి పోలీసులు రట్టు చేయడం తెలిసిందే. ఈ పార్టీలో 11 మంది పాల్గొనగా వీరిలో పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేష్ యాదవ్ సహా ఆరుగురు డ్రగ్స్ సేవించినట్లు తేలడం విదితమే. ఫాం హౌస్‌లోకి వచ్చిన పోలీసులను బెదరగొట్టేందుకు రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు నమిత్ శర్మ నాలుగు రౌండ్లు కాల్పులు జరపగా అనంతరం అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నమిత్ శర్మ కాల్పులు జరిపిన రివాల్వర్ రితేష్ రెడ్డిది కావడంతో రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మలపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసులో మరింతగా వి చారించేందుకు ముగ్గురిని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు వారిని భిన్న కోణాల్లో విచారిస్తున్నారు. గురువారంతో ముగియనున్న ఈ విచారణలో ఇప్పటి వరకు ముగ్గురు నిందితులు పోలీసులు ఆశించినంతగా ఎలాంటి సమాచారం వెల్లడించలేదని తెలిసింది. డ్రగ్స్ పెడ్లర్లతో తమకున్న సంబంధా లపై రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మలు నోరు మెదపడం లేదని తెలిసింది. దీంతో ముగ్గురిని మరోదఫా కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టును కోరనున్నట్లు తెలిసింది. గురువారం నాడు వీరిని మొయినాబాద్ ఫాం హౌస్‌కు తీసుకువెళ్లి అక్కడ మరోదఫా విచారించి అనంతరం నేరుగా రాజేం ద్రనగర్ కోర్టులో హాజరు పరిచి, అటుపిమ్మట చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు. అంతకు ముందు ముగ్గరికి ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల నివేదికను జైలు అధికారులకు ఇవ్వనున్నారు. కాగా ముగ్గరు నిందితులు వెల్లడించిన అరకొర సమాచారం తమకు సం తృప్తి ఇవ్వలేదని, కేసు విచారణలో ఇది ఎంతమాత్రం సరిపోనందున ముగ్గరిని మరోసారి వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టును కోరాలని నిర్ణయించారని తెలిసింది. దీనిపై గురువారం లేదా శుక్రవారం నాడు పోలీసులు రాజేంద్రనగర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నార ని తెలిసింది. మరోవైపు పోలీసుల కస్టడీలో వున్నాడని చెబుతున్న డ్రగ్స్ పెడ్లర్ అభిషేక్ సింగ్ వ్యవహారం ఇంకా మిస్టరీగానే వుంది. తన కుమారు డిని పోలీసులు తీసుకు వెళ్లారని అభిషేక్ సింగ్ తండ్రి రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫాం హౌస్ డ్రగ్స్ కేసును విచారిస్తున్న మొయి నాబాద్ పోలీసులు దీనిపై మౌనం వహించారు.

### పూరీ జగన్నాథ్ రత్నభాండార్

## లెక్కింపు షురూ!

**పూరి, మార్చి 25:** ఒడిశాలోని పూరీ జగన్నాథ ఆలయానికి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రత్న భండార్ రహస్యం త్వర లోనే వీడనుంది. సుమారు 48 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వా త, రత్న భండారంలోని అమూల్యమైన బంగారం, వెండి, వజ్ర వైఢూర్యాల లెక్కింపు ప్రక్రియ బుధవారం అధికా రికంగా ప్రారంభమైంది. బుధవారం మధ్యాహ్నం 12:09 గంటల నుంచి 1:40 గంటల మధ్య ఉన్న అత్యంత శుభ ముహూర్తంలో ఈ ప్రక్రియను చేపట్టారు. ఆలయ సంప్ర దాయాలను పాటిస్తూ, అధికారులు, నియమించ బడిన సిబ్బంది సమక్షంలో ఆభరణాల జాబితాను సిద్ధం చేసే పనిమొదలైంది. అంతకుముందు 11:30 గంటల ప్రాంతం లోనే సిబ్బంది సాంప్రదాయక దుస్తులైన ధోవతి, ఉత్తరీ యం ధరించి ఆలయంలోకి ప్రవేశించారు. 48 ఏళ్ల తర్వా త రత్న గర్భం వెలుగులోకి వచ్చింది. దాదాపు ఐదు దశా బ్దాల తర్వాత మళ్లీ లెక్కింపు జరుగుతుండటంతో, ప్రస్తు తం అక్కడ ఎంత సంపద ఉందనేది యావత్ దేశ వ్యాప్తం గా ఆసక్తికరంగా మారింది. శ్రీ జగన్నాథ ఆలయ పరిపా లన విభాగం ఈ ప్రక్రియను అత్యంత గోప్యంగా, భద్రత నడుమ నిర్వహిస్తోంది. కేవలం ప్రభుత్వం గుర్తించిన, లెక్కింపు కోసం నియమించిన వ్యక్తులకు మాత్రమే లోప లికి అనుమతి కల్పించారు. లోపలికి వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆలయ నిబంధనల ప్రకారం సాంప్రదాయక దుస్తుల్లోనే వెళ్లాలి. పూరీ జగన్నాథుడి రత్న భండారంలో ఉండే అంతుచిక్కని నిధుల గురించి తరతరాలుగా అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఈ అధికారిక లెక్కింపు ద్వారా ఆ నిధుల అసలు విలువ, వివరాలు బయటకు రానున్న నేపథ్యంలో భక్తుల్లో ఆసక్తి నెలకొంది.

## విజయవాడలో అరెస్టయిన వాళ్లు ఖతర్నాక్‌లు

### పాతబస్తీ మహిళతో ఇన్‌స్టాగ్రాంలో పరిచయం పెంచుకుని ఉగ్రవాదంపై రీల్స్ చేయించి

**హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త:** విజయవాడలో సోమవారం నాడు అరెస్టయిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు మహ మ్మద్ రహమ తుల్లా, మీర్జా సోహైల్, మహమ్మద్ డానిష్‌లు ఖతర్నాక్‌గాళ్లుగా తేలింది. విజయవాడలో చిన్నపాటి ఉద్యో గం, వ్యాపారం చేసుకునే ఈ ముగ్గురు పాకిస్తాన్‌లోని ఉ గ్రవాద సంస్థల ప్రతినిధులతో సోషల్ మీడియాలో సంబంధాలు ఏర్పాటు చేసుకుని, వాటి ద్వారా తమకు భారత్‌లో ఇదే వేదికలో



పరిచయం అయి న వారితో భారత్‌లో ఉగ్రవాదం పెంపుపై రీల్స్ చేయిస్తున్నట్లు తేలింది. ఈ క్రమంలోనే హైదరా బాద్‌లో పాతబస్తీలో గల చంచల్‌గూడకు చెందిన స యిదా బేగం (29) అనే వితంతువుతో ఉగ్ర వాదం విస్తరణపై రీల్స్ చేయించారు. ఈ మహి ళతో విజయవాడ ఉగ్రవాదులు ఇన్‌స్టాగ్రాంలో పరిచయం చేసుకుని ఆమెచేత రీల్స్ చేయించారు. మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందిన సయిదా బేగం కుటుంబం 25 ఏళ్ల క్రితం చంచల్‌గూడకు వలస వచ్చి ంది. ఆమె తండ్రి స్థానిక ప్రైవేటు పాఠశాల వద్ద బడి పిల్లలకు పెన్నులు, తిను బండారాలు అమ్ముకుంటాడు. తల్లి క్యాన్సర్ రోగి. సయిదా బేగంకు మూడేళ్ల పాప వుంది. స్థాని కంగా ఇళ్లలో పాచీపనులు చేసుకుంటూ రీల్స్ చేస్తుం టుందని స్థానికులు చెబుతున్నారు. అయితే విజయవాడకు చెందిన ముగ్గరు ఉగ్రవా దులతో ఏర్పడ్డ పరిచయం ఆమెను ఉగ్రవాదం వైపు నడపించింది. భారత్‌లో ఉగ్రవాదం విస్తర ణకు ఆమె రీల్స్ రూపొందించి దీనిని సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఈ పోస్టులు వైరల్ కావడంతో విజయవాడ ఉగ్రవాదులతోపాటు అరెస్టయ్యింది. సయిదా బేగంను బుధవారం ఉద యం విజయవాడ పోలీసులు ఆమె ఇంటి వద్ద అరెస్టు చేసి తమ వెంట తీసుకునివెళ్లారు. ఆమెను విజయవాడలో రహస్య ప్రాంతంలో విచారి స్తున్నారు. విజయవాడలో పట్టుబడ్డ ముగ్గురు ఉగ్రవాదులతో ఈమెకు వున్న సంబంధాల గురిం చి ఆరా తీస్తున్నారు. సయిదా బేగంకు హైదరా బాద్‌లో ఎవరైనా ఉగ్రవాదులతో సంబంధాలు న్నాయా? గతంలో పాతబస్తీలో పట్టుబడ్డ ఉగ్రవాదులతో ఏమైనా సంబంధాలున్నాయా...? అనే కోణం లో హైదరాబాద్ పోలీసులు ఆరా తీస్తున్నారు. సయిదా బేగం తండ్రితో పాటు ఆమెతో సన్నిహితంగా వున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకు ని విచారిస్తున్నారు.

## సోనియాకు అస్వస్థత.. ఆసుపత్రిలో చేరిక



న్యూఢిల్లీ, మార్చి 25: కాంగ్రెస్ పార్ల మెంటరీ పార్టీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు సోని యా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను మంగళ వారం సాయంత్రం ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. వాతావరణ మార్పుల కారణం గా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్త డంతో పాటు ఛాతీలో అసౌకర్యంగా అనిపించడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తరలించి నట్లు తెలుస్తోంది. సోనియా గాంధీ(79) వెంట ఆమె కుమారుడు రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంక ఉన్నారు. ప్రత్యేక వైద్య బృందం సోనియా ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఆమెకు వైద్యు ల బృందం చికిత్స అందిస్తోందని, ఆందోళన చెందాల్సినంత తీవ్రమైన సమస్య ఏమీ లేదని సమాచారం. సోనియా గత కొంతకాలంగా శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది జనవరిలో కూడా ఆమె ఇదే సమస్యతో గంగారామ్ ఆస్ప త్రిలో చికిత్స పొందారు. ప్రస్తుతానికి సోనియా ను వైద్యులు అబ్జర్వేషన్‌లో ఉంచారు. ఆమె ఆ రోగ్య పరిస్థితిపై ఆస్పత్రి వర్గాలు అధికారికంగా హెల్త్ బులెటిన్ విడుదల చేయాల్సి ఉంది.

## తెలంగాణలో ఫసల్ బీమా యోజన అమలు

### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త: తెలంగాణలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ ఏడాది నుండే అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ విషయమై సిఎం రేవంత్ రెడ్డిని సంప్రదించి త్వరలో నిర్ణయాన్ని ప్రకటిస్తామ న్నారు. రైతు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు.

**వ్యవసాయాన్ని వదిలేస్తున్న అన్నదాతలు:** పాయల్ శంకర్ రానురాను రాష్ట్రంలో సాగు భారంగా మారుతోందని బిజెపి శాసనసభాపక్ష ఉపనేత పాయల్‌శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్ పద్దులపై చర్చలో భాగంగా బుధవారం బడ్జెట్ పద్దులపై ఆయన శాసనసభలో మాట్లాడారు. వ్యవసాయం చేసి అప్పుల పాలవడం కంటే ఏదైనా కూలి చేసుకుని బతికొచ్చన్న ఆలోచనకు రైతులు వస్తున్నారని, కనీసం కౌలుకు తీసుకుని కూడా సాగు చేయడంపై మొగ్గు చూపడం లేదన్నారు. రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల్లో చిక్కుకుపోయిందని, వాటిని ఎలా తీరుస్తారో పేర్కొంటూ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోతో ఓటర్లను ఆకట్టుకుని అధికారంలోకి వచ్చారని అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టోను రూపొందించిన సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు హామీల అమలుపై మాత్రం సంతకం చేయడం లేదని విమర్శిఇంచారు. రైతులకు బ్యాంకులు సరిపడా రుణాలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను ఎప్పటి నుండి అమలు చేస్తారో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 26 జిల్లాలకు వ్యవసాయ జెడిలు లేరని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. రైతులుతమ పొలాలకు వెళ్లేందుకు రోడ్లు నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. భూసార పరీక్షలు క్రమంతప్పకుండా నిర్వహించేలా వ్యవసాయ అధికారులపై పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. రాష్ట్రంలో 90శాతం సబ్సిడితో రైతులకు పాలిహౌజ్‌లను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. టమాట రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని, కిలో రూపాయి కూడా రైతుకు రావడం లేదన్నారు.

## దేశంలో అధికంగా పెరుగుతున్న కొత్త ఇన్ఫెక్షన్లు

న్యూఢిల్లీ, మార్చి 25: టైఫాయిడ్ జ్వరం ఇండియా లో సర్వసాధారణ వ్యాధిగా మారినా ఇపుడు యాంటీబయాటిక్ రెసిస్టెంట్ టైఫాయిడ్ ఇన్‌ఫెక్షన్లు మరింతగా పెరుగుతున్నాయి. వ్యాధికి కావాల్సిన మందులు వాడినా జ్వరం కేసులు తగ్గడం లేదు. టైఫాయిడ్ సోకిన 87 శాతం కేసుల్లో యాంటిబ యాటిక్‌లు పనిచేయడం లేదని, దీని వల్ల ఆయా కుటుంబీకులపై పెను ఆర్థిక భారం పడుతున్నట్లు ద లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్‌ఈస్ట్ ఏషియా తన నివేదికలో స్పష్టం చేసింది. 2023లో చేపట్టిన సర్వేకు చెందిన రిపోర్టును ఆ జర్నల్ రిలీజ్ చేసింది. ఆ నివేదిక ప్రకారం ఇండియాలో టైఫాయిడ్ చికిత్స కోసం సుమారు రూ.123 బిలియన్లు ఖర్చు చేసి ఉంటారని తెలుస్తోంది. అంటే సుమారు 12 వేల కోట్ల ఆర్థికభారం ఇండియన్లపై పడినట్లు భావిస్తు న్నారు. పదేళ్ల లోపు చిన్నారులకు ఎక్కువగా టైఫా యిడ్ సోకుతోందని, ఆ కుటుంబాలపై ఆర్థిక భారం పడుతున్నట్లు నివేదికలో ప్రస్తావించారు. లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్, క్రిస్టియన్ మెడికల్ కాలేజీ ఆఫ్ వెల్లోర్ పరిశోధకులు సంయుక్తంగా ఈ అధ్యయనం నిర్వహించారు. టైఫాయిడ్ చికిత్సకు అయ్యే ఖర్చుల్లో 91 శాతం ఇంటిసభ్యులే భరిస్తున్నారని, సుమారు 70 వేల కుటుంబాలు హెచ్చుస్థాయిలో ఖర్చు చేసినట్లు తేల్చారు. మహారాష్ట్ర, యూపీ, ఏపీ, తెలంగాణ, తమిళనాడు, బెంగాల్ రాష్ట్రాల్లో సుమారు 51 శాతం ఖర్చు చేసి ఉంటారని అంచనా వేస్తున్నారు. కలుషిత ఆహారం, నీటి వల్ల సాధారణంగా టైఫాయిడ్ సోకు తుంది. జ్వరం, బలహీనత, తలనొప్పి, కడుపునొప్పి లాంటి లక్షణాలు వారిలో ఉంటాయి. టైఫాయిడ్ కాంజుగేట్ వ్యాక్సిన్(టీసీవీ) ఇవ్వాలని పరిశోధకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. టైఫాయిడ్ జ్వరం సోకిన కేసుల వల్ల భారతీయులపై ఆర్థిక భారం పడుతున్నట్లు స్టడీలో తేల్చారు. ఫ్లోరోక్వి నోలిన్ రెసిస్టెన్స్ వల్ల ఆయా కేసుల్లో తీవ్రత పెరుగు తుందని పరిశోధకులు చెప్పారు. ఫ్లోరోక్వినోలిన్ మందులు వాడినా ఆ వ్యాధి తగ్గడం లేదని, ఆ డ్రగ్ రెసిస్టెంట్ ఇన్‌ఫెక్షన్లు 87శాతం ఉన్నట్లు స్టడీ తెలిపింది. నిజానికి ఫ్లోర్లోక్వినోలిన్ డ్రగ్ వాడితే 4రోజుల్లో తీవ్రమైన టైఫాయిడ్ జ్వరం కూడా తగ్గు తుంది. ఆ మందు వాడినా వ్యాధి త్వరగా తగ్గడం లేదని గుర్తించారు.

26-03pg10exB.qxd:26-03pg10exB.qxd 1/1/02 7:15 AM Page 1



## మయామి ఓపెన్‌లో..
## సెమీ ఫైనల్స్‌కు కరోలినా

**న్యూఢిల్లీ:** మయామి ఓపెన్-2026లో కరోలినా ముచోవా అద్భుతమైన ప్రదర్శన చేసి సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో కరోలినా కెనడాకు చెందిన యువ క్రీడాకారిణి విక్టోరియా మ్బోకోను 7-5, 7-6(5) తేడాతో ఓడించింది. తద్వారా తన మొదటి మయామి ఓపెన్ సెమీస్‌లో స్థానం సంపాదించింది. ఒక గంట 47 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో, 29 ఏళ్ల చెక్ క్రీడాకారిణి తన ఐదవ డబ్ల్యూటిఏ 1000కు చేరుకుంది. మొదటి సెట్ హోరాహోరీగా సాగింది. 5-4 స్కోరు వరకు ఇరు జట్ల సర్వీలు నిలకడగా ఉన్నాయి. ఆ సమయంలో



0-30తో వెనుకబడిన ముచోవా, ఆ తర్వాత వరుసగా నాలుగు పాయింట్లు సాధించి సెట్‌ను ఐదు గేమ్‌ల చొప్పున సమం చేసింది. తదుపరి ప్రపంచ 9వ ర్యాంకర్ అయిన మ్బోకో యొక్క తడబాటుతో కూడిన సర్వీస్ గేమ్‌ను సద్వినియోగం చేసుకుని ఆమె ఆధిక్యంలోకి దూసుకెళ్లింది, చివరకు తన మూడవ సెట్ పాయింట్‌ను గెలుచుకుని తొలి సెట్‌ను కైవసం చేసుకుంది. రెండవ సెట్ కూడా ఇద్దరు క్రీడాకారులు టైబ్రేక్ వరకు తమ సర్వీలను నిలబెట్టుకున్నారు. ఆరంభంలోనే ఒక మినీబ్రేక్‌తో ముచోవా ఆధిక్యం సాధించి, తన సంయమనాన్ని కోల్పోకుండా మ్యాచ్‌ను ముగించింది. ఈ విజయంతో ముచోవా అద్భుతమైన పరంపర కొనసాగింది. ఈ నెల 26న జరిగే సెమీఫైనల్‌లో, స్విట్జర్లాండ్‌కు చెందిన బెలిండా బెన్సిచ్‌పై మూడు సెట్ల పోరులో 63 16 63 తేడాతో విజయం సాధించిన అమెరికన్ క్రీడాకారిణి కోకో గాఫ్‌తో ముచోవా తలపడనుంది.



## మహిళల పోల్ వాల్ట్‌లో బరానికాకు స్వర్ణం

**న్యూఢిల్లీ:** మొట్టమొదటి జాతీయ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బరానికా ఎలాంగోవన్ మహిళల పోల్ వాల్ట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచింది. దీంతో స్వర్ణ పతకంతో పాటు, ఆమె కొత్త జాతీయ రికార్డును నెలకొల్పింది. బరానికా 4.22 మీటర్ల ఎత్తును అధిగమించి, రోసీ మీనా నెలకొల్పిన 4.21 మీటర్ల మునుపటి జాతీయ రికార్డును దాటింది.
ఆమె బ్యాట్‌ను 4.25 మీటర్లకు ఎత్తడానికి ప్రయత్నించినా అది సఫలం కాలేదు. కాగా పురుషుల లాంగ్ జంప్‌లో ప్రవీణ్ చిత్రవేల్, శరుణ్ పాయసింగ్‌ల మధ్య ఉత్కంఠభరితమైన పోరు జరిగింది. 25 ఏళ్ల పాయసింగ్ 7.80 మీటర్ల దూరంతో తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు.
మరోవైపు, మహమ్మద్ అఫ్సల్ పురుషుల 800 మీటర్ల పరుగులో 1:47.86 సెకన్ల సమయంతో కొత్త ఇండోర్ జాతీయ రికార్డును నెలకొల్పాడు. పురుషుల 800 మీటర్లలో మహ్మద్ అఫ్సల్ (ఎయిర్ ఫోర్స్) 1:47.86 సెకన్లు, కళ్యాణ్ జేఆర్ (కర్ణాటక) 1:53.98 సెకన్లు, సయాన్ కర్మాకర్ (పశ్చిమ బెంగాల్) 1:56.98 సెకన్లు. పురుషుల అండర్ 20, 800 మీటర్లలో లోకేష్ మగెంధిరన్ (తమిళనాడు) 1:53.92 సెకన్లు, రాజ్‌దీప్ పాల్ (పశ్చిమ బెంగాల్) 2:02.34 సెకన్లు. పురుషుల 3,000 మీటర్లలో శివాజీ పరశురామ్ (రిలయన్స్) 8:09.88 సెకన్లు, వినోద్ సింగ్ (మధ్యప్రదేశ్) 8:16.93 సెకన్లు, రాహుల్ కుమార్ వర్మ (ఛత్తీస్‌గఢ్) 8:18.21 సెకన్లలో అధిగమించారు.

## ఐపిఎల్‌లో.. భారత్ కెప్టెన్లతోనే బరిలో ఫ్రాంచైజీలు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌కు రంగం సిద్దమైంది. మరో 6 రోజుల్లో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. మార్చి 28 న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే 10 ఫ్రాంచైజీలు సన్నాహకాలు మొదలు పెట్టాయి. టైటిలే లక్ష్యంగా వ్యూహా లను సిద్ధం చేసుకుంటున్నాయి. అయితే ఈసారి ఎన్నడూ లేని విధంగా 10 ఫ్రాం చైజీలు భారత కెప్టె న్లతోనే బరిలోకి దిగుతున్నాయి. ఐపీఎల్ 2026 టోర్నమెంట్ చరిత్రలో తొలిసారిగా 10 ఫ్రాంచైజీలకు భారతీయ కెప్టెన్లను నియమించి చరిత్ర సృష్టించింది. ఇలా భారత సారథులతో ఒక సీజన్ ప్రారంభం కావడం 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఇదే తొలిసారి. పేరుకు ఇండియన్ ప్రిమియర్ లీగ్ అయినా, విదేశీ ఆటగాళ్ల ఆధిపత్యం ఎంతగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తుది జట్టులో ఆడేది నలు గురే అయినా విదేశీ ఆటగాళ్ల ప్రభావం ఈ లీగ్‌పై ఎక్కువగానే ఉంటుంది. పలువురు విదేశీ ఆటగాళ్లు కెప్టెన్లుగా కూడా వ్యవహరించారు. కానీ గత 18 సీజన్ నుంచి ఉన్న ఒరవడికి ఈసారి మాత్రం తెరపడింది.

తొలిసారి భారత ఆటగాళ్ల సారథ్యంలో 10 ఫ్రాంచైజీలు బరిలోకి



దిగుతున్నాయి. పలువురు విదేశీ కెప్టెన్లు గాయపడటంతో ఇది సాధ్యమైంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ మోకాలి గాయంతో ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. దాంతో ఇషాన్ కిషన్‌ను తాత్కాలిక సారథిగా సన్‌రైజర్స్ హైదరాబాద్ నియమించింది. మిగతా 9 జట్లకు భారత ఆటగాళ్లే సారథులుగా ఉండటంతో ఈ సీజన్‌లో విదేశీ ఆటగాడు కెప్టెన్‌గా లేకుండా పోయాడు. ఫ్రాంచైజీల వారీగా కెప్టెన్ల వివరాలు చూస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్సార్‌హెచ్)కు ఇషాన్ కిషన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి)కు రజత్ పటీదార్, కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్)కు అజింక్యా రహానే, ముంబై ఇండియన్స్ (ఎమ్ఐ)కు హార్దిక్ పాండ్యా, లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జి)కు రిషభ్ పంత్, గుజరాత్ టైటాన్స్(జిటి) శుభ్‌మన్ గిల్, ఢిల్లీ క్యాపిటల్స్ (డిసి)కు అక్షర్ పటేల్, పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్)కు శ్రేయస్ అయ్యర్, రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్)కు రియాన్ పరాగ్, చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌లుగా వ్యవహరిస్తున్నారు.



## దక్షిణాఫ్రికాదే టి20 సిరీస్

**న్యూఢిల్లీ:** సొంత గడ్డపై న్యూజిలాండ్ కు పరాభవం ఎదురైంది. న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న దక్షి ణాఫ్రికా జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇవాళ జరిగిన నిర్ణయాత్మకమైన ఐదో టీ20లో 33 పరుగుల తేడాతో కివీస్‌ను చిత్తు చేసి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-2 తో కైవసం చేసుకుంది. న్యూజిలాండ్ గడ్డపై దక్షి ణాఫ్రికాకు ఇది మొట్ట మొదటి టీ20 సిరీస్ విజయం కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో దక్షి ణాఫ్రికా జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 187 పరుగులు సాధించింది. సఫారీ బ్యాటర్లలో కానర్ ఎస్టర్ హుయిజెన్ (75; 33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసకర హాఫ్ సెంచరీ చేశాడు. రూబిన్ హెర్మాన్ (39), వియాన్ ముల్డర్ (31), డయాన్ ఫోరెస్టర్ (21 నాటౌట్) రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో బెన్ సియర్స్ రెండు వికెట్లు పడగొట్టాడు. జాకరీ ఫౌల్క్స్, జోష్ క్లార్క్సన్ చెరో వికెట్ సాధించాడు. అనంతరం 188 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ జట్టు దక్షి ణాఫ్రికా బౌలర్ల ధాటికి తడబడింది. న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 154 పరుగులకే పరిమితమైంది. కివీస్ బ్యాటర్లలో బెవాన్ జాకబ్స్ మినహా మిగిలిన వారు పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. బెవోన్ జాకబ్స్ (36; 19 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించాడు. జేమ్స్ నీషమ్ (24),డేన్ క్లీవర్ (24) లు పర్వాలేదనిపించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఒట్నీల్ బార్ట్‌మాన్, గెరాల్డ్ కోట్జీ, వియాన్ ముల్డర్ లు తలా రెండు వికెట్లు సాధాంచారు. కేశవ్ మహారాజ్ ఓ వికెట్ పడగొట్టారు.



## ఆసియా కప్ క్వాలిఫైలో.. భారత్ ఆర్చర్లకు 2 కాంస్యాలు

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ ప్రపంచ ర్యాంకింగ్ టోర్నమెంట్ మొదటి దశ రెండవ రోజున భారత ఆర్చర్లు మిశ్రమంగా, ప్రోత్సాహక రంగా ప్రదర్శన కనబరిచి, రెండు కాంస్య పతకాలను కైవసం చేసుకోవడంతో పాటు రెండు టీమ్ ఫైనల్స్‌కు కూడా చేరుకున్నారు. బ్యాంకాక్‌లో బుధవారం జరిగిన పోటీల్లో చికిత్సా తానిపర్తి, రాజ్ కౌర్, తేజల్ సాల్వేలతో కూడిన మహిళల కాంపౌండ్ జట్టు, హోరాహోరీగా జరిగిన సెమీఫైనల్‌లో ఆతిథ్య థాయ్‌లాం డ్‌ను 229-226 తేడాతో ఓడించి ఫైనల్‌లో స్థానం సంపాదించింది. ఒత్తిడిలోనూ సంయమనం ప్రదర్శించి ఫేవరెట్ జట్టుగా ఉన్న థాయ్ లాండ్‌ను అధిగమించిన ఈ భారత త్రయం, ఇప్పుడు స్వర్ణపతకంకోసం కజకిస్థాన్‌తో తలపడనుంది. దీనికి విరుద్ధంగా, పురుషుల కాంపౌండ్ జట్టు నాకౌట్ రౌండ్లలోకి బలమైన పోటీదారులుగా ప్రవేశించినప్పటికీ కాంస్యంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. క్వాలిఫికేషన్ దశలో ఆధిపత్యం చెలాయించిన రజత్ చౌహాన్, రిషబ్ యాదవ్ మరియు ఉదయ్ కంబోజ్, సెమీఫైనల్‌లో వియత్నాం చేతిలో 233-234 తేడాతో స్వల్ప ఓటమిని చవిచూశారు. అలాగే రికర్వ్ ఈవెంట్లలో కూడా భారత్ కాంస్య పతకాలతో ఆకట్టుకుంది. దేవాంగ్ గుప్తా, సుఖ్‌చైన్ సింగ్, జుయెల్ సర్కార్‌లతో కూడిన పురుషుల రికర్వ్ జట్టు మలేషియాపై 5-1 తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. అగ్రశ్రేణి జట్టు అయిన భారత జట్టు మ్యాచ్ ఆద్యంతం ఆధిపత్యం కొనసాగించి, టైటిల్ కోసం కజకిస్థాన్‌తో తలపడనుంది. మరోవైపు, రూమా బిస్వాస్, కీర్తి, రిధి ఫోర్‌లతో కూడిన మహిళల రికర్వ్ జట్టు మలేషియాపై 5-1 తేడాతో విజయం సాధించి కాంస్యం కైవసం చేసుకుంది.

## బులియన్ మార్కెట్‌లో పసిడి పరుగులు
### వెండి ధరల్లోనూ అదే ర్యాలీ



**ముంబయి, మార్చి 25:** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు క్రమంగా తొలగిపోతుండటంతో ఇవాళ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయన్న నివేదికల నేపథ్యంలో మదుపరులు విలువైన లోహాల కొనుగోళ్లకు మొగ్గు చూపారు. దీంతో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి, వెండి ధరలు పరుగులు పెట్టాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో బుధవారం ఏప్రిల్ 2 గోల్డ్ ఫ్యూచర్స్ ధర ఏకంగా రూ. 5,658 పెరిగి 10 గ్రాములకు రూ. 1,44,570 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత కాస్త తగ్గి రూ. 1,44,410 వద్ద ట్రేడ్ అయింది. మే5 సిల్వర్ ఫ్యూచర్స్ ధర కూడా దాదాపు 6 శాతం (రూ. 13,228) ఎగబాకి, కిలోకు రూ. 2,14,500 గరిష్ఠ స్థాయికి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లోనూ ఇదేధోరణికనిపించింది. కామెక్స్ గోల్డ్ ధర 4.48 శాతం పెరిగి ఔన్సుకు 4,633.17 డాలర్లకు చేరగా, కామెక్స్ వెండి7.5% లాభపడి 74.8 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. దేశీయ మార్కెట్లలో 24 కేరట్ల తులం బంగారం రూ.1,46,670కి చేరితే 22 కేరట్లు రూ. 1,34,450గా కొనసాగింది. 18 కేరట్ల బంగారం కూడా 1,10,010గా కొనసాగినట్లు బులియన్ వర్గాలు చెపుతున్నాయి. అలాగే స్పాట్ మార్కెట్‌లో వెండిధరలు కిలో ఒక్కింటికి రూ.2.60 లక్షలుగా కొనసాగాయి. చెన్నై, హైదరాబాద్ మార్కెట్లలో 2.60 లక్షలుగా ఉంటే ముంబయి, ఢిల్లీ, కోల్‌కత్తా, బెంగళూరుల్లో 2.50 లక్షలుగా కొనసాగాయి. అలాగే పసిడిధరలు చెన్నై, హైదరాబాద్, ముంబయి, కోల్‌కత్తా, బెంగళూరునగరాల్లో 1,46,670గా కొనసాగితే ఢిల్లీలో మాత్రం రూ.1,46,820గా కొనసాగింది.

## వర్క్‌ఫోర్స్ పెంపునకు మేనేజ్‌మెంట్స్ ఓకే!


**ముంబయి, మార్చి 25:** ప్రతి ఐదు మేనేజ్‌మెంట్‌లలో నాలుగు సంస్థలు వచ్చే తొలి ఆరునెలల్లో వర్క్‌ఫోర్స్‌ను పెంచాలని భావిస్తున్నాయి. మొత్తం యాజమాన్యాల్లో 58శాతం మంది తమ వర్క్‌ఫోర్స్‌ను పెంచుకోవాలని చూస్తుంటే 26శాతం కంపెనీలు ఎలాంటి మార్పులు ఉండవన్న ధోరణిలో ఉన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌నుంచి సెప్టెంబరుమధ్యకాలంలోనే ఈమార్పులు ఉండవచ్చని అంచనా. టీమ్‌లీజ్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఈ వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. నికర ఉపాది మార్పు (ఎన్ఇసి) అనేది 4.7శాతం పెరిగింది. అంతకుముందున్న కాలంలో 4.4వాతంనుంచి పెరిగిందని ఏడాది క్రితం ఈ నెక్ వృద్ధిరేటు కేవలం 2.8శాతంగా మాత్రమే ఉందని టీమ్‌లీజ్



నివేదికలో పొందుపరిచింది. మొత్తం 1268 మంది యాజమాన్యాలను 23 పరిశ్రమలు, 20 నగరాల్లో ఈ సర్వే నిర్వహించారు. గత ఏడాది నవంబరునుంచి ఈ ఏడాది జనవరి మధ్యకాలంలోనే సమగ్ర సర్వేను కొనసాగించారు. 58శాతం యాజమాన్యాలు తమ వర్క్‌ఫోర్స్ ఏప్రిల్ సెప్టెంబరు మధ్యకాలంలోపెరుగుతుందని చెపితే 26శాతంమంది ఎలాంటి మార్పులుండవని, 16శాతం మంది మాత్రం సిబ్బంది సంఖ్యను తగ్గించాల్సిన అవసరాలను నొక్కిచెప్పారు. 64శాతం యాజమాన్యాలు ఉపాధి వ్యయం గణనీయంగా పెంచాలని భావిస్తున్నారు. అలాగే కొత్త లేబర్‌కోడ్‌లవల్లకూడా వ్యయం పెరుగుతున్నట్లు భావిస్తున్నారని సర్వేలో తేలింది.

## పిఎన్‌జికి మారకుంటే ఎల్‌పిజి కట్!

**న్యూఢిల్లీ, మార్చి 25:** పైప్డ్ నేచురల్ గ్యాస్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని కుటుంబాలకు ఎల్‌పీజీ గ్యాస్ డెలివరీని నిలిపివేయనున్నట్లు తెలిపింది. పీఎన్‌జీ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఆ కనెక్షన్‌కు మారాలని స్పష్టం చేసింది. అందుకు 3 నెలల సమయం ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ఒక వేళ ఇచ్చిన గడువులోపు మారకపోతే వంట గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిపివేయాలని నిర్ణయించింది. వంట గ్యాస్ కొరతను అధిగమించేందుకు పీఎన్‌జీని ప్రోత్సహించాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నిత్యావసరాల చట్టం కింద కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ




శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. పీఎన్‌జీకి మారడం ద్వారా గ్యాస్ సిలిండర్ల రీఫిల్స్ బుకింగ్ చేసే అవసరం ఉండదు. 24 గంటలు ఇంటికి గ్యాస్ సరఫరా కొనసాగుతుంది. ఏదైనా టెక్నికల్ ఇష్యూ వల్ల ఇంటికి పైపు లైన్ కనెక్షన్ ఇవ్వడం సాధ్యం కాకపోతే అలాంటి సందర్భంలో మాత్రమే ఎల్‌పీజీ సరఫరా కొనసాగుతుందని పెట్రోలియం శాఖ తెలిపింది. పీఎన్‌జీ గ్యాస్ కంపెనీ నుంచి ఎన్వోసీ తీసుకురావాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. పైప్ లైన్ నేచురల్ గ్యాస్ సరఫరాకు నిర్మాణాలను వేగవంతం చేసేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు సైతం చేపట్టింది. పైప్డ్ నేచురల్ గ్యాస్ లైన్ కు నిర్ణీత గడువులోపు అధికారులు అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేసింది. హౌసింగ్ సొసైటీలు, భూ యజమానులు సైతం పైప్ లైన్ వేసేందుకు అడ్డు చెప్పకూడదు. ఒక వేళ అడ్డు చెప్తే ఆ ప్రాంతానికి ఎల్ పీజీ సరఫరాను పూర్తిగా నిలిపివేస్తామని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.




## మెటాకు 375 మిలియన్ డాలర్ల జరిమానా!

**న్యూఢిల్లీ, మార్చి 25:** ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటాకు మెక్సికో కోర్టు 375 మిలియన్ డాలర్లు జరిమానాగా చెల్లించాలని ఆదేశించింది. చిన్నపిల్లల భద్రతకు సంబంధించి నిబంధనలు అతిక్రమించిందని కోర్టు అభిప్రాయపడింది. ఏడువారాలపాటు జరిగిన విచారణలో జ్యూరీలు అంతర్గత కంపెనీ డాక్యుమెంట్లతపరిశీలనతోను, మాజీ ఉద్యోగుల వాంగ్మూలాలనుంచి కీలక ఆధారాలు నమోదుచేసింది. అలాగే విజిల్‌బ్లోయర్ ఆర్టురో బెజార్ వాదనలు కూడా స్వీకరించింది. మెటా ఉద్దేశ్యపూర్వకంగానే యువ కస్టమర్లను లైంగికపరమైన కార్యకలాపాలవైపు ఆకర్షితులయ్యేటట్లు చేస్తోందని, ఇందుకు గాను బహిరంగంగానే చట్టాలను ఉల్లంఘిస్తోందని కోర్టు అభిప్రాయపడింది. న్యూ మెక్సికో అటార్నీ జనరల్ రౌల్ టోర్రెజ్ ఈ తీర్పుచరిత్రాత్మకమని చిన్నారుల భద్రతకు సంబంధించి ప్రభుత్వపరంగా గెలిచిన తొలి విజయంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్హేతుక కార్యకలాపాల నిరోధక చట్టంపరిధిలో ఈకేసును విచారించారు. లైంగికార్యకలాపాలు, ఇతర అసహజ వైఖరులకు సంబంధించిన సమాచారంవైపు యువతను ఆకర్షించే కుట్రలుచేసిందని, 16% ఇన్‌స్టాగ్రామ్ కస్టమర్లు అనైతిక నగ్నత్వం, శృంగార సంబంధిత విడియోలు ఎక్కువ ఉన్నాయని వాదించారు. అయితే మెటా సిఇఒ మార్క్ జుకర్‌బెర్గ్ ఈ తీర్పును తీవ్రంగా వ్యతిరేకించారు. అప్పీలుచేస్తామనిప్రకటించారు. 375 మిలియన్ల జరిమానా వేలాదిగా ఉల్లంఘనలు జరిగాయని అందుకే జరిమానా వేసినట్లు జ్యూరీ వెల్లడించింది. ప్రతి ఒక్క ఉల్లంఘనకు ఐదువేల డాలర్లుగా జరిమానా నిర్ణయించారు.

## దలాల్‌స్ట్రీట్‌లో లాభాల ర్యాలీ!
### రూ.8 లక్షలకోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద



**ముంబయి, మార్చి 25:** దేశీయ ఈక్విటీసూచీలు రెండో సెషన్‌లో కూడా లాభాల్లోముగిసాయి. అంతర్జాతీయ ధోరణులు సానుకూలంగా మారడం,మధ్యప్రాచ్య ఉద్రిక్తతల్లో సడలింపులు కనిపించడం, ముడిచమురుధరలు తగ్గుదల వంటి వాటితో మార్కెట్‌లో ఎంపికచేసిన కంపెనీల షేర్లు ర్యాలీతీసాయి. అలాగే హర్మూజ్ జలసంధినుంచి అనుమతులతోకూడిన రవాణాకు ఇరాన్ అంగీకరించడం కూడా మార్కెట్లకు కలిసొచ్చింది. మార్కెట్లలో ఇన్వెస్టర్ల సంపద రూ.8 లక్షలకోట్లుపెరిగింది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల విలువలు రూ.431 లక్షలకోట్లకు పెరగడం విశేషం. బిఎస్ఇ సెన్సెక్స్ 1205 పాయింట్లుపెరిగి 75,273.45 పాయింట్లవద్దట్రేడింగ్ నిలిపివేస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 394.05 పాయింట్లుపెరిగి 23,306.45 పాయింట్ల వద్దకు చేరింది. వరుసగా రెండు సెషన్లలో సెన్సెక్స్,నిఫ్టీలు 3.54శాతం, 3.53శాతంచొప్పున పెరిగాయి.ఎలఅండ్‌టి 3.80శాతం, ఎస్‌బిఐ 2.89 శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 2.16శాతం చొప్పున పెరిగాయి. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 2.34శాతం, 250 స్మాల్‌క్యాప్‌సూచీ 2.41శాతం చొప్పున పెరిగాయి. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 2959 షేర్లుపెరిగితే 1357 కంపెనీలషేర్లు క్షీణించాయి. మరో 164 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. రామనవమి సందర్భంగా 26వ తేదీ మార్కెట్లకు సెలవు ఉంటుంది. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 94.08వద్ద ముగిసాయి. అంతకుముందురోజు 93.76గాచెలామణి అయిన సంగతి తెలిసిందే. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఏప్రిల్ 2వ తేదీ సెటిలమెంట్లు 3.65 శాతంపెరిగి రూ.1,43,985కి చేరాయి. ఇక కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు మేనెల సెటిల్‌మెంట్లు 5.48 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 99.01 డాలర్లుగా కొనసాగింది. ఇక కంపెనీలపరంగాచూస్తే సమ్మాన్ క్యాపిటల్ 6.21శాతం, ఫినోపేమెంట్స్‌బ్యాంకు 10శాతం, కోటక్‌మహీంద్ర బ్యాంకు 1.13శాతం పెరిగాయి. అలాగే వారీఎనర్జీస్ మూడుశాతంపెరిగితే మేజెల్లానిక్ క్లౌడ్ 2.51శాతంపెరిగింది. ఆర్కోడ్ డెవలపర్స్ 2.16శాతం, స్టెరిలైట్ టెక్నాలజీస్ 7.07శాతం,వెల్‌స్పన్ కార్ప్ 4.13శాతం పెరిగాయి. ఇక ఐపిఒల పరంగా సాయి పేరెంటల్30,82,332 షేర్లకు బిడ్లు రాబట్టింది. 0.41 రెట్లు ఇష్యూ కొనుగోళ్లుజరిగాయి. 24వ తేదీ బిడ్‌ప్రారంభించినసంస్థ 27వ తేదీ చివరి తేదీగా ప్రకటించింది. ఇష్యూధర రూ.372నుంచి రూ.392గా నిర్ణయించింది. అమిర్‌చంద్ జగదీష్‌కుమార్ 2,77,18,250 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. ఇషూ 1.47 రెట్లు కొనుగోళ్లుజరిగాయి. 27వ తేదీముగిసే ఈ బిడ్డింగ్‌లో ఇష్యూధరను రూ.201నుంచి రూ.212 మధ్యలో ప్రకటించారు. పవరికా సంస్థ కూడా 5,21,515 షేర్లకు బిడ్లు రాబట్టింది. 27వ తేదీ ముగిసే ఈ ఐపిఒలో ఇష్యూధర రూ.375 నుంచి రూ.395గా నిర్ణయించారు. ఇక అంతర్జాతీయ మార్కెట్లపరంగా డౌజోన్స్ ఫ్యూచర్స్ 450 పాయింట్లుపెరిగి వాల్‌స్ట్రీట్‌ను పటిష్టంచేసింది. యూరోపియన్, ఆసియా మార్కెట్లలో కూడా గణనీయంగాపెరుగుదల నమోదయింది. ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నట్లు ట్రంప్‌చేసిన ప్రకటన సెంటిమెంట్‌ను మరింత బలపరిచింది. రాత్రికిరాత్రే వాల్‌స్ట్రీట్‌లో ఎస్‌అండ్‌పి 500 ర్యాలీ తీసింది. అయితే డౌజోన్స్ పారిశ్రామికసగటు మాత్రం 84.41పాయింట్లు క్షీణించింది. నాస్‌డాక్ కాంపోజిట్‌కూడా 0.84శాతం తగ్గింది.

## కేఫ్ నిబంధనలు అమలయితే కార్ల కంపెనీలకు భారమే!

**ముంబయి, మార్చి 25:** భారత ఆటో రంగంలో త్వరలో అమల్లోకి రానున్న కేఫ్3 నిబంధనలు అంటే కార్పొరేట్ సగటు ఇంధన సామర్థ్యం, చిన్న కార్ల ధరలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని అంచనా. మధ్యతరగతి వినియోగదారుల ఎంపికగా ఉన్న చిన్న కార్లు మరింత ఖరీదైనవిగా మారవచ్చని నిపుణులు చెపుతున్నారు. సాధారణంగా బైక్ నుంచి కారుకు అప్‌గ్రేడ్ కావాలనుకునే వ్యక్తులు తక్కువ ధర, మంచి మైలేజ్, తక్కువ మెయింటెనెన్స్ ఉన్న చిన్న కార్లనే ఎంచుకుంటారు. రాబోయే రోజుల్లో ఈ సెగ్మెంట్‌పై ఒత్తిడి పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. 2025 సెప్టెంబర్‌లో జరిగిన జీఎస్టీ తగ్గింపులు చిన్న కార్ల విభాగానికి ఊతమిచ్చాయి. ఆ తగ్గింపుల తర్వాత ఈ సెగ్మెంట్‌లో అమ్మకాలు భారీగా పెరిగాయి. కానీ ఇప్పుడు కేఫ్3 నిబంధనలు మళ్లీ ఈ విభాగాన్ని సతమతంచేస్తాయన్నది నిపుణుల అంచనా. నుంచి వెలువడే కార్బన్ డయాక్సైడ్ (సివి ) ఉద్గారాలను తగ్గించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి. కొత్త నిబంధనల ప్రకారం, 2027 నుంచి 2032 మధ్యకాలంలో కంపెనీలు తమ వాహనాల సగటు ఇంధన వినియోగాన్ని ప్రతి 100 కిలోమీటర్లకు 3.73 లీటర్ల నుంచి 3.01 లీటర్లకు తగ్గించాలి. ఈ లక్ష్యాలను చేరుకోలేకపోతే కంపెనీలపై జరిమానాలు విధించే అవకాశం ఉంది. కేఫ్3 నిబంధనలు అమల్లోకి వస్తే చిన్న కార్ల ధరలు సుమారు 10 శాతం వరకు పెరగవచ్చు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.